
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 204 పేజీలు: 10+4 వెల: 6.50



151 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలపై లైంగిక హింస కేసులు 5
పేలిన రియాక్టర్.. 16 మంది దుర్మరణం 7


## బుసకొడుతున్న విషజ్వరాలు

### డెంగ్యూతో విలవిల్లాడుతున్న జనం
### ఇప్పటి దాకా 4395 కేసులు నమోదు
### వాటిలో మూడో వంతు హైదరాబాద్‌లోనే
### జాగ్రత్తలు పాటిస్తే ముప్పు తప్పుతుంది: వైద్యులు



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణను వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. ముఖ్యంగా డెంగీతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. రాష్ట్రంలో పల్లెటూళ్లు, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో డెంగీ విజృంభిస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. దాదాపు అన్ని ఆసుపత్రుల్లోనూ ఓపి సగటును 10 నుంచి 30 శాతం వరకు పెరిగింది. మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ ఏరియాల్లో ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఇరవై రోజులుగా డెంగీ బాధితుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రస్తుతం రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. వేసవిని తలపించే విధంగా ఎండలు దంచికొడుతుండగా అందుకు భిన్నంగా భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వేసవి కాలం ముగిసి వర్షాకాలం ప్రారంభం కాగానే రాష్ట్రంలో జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులు విస్తరిస్తున్నాయి. దీనికితోడు వర్షాల కారణంగా పారిశుద్ధ్యం లోపించడంతో దోమల వ్యాప్తి బాగా పెరిగింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా డెంగీ, మలేరియా, గన్యా జ్వరాలు విస్తరిస్తున్నాయి. ప్రధానంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో డెంగీకేసులు ఎక్కువగానమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు అధికారికంగా 4395 డెంగీ కేసులు నమోదు కాగా, అందులో మూడో వంతు హైదరాబాద్‌లో నమోదు కావడం గమనార్హం. గత మూడు నెలలుగా ఈ సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలో ఈ ఏడాది కొన్ని జిల్లాలలో నమోదైన డెంగీ కేసులను పరిశీలిస్తే... హైదరాబాద్‌లో 1751, సూర్యాపేట 416, మేడ్చల్ 399, ఖమ్మం 367, నల్గొండ 340, రంగారెడ్డి 310 కేసులు నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో జూన్ వరకు 1078 మంది డెంగీ బారిన పడగా, ఒక్క ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 1856కు పైగా నమోదు కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. అయితే, అనధికారికంగా ఈ కేసుల సంఖ్య అంతకు పదిరెట్లు ఉండవచ్చని వైద్యఆరోగ్య శాఖ వర్గాలు >>2

## హైడ్రాకు హైకోర్టులో ఊరట



### జన్వాడ ఫాంహౌస్ కూల్చివేతపై స్టేకు తిరస్కృతి
### 60 గజాలైనా, 60 ఎకరాలైనా నిబంధనల మేరకే కూల్చివేతలు
### 15-20 యేళ్ల తర్వాత అక్రమ నిర్మాణాలను కూల్చడమా?: ప్రశ్నించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** జన్వాడ ఫామ్‌హౌస్ విషయంలో హైడ్రాకు హైకోర్టులో ఊరట లభించింది. ఫామ్‌హౌజ్‌ను కూల్చకుండా స్టే విధించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మిత్రుడు ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను న్యాయస్థానం బుధవారం తోసిపుచ్చింది. కూల్చివేతపై జీవో నెంబర్ 99 నిబంధనల ప్రకారం హైడ్రా నడుచుకోవాలని ఆదేశించింది. అలాగే ఫామ్ హౌస్‌కు సంబంధించిన అన్నిపత్రాలను పరిగణంలోకి తీసుకుని తదనుగుణంగా నడుచుకోవాలని సూచించింది. కూల్చివేతల విషయంలో అది 60గజాలైనా 60ఎకరాలైనా సరే నిబంధనల ప్రకారమే ఉండాలని స్పష్టం చేసింది. ఉద్దేశపూర్వకంగానే హైడ్రా జన్వాడలోని తన ఫామ్‌హౌస్‌ను కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నదని, కూల్చవద్దంటూ ప్రదీప్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటీషన్‌ను బుధవారం లంచ్ బ్రేక్ అనంతరం మరోసారి విచారణ జరిపిన హైకోర్టు.. ఏ ప్రాతిపదికన హైడ్రాను >>2

## ఇక వడివడిగా ఆరారార్ భూసేకరణ



బుధవారం సచివాలయంలో ఆరారార్‌పై సమీక్షలో సిఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి

### పనుల పురోగతిపై రోజువారీ సమీక్ష
### అంతా పారదర్శకంగా జరగాలి
### ఉత్తర భాగంలో దాదాపు పూర్తి, దక్షిణ ప్రాంతంలో త్వరితగతిన సేకరణ
### ఒఆరారార్, త్రిబులార్‌ల అనుసంధానానికి అనువుగా రేడియల్ రోడ్లు: సమీక్షలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూసేకరణ,ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూసేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్య మంత్రికి తెలియజేశారు. భూసేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు.. ఏం పురోగతి సాధించారు. దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సిఎస్‌తో పాటు మౌలిక వసతులు,ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజన ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు,ఆర్అండ్‌బి ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల >>2

## సిఎం రేవంత్‌కు ఢిల్లీ పిలుపు

### దీపాదాస్ మున్షీ మార్పు!
### కొత్త ఇన్-ఛార్జిగా భూపేష్ భగేల్!

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత మార్పులు అఖిలభారత స్థాయిలో చేయబోతున్నట్లు ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీకి స్థానభ్రంశం జరుగుతుందని భావిస్తున్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో పాటు వివిధ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాల ఇంచార్జిలను కూడా మార్పు చేస్తారని ప్రచారం జరుగుతోన్నది. జమ్ము కాశ్మీర్ ,హర్యానా ఎన్నికలు షెడ్యూల్ విడుదలైంది. త్వరలో మహారాష్ట్ర వంటి ప్రధాన రాష్ట్రంలో కూడా జరుగబోతున్న సమయంలో కాంగ్రెస్ సంస్థాగత మార్పులు చేసి మరింత పార్టీకి జవసత్వాలు ఇవ్వడానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జనఖర్గే,అగ్రనాయకులు రాహుల్‌గాంధీ పావులు కదుపుతున్నారు. అందులోభాగంగా తెలంగాణలో కూడా మార్పులు చేపట్టాలని యోచిస్తున్నారు. తెలంగాణలో ప్రభుత్వం, టిపిసిసి పార్టీ నాయకత్వం రేవంత్‌రెడ్డి వద్దనే ఉండటంతో ఇక్కడ కూడా పార్టీలో సంస్థాగతమార్పులు చేసి పార్టీ నాయకత్వం మరొకరికి ఇస్తారని అంతా భావిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి >>2

## నాది కాదు.. అది లీజ్ ఫాంహౌస్

### అక్రమమైతే దగ్గరుండి కూల్చివేయిస్తా..
### కూల్చివేతలు మంత్రులు, కాంగ్రెస్ నేతల స్థలాల నుంచే మొదలవ్వాలి
### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** తన పేరు మీద ఎలాంటి ఫాంహౌజ్ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పష్టం చేశారు. మిత్రుడికి చెందిన ఫాంహౌస్‌ను 8 ఏండ్లు లీజుకు తీసుకున్నానని వెల్లడించారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఫాంహౌజ్ ఉంటే నా మిత్రుడికి చెప్పి తానే దగ్గరుండి కూల్చివేయిస్తానని తెలిపారు. ఒకవేళ తప్పు ఉంటే అక్రమ కట్టడాలు కూల్చివేస్తే తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందేనన్నారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మంత్రులు,పెద్దపెద్ద కాంగ్రెస్ నేతలు అక్రమంగా కట్టిన ఫాంహౌస్‌లు చూపిస్తానని కెటిఆర్ తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డికి కూడా ఫాంహౌస్ ఉన్నట్లు ఆరోపించారు. తప్పు జరిగితే కూల్చివేతకు దగ్గరుండి సహకరిస్తానని, అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తనకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. తప్పు తాను చేసినా కాంగ్రెస్ వాళ్లు చేసినా చర్యలు తీసుకోవాల్సిందేనని కెటిఆర్ పేర్కొన్నారు. తన మిత్రుడి ఫామ్ హౌజ్ కూల్చివేసిన తర్వాత అక్కడి నుంచే నేరుగా నాతో రండీ మంత్రులు,పెద్దపెద్ద కాంగ్రెస్ నాయకులు ఎఫ్‌టిఎల్‌లో,బఫర్ జోన్లలో కట్టిన రాజభవనాలను చూపిస్తానని వాటిని కూల్చివేయాలని సవాల్‌చేశారు.సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం కూడా తాను చూపిస్తానన్నారు. తాను స్నేహితుడి ఫామ్ హౌజ్‌లో ఉంటున్నానని, అది ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే కూల్చేయవచ్చునని తాను చెబితే తన స్నేహితుడికి కోపం >>2

## కెటిఆర్ కొత్త నాటకం

### శైలిమ యాజమాన్యంలో జన్వాడ భూములు
### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్




**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** చెరువులకు నీళ్ళు అందించే ఫిరంగి నాళా క్యాచ్‌మెంట్ ఏరియాను మూసేసి ఫామ్ హౌజ్ కట్టారని జన్వాడ వ్యవసాయ భూములు కెటిఆర్ సతీమణి కల్వకుంట్ల శైలిమపేరుతో యాజమాన్యం హక్కు దఖలుపరుచుకున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బినామి పేరుతో జన్వాడలో కెటిఆర్‌కు భూములున్నాయని ఆయన ఆరోపించారు. నాళాలన్నీ కూలగొట్టి కెటిఆర్ ఫామ్‌హౌజ్‌ని కట్టుకొన్నారని అందులో ఏలాంటి సందేహం లేదని మహేష్ తెలిపారు. కెటిఆర్‌కు పౌరుషం వుంటే ఫామ్‌హౌజ్‌ని కూలగొట్టాలని సవాల్ చేశారు. ఫామ్‌హౌజ్ కూలగొడితే తెలంగాణ సమాజం కూడా హర్షిస్తుందని మహేష్ హితవు చెప్పారు. ఫుల్‌ట్యాంక్ లెవల్ పరధిలో ఉన్న ఏ అక్రమకట్టడం కూడా ఉపేక్ష చేయమని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను >>2

## పిసి ఘోష్ విచారణకు హాజరైన మురళీధర్

**హైదరాబాద్,ఆగస్టు 21,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అక్రమాలు వైఫల్యంపై విచారణ చేపడుతున్న పిసిఘోష్ కమీషన్ ముందు మాజీ ఇఎన్‌సి మురళీధర్ బుధవారం హాజరైనారు. జస్టిస్ పినాకీ చంద్రఘోష్ మురళీధర్ దాఖలు చేసిన అఫిడవిట్‌పై క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మురళీధర్ విచారణకు ముందు దైవసాక్షిగా అన్ని నిజాలు మాత్రమే చెబుతానని ప్రమాణం చేశారు. కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ నిర్మాణంలో ఆయన పాత్రపై జస్టిస్ ఘోష్ పలు విధాలుగా ప్రశ్నించగా తన ఉద్యోగధర్మం(జాబ్‌చార్ట్)ను కూలంకశంగా వివరించారు. డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీపై క్లుప్తంగానే సమాధానం ఇచ్చారు. సుదీర్ఘకాలం ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా పనిచేసిన మురళీధర్ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిల సంబంధించిన అంశాలను అఫిడవిట్లలోపేర్కొవాటిపై జస్టిస్ పిసిఘోష్ అడిగినప్రశ్నలకు కొన్నిటికి క్లుప్తంగా మరికొన్నింటికి సాంకేతికపరమైన అంశాలను జోడించి వివరణాత్మకంగా వివరించారు. మురళీధర్ దాఖలు చేసి అఫిడవిట్లను ఆధారంగా చేసుకొని ఆయనను పలు విధాలుగా ప్రశ్నించి సమాధానం రాబట్టారు. కొన్ని ప్రశ్నలకు ఆయన తడబడుతూ సమాధానం ఇచ్చినా మరికొన్నింటికి మౌనంగా వున్నట్లు తెలిసింది. మురళీధర్ వాగ్మూలంకు >>2

## నేడు ఇడి ఆఫీసు వద్ద ముఖ్యమంత్రి ధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 21ప్రభాతవార్త:** ఏఐసిసి పిలుపు మేరకు గురువారం ఇడి కార్యాలయం ముందు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టబోతున్నారు. ఉదయం 10గంటలకు అసెంబ్లీ ఎదుట గన్‌పార్క్‌నుంచి ఇడి కార్యాలయం వరకు భారీగా కార్యకర్తలతో ప్రదర్శన చేయడానికి టిపిసిసి సమాయత్తమైంది. టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొంటారు. ఆధాని, మెగా కుంభకోణంపై విచారణ జరుపాలని, సెబి చైర్మన్ అక్రమాలపై జాయింట్ పార్లమెంట్ కమిటి వేయాని డిమాండ్‌తో ఈధర్నా చేస్తున్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన సెబి, ఆదాని వంటి దోషులను శిక్షించాలని వారు కోరారు.



బుధవారం పశ్చిమ యుపిలో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

## భారత్‌బంద్ ప్రశాంతం

### కొన్ని చోట్ల లాఠీ-ఛార్జి, ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రిజర్వేషన్లలో ఉపకులాల వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చని చెపుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసన తెలుపుతూ దళిత ఆదివాసీ వర్గాలు నిర్వహించిన భారత్‌బంద్ కొన్ని రాష్ట్రాల్లో ఉద్రిక్తతలకు తావిచ్చింది. ఎస్సీ,ఎస్టీ కేటగిరీలో ఉపకులాల వర్గీకరణ చేసుకోవచ్చన్న తీర్పు కొందరు ఎస్సీ,ఎస్టీలకు నచ్చలేదు. దీనితో వారంతా దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. అయితే ఈ బంద్‌కు మిశ్రమ స్పందన కనిపించింది. రాజకీయ, సామాజిక సంస్థలు, సంఘాలనుంచి >>2

## వర్గీకరణకు అన్నివర్గాల మద్దతు

### కొందరు వ్యతిరేకించడం మానేసి ఉమ్మడి సమస్యలపై పోరుకు కలిసిరావాలి
### ఏపార్టీలో చేరను.. స్వతంత్రంగా పోటీ చేసి చట్టసభలకు వెళ్తా
### మీట్‌ది ప్రెస్‌లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అన్నివర్గాల మద్దతు ఉందని, దాన్ని వ్యతిరేకించడం మానుకుని ఉమ్మడి సమస్యలపోరుకు అందరూ కలిసి రావాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. కోర్టులు, సమాజం, కమిషన్‌లు మాదిగలు అన్యాయం జరిగినట్లు నిర్ధారించాయన్నారు. అందిరికీ రిజర్వేషన్లు అందక అసమానతలు వచ్చాయని కొందరు స్వార్థపరులు తప్పా అందరూ వర్గీకరణ కోరుతూ మద్దతిచ్చారన్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మీట్ దిప్రెస్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ1998లో చంద్రబాబు ప్రభుత్వ హాయంలో ఎస్సీ వర్గీకరణ కోసం తీర్మాణం జరిగితే అన్నిపార్టీలు మద్దతిచ్చాయని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ తీర్మాణం చేసి కేంద్రానికి పంపారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఏడుగురు న్యాయమూర్తుల బృందం అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, న్యాయం ఇవ్వడంలో జస్టిస్ చంద్రచూడ్‌ను మించిన వారు లేరని కొనియాడారు. ప్రజలు అందరి మద్దతు ఉండటంతోనే ఎమార్పీఎస్ 30ఏళ్లు నిలబడిందని స్పష్టం చేశారు. అమలాపురం మాజీ ఎంపి హర్షకుమార్ వారి కులంలోనే విలువ లేదని వర్గీకరణకు ప్రతిసారి అడ్డుపడుతున్నారని విమర్శించారు. తాను సోనియా,రాహుల్ గాంధీ అందరినీ తాను కలిశానని హర్షకుమార్ తీరుపై మాలమేధావులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. వర్గీకరణను వ్యతిరేకించేవాళ్లు స్వార్థపరులే తప్పా యావత్ సమాజం మాదిగలకు అండగా ఉందన్నారు. మాలల్లో రాజకీయంగా ఎదిగిన అనేక మంది మనువాదులు అంబేడ్కర్ ఐడియాలజీని ఎప్పుడో పక్కన పెట్టారని విప్లవోద్యమ పేరుతో >>2



పోలెండ్‌లోని మిలటరీ ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఇక వడివడిగా ఆర్ఆర్ఆర్ భూసేకరణ

>> పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు.ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్‌నగర్-చౌటుప్పల్(189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూసేకరణ చాలా వరకు పూర్తయినందున,దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక,ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పు చేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి... సిగ్నల్,ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు,ఓఆర్ఆర్,ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని,ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు,సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్,ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి,ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# నాది కాదు.. అది లీజ్ ఫాంహౌస్

>> వచ్చినా పర్యవేదన్నారు. కానీ మంత్రి పొంగులేటి స్థలం నుంచి కూల్చివేతలను తిరిగి ప్రారంభించాలని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటానంటే తనకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. వివేక్ ఫామ్ హౌజ్,గెస్ట్ హౌజ్ నీళ్లలోనే ఉందని,దానిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. తన అఫిడవిట్‌లో ఏముందో పక్కింటి డాక్యుమెంట్ చూసుకోవచ్చన్నారు.

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు**

ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ గురువారం చేవెళ్లలో బిఆర్ఎస్ చేపట్టే నిరసనలలో పాల్గొంటానన్నారు. రుణమాఫీ వచ్చి బూటకం,మోసమని అందరికీ అర్థమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రవ్వంత రుణమాఫీ చేసి కొండంత డప్పు కొట్టుకున్నారని విమర్శించారు. తమకు రుణమాఫీ కాలేదని లక్షలది మంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై గ్రామాలు రణరంగంగా మారాయని మీడియాలో వార్తలు వస్తున్నాయన్నారు. రుణమాఫీ కోసం ఆందోళన చేస్తుంటే రైతులపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదని మంత్రులే చెబుతున్నారని,అందుకే సాంకేతిక కారణాలు చూపిస్తున్నారన్నారు. సిఎం,వ్యవసాయ శాఖ మంత్రి రుణమాఫీ అయిందని చెబుతుంటే మిగతా మంత్రులు మరోలా మాట్లాడుతున్నారన్నారు. రుణమాఫీ విషయంలో మంత్రులకే సమన్వయం లేదన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని నిరసిస్తూ 22న బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# బుసకొడుతున్న విషజ్వరాలు

>> అంచనా వేస్తున్నారు. హైదరాబాద్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో రోజువారీ ఓపి సగటున 1100 నుంచి 1700 వరకు ఉండగా, గత వారం రోజులుగా 2300 వరకు నమోదు అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. జ్వరాలతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న వారిలో డెంగీ జ్వరాలతో పాటు రాష్ట్రంలో మలేరియా, గున్యా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ లక్షణాలు ఉంటున్నాయి. అనుమానిత కేసుల రక్తనమూనాలను సేకరించి వ్యాధులను నిర్ధారిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, గున్యా, డెంగీ జ్వరాలు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, కాబట్టి ఇంటి పరిసర ప్రాంతాలలో దోమలు ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినవద్దని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఇంట్లో, బయట నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఆ నీటిలో డెంగీ దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. జ్వరం, దగ్గు, తుమ్ములు, ఆయాసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలని కోరుతున్నారు.

# పిసి ఘోష్ విచారణకు హాజరైన మురళీధర్

>> సాక్షులను కూడా నమోదు చేశారు.. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ విచారణలో భాగంగా నీటిపారుదలశాఖ అధికారులు, ఐఎఎస్ అధికారులు, రిటైర్డు నీటిపారుదలశాఖ,ఐఎఎస్ అధికారులు, కాంట్రాక్టర్లను విచారించి వారి నుంచి అఫిడవిట్లను కమీషన్ స్వీకరించింది.వాటి ఆధారంగా విచారణ చేస్తున్నారు. తొలిరోజు మురళీధర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. క్రాస్ ఎగ్జామినేషన్ ఉదయం 11 నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందని జస్టిస్ కాలమాన పట్టికను కూడా రూపొందించి విడుదల చేశారు. ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు మధ్యాహ్న భోజన విరామం కూడా ఉంటుంది. న్యాయవాదులను కూడా వెంట తెచ్చుకోవడానికి అవకాశం కల్పించారు. బిఆర్‌కె భవన్‌లో బహిరంగ విచారణ కూడా జరుగుతుంది. విజిలెన్స్ నివేదిక కూడా సోమవారం అందించారు.వాటిని కూడా అధ్యయనం చేస్తున్నారు. అంతేకాదు ఇరిగేషన్ కార్యాలయంలో సీజ్ చేసిన ఫైల్స్ కూడా పిసిఘోష్ ఇచ్చారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/08/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 243680
2nd Prize Rs.7000/- 53755
3rd Prize Rs.3500/-
09321 12147 13225 28707 31662
51720 51969 54418 67348 85326
4th Prize Rs.200/-
1084 1159 1431 1775 5662
7210 7373 7547 8488 8744
5th Prize Rs.100/-
0188 0892 2886 3741 4377
4409 7441 7854 8696 8922
6th Prize Rs.50/-
0032 1797 3616 5407 6971 8567
0037 1874 3637 5459 7134 9030
0255 2206 4000 5494 7290 9089
0377 2224 4001 5611 7344 9107
0533 2254 4017 5854 7374 9121
0584 2600 4041 5988 7393 9216
0614 2648 4115 6071 7408 9437
0794 2992 4296 6107 7472 9476
0942 3001 4448 6108 7508 9536
0956 3232 4647 6130 7673 9733
1189 3287 4805 6161 7783 9738
1317 3338 4942 6282 8055 9813
1361 3431 4987 6300 8083 9818
1429 3518 5011 6555 8098 9824
1432 3542 5178 6805 8335 9847
1616 3599 5290 6860 8502
1622 3607 5295 6926 8564

**SINGAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 488092
2nd Prize Rs.7000/- 82019
3rd Prize Rs.3500/-
32978 34201 47599 48857 50543
62156 76725 83890 87321 93408
4th Prize Rs.200/-
1243 3638 5339 6648 6935
7308 7551 8888 9394 9571
5th Prize Rs.100/-
0087 0793 1488 3773 4238
4654 5912 7702 7948 8442
6th Prize Rs.50/-
0046 1775 3326 4927 7019 8819
0134 1958 3487 4962 7088 8834
0135 1994 3534 5005 7389 8897
0318 2088 3575 5037 7393 8920
0381 2097 3606 5380 7654 9114
0463 2101 3677 5555 7730 9203
0481 2124 3787 5821 7795 9268
0571 2402 3992 5866 7998 9281
0589 2677 4219 5886 8032 9388
0733 2778 4332 6217 8037 9546
0849 2811 4365 6468 8049 9573
1057 2877 4514 6484 8147 9762
1211 2966 4533 6493 8159 9894
1347 3025 4568 6496 8239 9970
1545 3136 4686 6660 8278 9983
1665 3218 4884 6745 8715
1705 3288 4900 6988 8775

**NALLANERAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 884303
2nd Prize Rs.7000/- 38779
3rd Prize Rs.3500/-
02957 07001 13223 14450 24808
33759 48543 53696 75998 97253
4th Prize Rs.200/-
1132 2500 2821 3904 4789
4883 5936 7054 7279 9976
5th Prize Rs.100/-
1667 4189 4722 6378 8010
8193 8251 8693 9793 9821
6th Prize Rs.50/-
0060 1812 4038 6339 7556 8673
0100 1890 4088 6512 7807 8748
0127 2053 4122 6569 7867 8759
0199 2132 4475 6620 7894 8795
0226 2332 4935 6632 7895 8984
0239 2339 5018 6674 7944 9038
0370 2363 5218 6800 7950 9089
0391 2451 5383 6843 7997 9334
0399 2476 5527 7012 8016 9482
0427 2777 5623 7069 8033 9599
0717 2865 5705 7076 8040 9608
0913 2998 5745 7114 8319 9806
1087 3077 5822 7132 8335 9808
1158 3230 5851 7138 8419 9975
1325 3339 5942 7323 8448 9977
1584 3425 6151 7409 8530
1695 4031 6338 7443 8540

**KUMARAN SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 344242
2nd Prize Rs.7000/- 13423
3rd Prize Rs.3500/-
08548 08570 26457 37256 37841
60194 75460 85906 98658 99786
4th Prize Rs.200/-
0053 2808 3431 3701 4334
5103 6075 6913 8534 8805
5th Prize Rs.100/-
1120 1632 2200 2380 3336
4293 6324 7539 9800 9935
6th Prize Rs.50/-
0178 2027 3499 5390 6655 8605
0184 2161 3524 5414 6689 8639
0685 2307 3678 5432 6692 8663
0711 2378 3711 5453 6848 8685
1002 2445 3744 5630 6874 8820
1085 2518 3888 5894 7065 8916
1192 2843 3949 5992 7303 8993
1236 2865 3995 6076 7377 9047
1483 3072 4046 6152 7421 9194
1607 3089 4123 6177 7423 9228
1659 3161 4144 6196 7515 9387
1695 3239 4198 6322 7532 9439
1740 3327 4219 6344 7718 9451
1798 3365 4322 6448 8007 9696
1946 3414 4575 6474 8022 9709
1971 3435 4579 6558 8062
1993 3459 4623 6630 8330

**KUIL SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 344362
2nd Prize Rs.7000/- 04287
3rd Prize Rs.3500/-
24558 29597 38695 49141 51492
68360 85320 86427 93527 94289
4th Prize Rs.200/-
0340 1142 1851 2365 5124
6221 6724 6789 9162 9482
5th Prize Rs.100/-
0066 0166 1401 2877 3369
4922 5626 6146 9170 9541
6th Prize Rs.50/-
0044 1247 2910 4528 6978 8618
0107 1464 3147 4665 6983 8659
0211 1524 3170 4735 7115 8718
0244 1545 3178 4839 7341 8871
0274 1658 3302 4946 7433 8922
0333 1696 3492 5070 7438 8926
0439 1719 3522 5248 7495 8991
0551 1771 3533 5309 7509 9063
0587 1871 3862 5335 7533 9157
0603 1909 3917 5441 7570 9161
0712 2041 4044 5659 7650 9199
0748 2128 4095 5661 7714 9220
0780 2168 4187 5710 7856 9259
0827 2262 4275 6294 7993 9646
0924 2311 4337 6433 8065 9877
1055 2426 4426 6445 8162
1212 2865 4513 6649 8450

**ROSA SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 628715
2nd Prize Rs.7000/- 92837
3rd Prize Rs.3500/-
36901 38217 41063 61743 64308
65950 75084 81282 83514 91770
4th Prize Rs.200/-
1321 1626 2197 2206 3146
5447 7674 8659 8971 9777
5th Prize Rs.100/-
2058 2067 2569 2933 3536
6653 7102 8456 9228 9294
6th Prize Rs.50/-
0126 1714 2835 4669 6638 8597
0191 1785 2931 4750 7004 8676
0237 1789 3083 4807 7027 8701
0291 1893 3106 5205 7062 8724
0427 1941 3187 5312 7613 8894
0492 2033 3352 5445 7711 8981
0543 2173 3714 5471 7822 9194
0549 2189 3761 5505 8085 9204
0744 2413 3935 5629 8145 9252
0773 2418 3981 5690 8196 9513
0894 2441 3991 5754 8201 9520
0947 2484 4126 5892 8205 9598
1384 2508 4145 6349 8327 9671
1468 2527 4343 6472 8428 9915
1633 2548 4356 6553 8446 9979
1638 2681 4576 6576 8475
1650 2699 4625 6602 8482

**VISHNU SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 734751
2nd Prize Rs.7000/- 20342
3rd Prize Rs.3500/-
02718 19387 26586 26755 28144
29658 43371 48402 90372 92272
4th Prize Rs.200/-
0201 0720 1499 1634 2034
2913 4640 7083 9417 9726
5th Prize Rs.100/-
1649 1973 2168 4238 4271
4848 6309 6781 7556 8163
6th Prize Rs.50/-
0000 1963 3378 4723 6739 8794
0109 2003 3420 4737 6751 8852
0224 2112 3522 4793 6811 8858
0282 2142 3727 4879 7135 8920
0285 2252 3778 5017 7601 9071
0572 2259 3816 5040 7717 9112
0673 2287 3841 5052 7792 9113
0681 2368 3860 5192 7852 9125
1004 2404 3947 5270 7875 9222
1020 2416 3985 5442 7907 9410
1050 2471 4061 5443 8089 9563
1509 2797 4073 5459 8125 9621
1621 2886 4182 5975 8235 9725
1652 2983 4195 6048 8309 9823
1770 3203 4272 6091 8411 9880
1799 3232 4495 6419 8510
1874 3305 4591 6465 8611

**SWARNALAXMI SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 281607
2nd Prize Rs.7000/- 92805
3rd Prize Rs.3500/-
13240 13646 24263 24590 35964
46444 46581 57286 57830 79215
4th Prize Rs.200/-
1823 2025 2582 4344 4854
6680 7037 7740 7950 8878
5th Prize Rs.100/-
0367 1092 1348 2537 2596
4268 4297 4937 7144 9047
6th Prize Rs.50/-
0103 1584 3072 5134 6216 8439
0289 1647 3095 5284 6324 8473
0364 1845 3306 5331 6441 8501
0371 1893 3380 5338 6447 8761
0388 1927 3413 5420 6542 8901
0418 2294 3430 5567 6547 8911
0473 2383 3642 5596 6967 9187
0656 2445 3765 5640 7080 9373
0818 2545 3834 5673 7102 9493
0839 2623 4028 5747 7119 9505
0882 2692 4384 5796 7626 9525
0934 2721 4430 5922 7651 9686
1265 2740 4541 5993 7737 9700
1330 2771 4611 6052 7831 9790
1378 2798 4767 6058 7862 9962
1492 2881 4907 6184 7879
1548 3016 5132 6192 8108

**DEAR SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 846814
2nd Prize Rs.7000/- 85903
3rd Prize Rs.3500/-
01197 16256 28938 31013 42527
52616 62796 62936 73501 78202
4th Prize Rs.200/-
0372 0674 0984 2968 3133
4507 6447 7645 8604 8891
5th Prize Rs.100/-
0288 1480 2811 4200 5604
5890 7569 7780 8451 9900
6th Prize Rs.50/-
0007 1753 3127 5218 6787 8171
0166 1895 3154 5232 7015 8212
0270 1941 3433 5254 7110 8368
0293 2123 3573 5271 7192 8448
0452 2179 3587 5335 7195 8502
0496 2231 3588 5351 7397 8526
0606 2337 3656 5535 7517 8717
0696 2471 3776 5655 7543 8787
0828 2500 4018 5800 7556 8932
0839 2601 4312 5813 7677 8988
0870 2680 4424 5917 7711 9319
1027 2873 4525 6003 7719 9453
1090 2940 4592 6069 7787 9619
1232 2959 4632 6261 7813 9792
1276 3007 4641 6452 7972 9993
1367 3061 4852 6649 7997
1487 3120 4888 6731 8119

**THANGAM SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 778623
2nd Prize Rs.7000/- 20288
3rd Prize Rs.3500/-
02269 18784 23989 39358 47164
57991 60417 61012 64325 75909
4th Prize Rs.200/-
1875 3410 4187 4239 4741
5461 5974 6122 6155 7707
5th Prize Rs.100/-
0494 1663 1684 2805 3086
4185 5855 7899 8118 8830
6th Prize Rs.50/-
0022 1893 3455 4882 6598 8149
0042 1949 3911 4997 6647 8304
0093 1989 3995 5000 6667 8479
0148 2102 4061 5097 6677 8575
0164 2136 4083 5133 6680 8605
0268 2145 4183 5526 6861 8714
0427 2498 4192 5617 6957 9030
0690 2717 4353 5729 7015 9403
0882 2786 4381 5903 7352 9414
0956 2875 4494 5975 7482 9549
1013 2918 4521 6095 7546 9613
1123 2954 4549 6230 7565 9667
1138 2993 4553 6309 7593 9849
1353 3037 4595 6327 7700 9860
1378 3080 4610 6561 7712 9998
1752 3314 4659 6570 7863
1813 3422 4866 6590 7993

**LION SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 434852
2nd Prize Rs.7000/- 78383
3rd Prize Rs.3500/-
12780 23158 34379 45598 56299
56898 67547 78693 89526 91619
4th Prize Rs.200/-
0316 1867 2580 2937 5110
5670 6751 8886 9112 9674
5th Prize Rs.100/-
0940 3014 4261 5785 6980
7850 7879 8010 9533 9631
6th Prize Rs.50/-
0129 1752 3358 5932 7194 8741
0152 1898 3436 5934 7230 8811
0181 1942 3602 6144 7294 8856
0309 2234 3819 6191 7336 8924
0452 2251 3929 6497 7407 8965
0572 2330 4040 6520 7476 8984
0586 2478 4063 6570 7523 9048
0792 2543 4291 6571 7611 9282
0941 2800 4738 6689 7762 9417
1169 2816 4766 6745 7794 9421
1216 2902 4914 6783 7825 9493
1226 2983 4964 6798 7912 9510
1237 2999 5461 6799 7946 9672
1328 3107 5571 6951 8141 9746
1377 3210 5626 6972 8280 9907
1622 3272 5793 7161 8432
1739 3275 5892 7191 8607

**ABBLE SERIES Dr No:8**
1st Prize Rs.100000/- 974424
2nd Prize Rs.7000/- 74251
3rd Prize Rs.3500/-
09661 10716 38019 55452 59776
73458 75084 81438 94988 97467
4th Prize Rs.200/-
0064 2145 2898 2960 3929
4287 4477 6649 8199 8342
5th Prize Rs.100/-
0889 1679 2776 3636 4196
4920 6344 6938 7518 7833
6th Prize Rs.50/-
0052 1318 2817 4958 7011 8739
0166 1320 2876 4981 7033 8794
0184 1360 2968 5315 7074 8814
0270 1411 3040 5351 7253 8912
0391 1434 3182 5396 7415 9080
0406 1544 3226 5417 7418 9208
0495 1721 3382 5509 7703 9224
0588 1906 3561 5817 7705 9323
0599 1919 3834 5838 7977 9635
0614 2073 3841 6144 8203 9641
0814 2228 3893 6199 8394 9719
0937 2270 4313 6456 8399 9786
1028 2552 4517 6467 8484 9804
1070 2582 4572 6539 8524 9899
1185 2719 4587 6582 8592 9960
1293 2765 4595 6680 8614
1312 2782 4674 6722 8663

# క్రీడా పాలసీపై రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** మారుమూల పాఠశాలస్థాయినుంచి ప్రతి విద్యార్థి, విద్యార్థిని కనీసం ఏదో ఒక క్రీడలో పాల్గొనే విధంగా తెలంగాణ క్రీడా పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. అందుకు అనుగుణంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తెచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేసి, ప్రోత్సహించేందుకు పటిష్టమైన స్పోర్ట్స్ పాలసీ ముసాయిదాపై స్టేట్ లెవల్ కమిటీ సమావేశం బుధవారం టూరిజం ప్లాజా నందు జరిగింది. ముఖ్య అతిథిగా క్రీడా సలహాదారు జితేందర్‌రెడ్డి,క్రీడా అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, క్రీడాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణిప్రసాద్, సోనీ బాలాదేవి,జగదీశ్వర్ యాదవ్, పుల్లెల గోపిచంద్ ఇతర క్రీడాకారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భారత్‌బంద్ ప్రశాంతం

>> అంతంతమాత్రంగానే స్పందన వచ్చింది. బీహార్‌లో వాహనట్రాఫిక్‌కు కొన్ని జిల్లాల్లో అంతరాయం కలిగింది. రైళ్ల రాకపోకలను నిరసనకారులు దర్భంగా, బుక్సర్ రైల్వే స్టేషన్లలో అడ్డుకున్నారు. పాట్నా, హాజీపూర్, దర్భంగా, జెహనాబాద్,బెగుసరాయి జిల్లాల్లో కూడా కొంతమేర బంద్‌ప్రభావం కనిపించింది. స్వతంత్ర లోక్‌సభ ఎంపి పూర్నియా ప్రతినిధి రాజేష్ రంజన్ అలియాస్ పప్పుయాదవ్ ఆయన మద్దతుదారులు కూడా పాట్నా వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లకు ఎన్డీయే ప్రభుత్వం వ్యతిరేకమని, అందుకే వర్గీకరణను ఆమోదిస్తూ సుప్రీంకోర్టుకు నివేదికిచ్చిందని మండిపడ్డారు. ఆర్జేడి, ఇతర ఇండియా బ్లాక్ కూటమి నేతలు కూడా బంద్‌కు మద్దతు ప్రకటించారు. జార్ఖండ్‌లో పాక్షికంగా అల్లర్లకు దారితీసింది. రాష్ట్రరోడ్డురవాణా బస్సులు నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ తన పలాము జిల్లా పర్యటనను రద్దుచేసుకున్నారు. యుపిలో బంద్ విఫలం అయింది. సాధారణ జనజీవనానికి ఎలాంటి అంతరాయం ఏర్పడలేదు. సమాజ్‌వాదిపార్టీ, బహుజన్‌సమాజ్‌పార్టీలు బంద్‌కు తమ మద్దతునుప్రకటించాయి. భద్రతను మరింత పటిష్టంచేసారు. వ్యాపారాలు, జనజీవనం యధావిధిగా కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం అంతరాయాలు ఎక్కువ కనిపించాయి. ప్రయాగరాజ్, ఆగ్రాలలో నిరసనకారులు కలెక్టరేట్ గేటు ఎక్కి నిరసన ప్రదర్శన చేసారు. వీధుల్లో షాపులను మూయించేశారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు లాఠీఛార్జికూడా చేసారు. భీమ్ ఆర్మీ నిరసనప్రదర్శనలు నిర్వహించింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని తమకు పట్టున్న ప్రాంతాల్లో ఈ నిరసనలు కొనసాగాయి. ఆజాద్ సమాజ్ పార్టీ కాన్షీరామ్ విభాగం అధ్యక్షుడు లోక్‌సభ ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ బహుజన సమాజాన్ని విభజించేందుకు తమ పార్టీ ఎంతమాత్రం అంగీకరించదని సోషల్‌మీడియాలోపోస్టుచేసారు.

# కెటిఆర్ కొత్త నాటకం

>> ఏర్పాటు చేయడం సాహసోపేతమైన నిర్ణయం అని దీనివల్ల తెలంగాణలో కాకతీయరెడ్డిరాజులు ఏర్పాటు చేసిన గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ చేయబడుతుందని ఆయన తెలిపారు. హైడ్రా ఏర్పాటు చేసి ఎఫ్‌టిఎల్ ఆక్రమణలు కూలగొడుతుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు రేవంత్‌రెడ్డికి జేజేలు పలుకుతున్నారని ఆయన తెలిపారు. పారదర్శకంగా హైడ్రా పనిచేస్తున్నదని ఆయన తెలిపారు. కెటిఆర్ ముందుకు వచ్చి జివో111 పరిధిలోకానీ ఎఫ్‌టీఎల్ పరిధిలోకానీ తనకు తన కుటుంబసభ్యులకు భూములు లేవని చెబుతన్నారని వాస్తవానికి ఉస్మాన్‌సాగర్ సహా తదితర ప్రాంతల్లో చెరువులకు నీళ్ళు వచ్చే ఫిరంగి నాళా క్యాచ్‌మెంట్ ఏరియా మూసేసి లక్షల అడుగుల విస్తీర్ణంలో ఫాంహౌజ్ నిర్మాణం చేశారని అన్నారు. మనం ఇళ్ళు విల్లాలు కిరాయికీ తీసుకొంటాం కానీ విచిత్రమేమిటంటే కెటిఆర్ ఫాంహౌజ్ లీజుకు తీసుకొని కొత్త చరిత్రకు తెరలేపారని ఎద్దేవా చేశారు. కెటిఆర్ ప్రజాఅవసరాలను తుంగలో తొక్కి మున్సిపల్ మంత్రిగా క్యాచ్‌మెంట్ ఏరియాల్లో బినామీ పేర్లతో భూములు కాజేశారని జన్వాడ భూభాగోతం బయటకు తీసుకొచ్చారని గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారని ఆయనపై కేసులు పెట్టి 14 రోజులు జైళ్ళో పెట్టారని అప్పుడు కూడా కెటిఆర్ ఫాంహౌజ్ నాదికాదు నా స్నేహితుడిది అని చెప్పారని కానీ పోలీసులు అది కెటిఆర్‌దే అని అంటున్నారని ఆయన తెలిపారు. కెటిఆర్ బినామీలకు అనేక సర్వేనెంబర్లలో ఉన్న భూముల వివరాలు ప్రసారమాధ్యమాలకు కూడా త్వరలోనే అందజేస్తానని ఆయన హెచ్చరించారు. ఇందులో కల్వకుంట్ల శైలిమ పేరుతో ఎఫ్‌టిఎల్ పరిధిలోని భూములు చదివి మహేష్‌కుమార్ వినిపించారు. గత ప్రభుత్వహయాంలో ముఖ్యమంత్రి మొదలు కొని కింది కార్పొరేటర్ వరకు భూములు అక్రమించుకున్నారని మహేష్‌కుమార్ ఆరోపణలు చేశారు. భూములదురాక్రమణలు, పట్టాలలో పేర్ల మార్పులు గత పదేళ్ళ పాలనలో యథేచ్ఛగా సాగాయని ఆయన ఆవేదన చెందారు.



సిమ్లాలోని బాలుగంజ్ ప్రాంతంలో భారీ వర్షాలకు ధ్వంసమైన రహదారులు

# వర్గీకరణకు అన్నివర్గాల మద్దతు

>> దళితులను వాడుకున్నారని మందకృష్ణ విమర్శించారు. ఎస్సీ ఉపకులాలు వర్గీకరణకు అనుకూలంగా 90శాతం మాలలు ఎమ్మార్పీఎస్ మద్దతు ఇచ్చారని చెప్పారు. తాను ఎప్పుడూ ప్రజాసమస్యలపై పోరాటం చేసే వ్యక్తిగానే ఉంటానని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు సందర్భంగా స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు చెబుతానని మందకృష్ణ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేవరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను వదిలపెట్టబోమని ,గట్టిగా నిలదీస్తామని మందకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వర్గీకరణకు అనుకూలంగా ఉంటే ఖర్గేకు ఎందుకంత బాధ అని ప్రశ్నించారు. తాము ఎంతోకొంత రేవంత్‌రెడ్డిని నమ్ముతాం కానీ ఖర్గేను మాత్రం నమ్మమని వ్యాఖ్యానించారు. వర్గీకరణకు మల్లికార్జున ఖర్గే అడ్డుపడుతున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పును కర్ణాటక సిఎం సిద్దరామయ్య స్వాగతించారని, ఖర్గే ఎందుకు స్వాగతించలేదని ప్రశ్నించారు. ఖర్గే తమ కులానికే నాయకుడి దళితులందరికీ కాదన్నారు. తాను ఏపార్టీలో చేరడం లేదని అది ఎప్పుడూ ఉండే ప్రచారమేనని మందకృష్ణ మాదిగ అన్నారు. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు ఎంపి టికెట్, రాజ్యసభ కూడా ఇస్తానంటే తాను తిరస్కరించినట్లు తెలిపారు. ఆతర్వాత రాజశేఖర్‌రెడ్డి హయాంలో తాను కాంగ్రెస్‌లో చేరుతానని అనుకున్నారని కానీ ఏపార్టీలో చేరలేదని అన్నారు. తనది ఎప్పటి నల్లకండువానేనని..అది ఎప్పటికీ వదిలిపెట్టనని వెల్లడించారు. తాను ఇదివరకు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయానని, కానీ ఏపార్టీలో చేరలేదన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి చట్టసభల్లోకి వెళ్తాను కానీ ఏపార్టీలోకి చేరనని మందకృష్ణ స్పష్టం చేశారు.

# సిఎం రేవంత్‌కు ఢిల్లీ పిలుపు

>> రేవంత్‌రెడ్డి ఇందులో భాగంగా గురువారం సాయంత్రం ఢిల్లీకి పార్టీ పెద్దలు రావాలని ఆదేశాలు జారీచేశారు. ఏఐసిసి సమావేశంలో ఆయన కూడా పాల్గొబోతున్నారు. లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి ఆశించిన రీతిలో స్థానాలు సంపాదించకపోయినా దేశంలో కాంగ్రెస్ పార్టీ గౌరవప్రదమైనా సీట్లు గెలుచుకొని బిజెపి సొంతగా అధికారంలోకి రాకుండా నిలువరించింది.తెలంగాణలో మాత్రం 2019 లోక్‌సభ ఎన్నికల కంటే ఎక్కువ సీట్లు కాంగ్రెస్ గెలుచుకున్నప్పటికి ఆశించిన స్థానాలు దక్కకపోవడంతో కాంగ్రెస్‌పార్టీ అధినాయకత్వం స్థానిక నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోన్నది. కురియన్ కమిటీ తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వైఫల్యంపై కూడా నివేదికను ఎఐసిసికి అందజేశారు. ప్రస్తుతం తెలంగాణ ఇంచార్జ్‌గా ఉన్న దీపాదాస్ మున్షీనాయకత్వంలోనే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ఎంపిక జరిగింది. లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక సమయంలో దీపాదాస్ మున్షీ అధినాయకత్వంకు పారదర్శకంగా సమాచారం అందించడంలో విఫలం కావడంతో ఓటమికి కారణమైందని ఏఐసిసి ప్రముఖులు కూడా భావిస్తున్నట్లుతెలిసింది. ఈ క్రమంలో దీపాదాస్‌ను బెంగాల్‌కు పంపి ఆమె స్థానంలో మాజీ మంత్రి భూపేష్ భఘేల్ ను నియమించాలని కాంగ్రెస్ అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. బిజెపి సొంతగా అధికారంలోకి రాకుండా నిలువరించిన విజయగర్వంతో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు మహారాష్ట్ర, హర్యానా, జమ్ముకాశ్మీర్‌లో తమదైన రీతిలో ఇండియా కూటమిని విజయపథంలో నడపడానికి వ్యూహాప్రతి వ్యూహాలు చేస్తున్నది. టిపిసిసి సార్థ్యం కూడా మార్పు చేయాలని ఒక దశలో యోచించినా తెలంగాణలో పార్టీ నాయకత్వం రేవంత్‌రెడ్డి మాదిరిగా సమర్థవంతంగా నిర్వహించే వ్యక్తులు కొరత ఉండటంతో ఆయన మార్పుపై ఇంకా మేథోమథనం చేస్తున్నట్లు తెలుస్తోంది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేసే ఒక సౌమ్యుడైన వ్యక్తిని టిపిసిసి అధ్యక్షుడిగా ఎంపిక చేయడానికి పలుపేర్లు చర్చించారు. ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మహారాష్ట్ర ఎన్నికల ముందు తెలంగాణలో దీపాదాస్ మున్షీ మినహా మరే ఇతర సంస్థాగత మార్పు చేపట్టినా అది తేనెతుట్టెను కదిల్చినట్లు అవుతందని అది పొరుగున ఉన్న మహారాష్ట్ర ఫలితం ముఖ్యంగా విదర్భ ప్రాంతంపై పడే అవకాశం ఉంటుందని పార్టీ హైకమాండ్ నాయకులు భావిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
తదియ మ.1.46,
ఉత్తరాభాద్ర రా.10.05
వర్జ్యం ఉ.9.10-10.36,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.16-4.07,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.15-5.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులు చకచకా పూర్తి చేస్తారు.

**వృషభం :** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మిథునం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో విశేష గౌరవం పొందుతారు.

**కర్కాటకం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వివాహ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల సంతోషం కలుగుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా వుండును. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. కోర్టుకేసుల నుండి బయటపడతారు.

**మీనం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హైడ్రాకు హైకోర్టులో ఊరట

>> ఏర్పాటు చేశారని, దాని లీగల్ స్టేటస్ ఏంటని ప్రశ్నించింది. హైడ్రా ఏర్పాటును అభినందిస్తున్నామని,కానీ దానికి ఉన్న పరిమితులు ఏంటని అడిగింది. నిర్మాణాలకు ప్రభుత్వంలోని ఒక శాఖ అనుమతి ఇస్తుంటే మరో శాఖ కూల్చివేస్తున్నదని పేర్కొన్నది. అన్ని డాక్యుమెంట్లను పరిశీలించాలని హైడ్రాను ఆదేశించింది. కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న హైకోర్టు... ఇప్పటి వరకు ఎన్ని కట్టడాలను కూల్చివేశారని, నిబంధనలు పాటించారా?అని ప్రశ్నించింది. పూర్తి వివరాలను ఇవ్వాలని అదనపు అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. హైదరాబాద్‌లో క్రమంగా ఆక్రమణలు ఎక్కువయ్యాయని,అందువల్ల ప్రభుత్వ భూములు,చెరువులు నాళాలు పరిరక్షణ కోసం హైడ్రా ఏర్పాటు చేశారని ఏఏజీ ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఓఆర్ఆర్ పరిధిలో జిహెచ్ఎంసీతో కలిసి హైడ్రా పని చేస్తున్నదని, నిబంధనల మేరకే నడుచుకుంటున్నామని క్లారిటీ ఇచ్చారు. అసలు ఈ పిటీషన్‌కు విచారణ అర్హతే లేదని, కొట్టివేయాలని కోర్టును ఏఏజీ అభ్యర్థించారు. హైడ్రా జీవో 111 పరిధిలోకి రాదని తెలిపారు. స్థానిక నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోకి ఈ ప్రాంతం వస్తుందని ఏఏజీ కోర్టుకు తెలిపారు. జీవో 111 పరిధిలోని భూములు,ఫాంహౌజ్‌లు నీటిపారుదల శాఖ చూస్తుందని తెలిపారు. 2014లో జన్వాడలో ఫాంహౌస్ ఏర్పాటు చేశారని, 2019లో ప్రదీప్ ఫామ్‌హౌజ్ కొనుగోలు చేసినట్లు పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.పదేళ్ల తర్వాత ఇప్పుడు ఫాంహౌస్ ఎందుకు కూల్చాలనుకుంటున్నారు? ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా? అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని,స్థానిక సంస్థల అనుమతితో నిర్మాణాలు జరుగుతాయని పేర్కొన్న హైకోర్టు 15-20 ఏళ్ల తర్వాత అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడమేంటని వ్యాఖ్యానించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టిఎల్‌ను నోటీపై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని... తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామని ఏఏజీ తెలిపారు. జన్వాడ ఫాంహౌజ్ ఎఫ్‌టిఎల్‌కు సంబంధించిన వివరాలు కూడా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. కాగా కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది.

# పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ ఖరారు

**ఓటర్ల లిస్టు సిద్ధం చేయండి,అధికారులకు సూచించిన ఎన్నికల కమిషనర్ పార్థసారధి**



**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు మెంబర్ల పదవులకు ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారధి అధికారులను సూచించారు. బుధవారం పంచాయతీలకు జరగవలసిన 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా వార్డువారీ, గ్రామ పంచాయతీల వారీగా ఓటర లిస్టుల తయారీ, ప్రచురణ కోసం ఎన్నికల అధికారి పంచాయతీరాజ్ సెక్రటరీ లోకేష కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, అధికారులు సంగ్రామ్‌తో ఎలక్షన్ కమిషన్ అధికారులతో చేయవలసిన ఏర్పాట్ల విషయంలో సమీక్షించారు. అసెంబ్లీ ఓటరు లిస్టుల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా, గ్రామపంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ విడుదల చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 6న వార్డు, గ్రామపంచాయతీల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టులు జిల్లాలో మండల అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు తయారు చేసి గ్రామపంచాయతీలలో ప్రచురణ చేస్తారన్నారు. ఆ డ్రాఫ్ట్ ఓటరు లిస్టులపై జిల్లా కలెక్టర్లు, మండల అభివృద్ధి అధికారులు సెప్టెంబరు 9, 10 తేదీలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు జరిపి వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తారన్నారు. ఈ డ్రాఫ్ట్ ఓటరు లిస్టుపై సెప్టెంబరు 7వ తేది నుంచి 13వ తేది వరకు సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులు/ మండల అభివృద్ధి అధికారులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి వాటికి 19న తేదిలోగా పరిష్కరించి 21వ తేది వార్డు వారీ, గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటరు జాబితాను సంబంధిత గ్రామపంచాయతీల, మండల పరషత్‌లలో ప్రచురిస్తారన్నారు. ఈ ఓటరు లిస్టుల తయారీ ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో రాష్ట్ర ఎన్నికలక కమిషన్ ఈనెల 29న వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తారని అధికారులు పేర్కొన్నారు.

# సభ్యత్వ నమోదులో పదేళ్లు పూర్తి

**కొత్తగా నమోదుతోపాటు పాతసభ్యత్వ పునరుద్ధరణ**

**స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిజెపి పోటీ: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



బుధవారం క్లాసిక్ గార్డెన్ లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటల, ఏలేటి, చంద్రశేఖర్ తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 21,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 2014లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని,ఇప్పటికీ పదేళ్లు పూర్తి చేసుకుంటున్నామని కేంద్ర మంత్రి,బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని క్లాసిక్ గార్డెన్ లో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024లో కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సభ్యత్వ నమోదు తో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నుంచి మొదలు ప్రతి ఒక్కరూ పాత సభ్యత్వ పునరుద్దరణ (రెన్యువల్) చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మన్నారు.ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన పార్టీగా భారతీయ జనతాపార్టీ గుర్తింపు తెచ్చుకుందని ఆయన పేర్కొన్నారు. గతంలో చెనా కమ్యూనిస్ట్ అతిపెద్ద పార్టీగా ఉండేదన్నారు.2014 తర్వాత కమ్యూనిస్ట్ పార్టీని వెనక్కు నెట్టివేసి బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సన్నాహక సమావేశాలు,వర్క్‌షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుంచి సభ్యత్వ సేకరణపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.ఈ సారి తెలంగాణాలో రైతులు మహిళలు,యువత ప్రధాన లక్ష్యంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలియజేసారు.గత ఎన్నికల్లో సుమారు 77లక్షల మంది ప్రజలు బీజేపీకి అనుకూలంగా మద్దతు తెలిపారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా పరిస్థితులు మారలేదన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం మేలు కోసమే పాలన చేసారు తప్పితే ప్రజలకు చేసిందేమి లేదన్నారు.సుమారు 400 పై చిలుకు హమీలు,6 గ్యారెంటీల పేరుతో మభ్యపెట్టిందన్నారు.ప్రజలు నమ్మి ఓట్లేస్తే అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని చిత్త శుద్ధితో అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో మసిపూసి మారేడు కాయ చేస్తున్నట్లుగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించినప్పటికీ ఇప్పటికీ కేసీఆర్ కుటుంబంతో పాటు ఆ పార్టీ నాయకుల ఆలోచన మారలేదన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై ఆగ్రహంతో కాంగ్రెస్ కు ఓటేశారు తప్పితే కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో కాదన్నారు.

**ఫ్లెక్సీ కూలిపోయి మహిళలకు గాయాలు...పానీ పూరి బండి ధ్వంసం:** క్లాసిక్ గార్డెన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,డా.లక్ష్మణ్,ఈటల రాజేందర్ తదితర నేతలకు స్వాగతం పలుకుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ జె.రామకృష్ణ పేరుతో బాలంరాయి కమాన్,క్రాస్



రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కూలిపోయిన ఘటనలో అక్కడ పానీ పూరీ బండి నిర్వహకురాలు జయసుధ తో పాటు మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ ఘటనలో పానీ పూరీ బండి ధ్వంసమైంది.అయితే స్థానిక బీజేపీ నేతలు జరిగిన ఘటన గురించి తెల్సుకుని బాధితురాలికి వైద్యం చేయించి,కొత్త బండి ఇప్పిస్తామని చెప్పినట్లు తెల్సింది.ఈ ఘటనపై బేగంపేట పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో సిపిఎం నాయకుల భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు21:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సిపిఎం నాయకులు భేటీ అయ్యారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో బీవీ రాఘవులు,జూలకంటి రంగారెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. కాగా త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు,నామినేటెడ్ పోస్టుల భర్తీ నేపథ్యంలో ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయగా సిపిఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసింది. అనంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సిపిఎం కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే.

# డెంగ్యూతో యువకుడు మృతి

**చిన్నశంకరంపేట,ఆగస్టు 21,ప్రభాతవార్త:** మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన యవకుడు డెంగ్యూతక్ష బుధవారం నాడు మృతి చెందాడు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సిద్దిరాములు, తులిసిలకు పెద్ద కుమారుడు శాంతి కుమార్(25), చిన్న కుమారుడు క్రాంతి కుమార్‌లు ఉన్నారు. పెద్ద కుమారుడు శాంతి కుమార్ బిఫార్మసి పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నాడు. వారం రోజుల క్రితం జ్వరం రాగా కుటుంబసభ్యులు మెదక్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించగా, తెల్ల రక్త కణాలు పూర్తిగా పడిపోవడంతో మెరుగైన వైద్యం కోసం భాగ్యనగరంలోని బంజారాహిల్స్‌లో ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరిక్షలు నిర్వహించగా డెంగ్యూ నిర్ధారణ అయింది. బుధవారం చికిత్స పొందుతూ శాంతికుమార్ మృతి చెందాడు. చెతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లితండ్రుల రోదనలు మిన్నంటాయి.


శాంతి కుమార్(ఫైల్)

# ఏసీబీ వలలో చిక్కిన ఎంపీఓ కార్యదర్శి




**ఆళ్లపల్లి, ఆగస్టు21 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఎంపీఓ బత్తిన శ్రీనువాస్, మర్కోడు కార్యదర్శి నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబి వలలో చిక్కారు. బుధవారం మర్కోడు గ్రామానికి చెందిన మాజి ఉప సర్పంచ్ కుర్రకమల గతం నుండి కాంట్రాక్ట్ పనుల చేయడంతో బిల్లుల మంజూరు కోసం ఎంపీఓ బత్తిన శ్రీనువాస్ మర్కోడు కార్యదర్శికి రూ. 15000లంచం ఇస్తుండగా పథకం ప్రకారం ఏసీబి డీఎస్పి రమేష్ ఏసీబి సీఐరాజశేఖర్ వలపన్ని పట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరు లంచం అడిగినా తాము ప్రజల పక్షాన్నే ఉంటాం, ఏసీబి టోల్ ఫ్రీ1064 నెంబర్‌కి ఫోన్ చేయండి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికఎస్ఐ రతీష్ మల్లేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్ మాజీ సీఎం చంపయి సోరెన్ కొత్తపార్టీ



**రాంచీ,ఆగస్టు 21:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సోరెన్‌కు అత్యంత విధేయుడిగా నిలిచిన చంపయి సోరెన్ వారం రోజుల్లో కొత్తపార్టీ ఏర్పాటుచేస్తానని ప్రకటించారు. కలిసివచ్చే పార్టీలు, నాయకులతో పొత్తుపెంటుకుంటానని చెప్పారు. హటాత్తుగా ఢిల్లీకి వెళ్లిన ఆయన బిజెపిలో చేరిపోతారంటూ ఊహగానాలు ఎక్కువ వచ్చాయి. అయితే తన భవిష్యత్తు రాజకీయ ప్రణాళికపై చంపయి సోరెన్ బుధవారం స్పష్టత ఇచ్చారు. కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేయాలని నిర్ణ యించారు. మూడు సాధ్యాసాధ్యాలపైనేను ప్రస్తావిం చాను. పదవీ విరమణ, కొత్తపార్టీ లేదా వేరే పార్టీలో చేరిక, నేను పదవీ విరమణచేయను. కొత్తపార్టీని బలోపేతంచేస్తా మంచి స్నేహితుడిని కలిస్తే వారితో ముందుకుకలిసి సాగుతా అని చంపయి స్పష్టంచేసారు. జార్ఖండ్అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్తపార్టీ స్థాపిం చేందుకు ఎక్కువ సమయం లేదన్న ప్రశ్నపై చంపయి స్పందిస్తూ అది మీ సమస్య కాదని, ఒకరోజులో 30 వేలనుంచి 40 వేలమంది కార్యకర్తలు చేరగలరని, కొత్తపార్టీని ఏర్పాటుచేయడంలో నాకు సమస్య ఏముంటుందని వారంలోగా పార్టీని ఏర్పాటుచేస్తా అని అన్నారు. మరోవైపు తన రాజకీయ జీవితంలో ఎక్కువ భాగం జెఎంఎంకే అంకితంచేసానని, అయితే పార్టీలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నట్లు చంపయి ఆరోపిం చారు. సీఎంగా తన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తనకు చెప్పకుండా రద్దుచే యడం చాలా అసంతృప్తిని కలిగించిందని చెప్పారు. తనకు అధికారంపై అత్యాశలేదని, అందుకే ఆత్మగౌరవం దెబ్బతినేవరకూ మౌనంగా ఉన్నానన్నారు.

# కోవర్టుగా మారిందని మెడికో రాధను కాల్చివేసిన మావోయిస్టులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** పోలీసులకు మావోయిస్టు కదలికలపై పూర్తిసమాచారం చేరవేస్తున్నట్లు అనుమానించి పార్టీ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నదని వైద్య విద్యార్థిని అయిన రాధను మావోయిస్టులు హతమార్చారు. రాధా అలియాస్ నీల్సో ఆరేళ్లక్రితం మావోయిస్టు పార్టీలోచేరింది పోలీసులకు కోవర్టుగా మారిందని సమాచరంతో మావోయిస్టు పార్టీ మరణశిక్ష విధించింది. పోలీసులకు లొంగిపోయి పూర్తిగా రాధా సోదరుడు సూర్యం ఏజెంట్‌గా పనిచేస్తున్నాడని మావోయిస్టుపార్టీ లేఖలో పేర్కొంది.

రాధాపై అనుమానం రావడంతో మూడు నెలల క్రితం కమాండర్ బాధ్యతలనుంచి సస్పెండ్ చేసారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇంటెలిజెన్స్ అధికా రులతో సంబంధాలున్నాయని మావోయిస్టుపార్టీ అను మానం వ్యక్తంచేసింది. రాధా ద్వారా పార్టీ కీలక సమా చారాన్ని ఇంటెలిజెన్స్ అధికారులకు వెల్లడించిందని మావోయిస్టుపార్టీ తన లేఖలో వెల్లడించింది. పార్టీ నిర్ణయాను సారమే రాధకు మరణశిక్ష విదిం చామని పార్టీ కరపత్రం విడుదల చేసినట్లు సమాచారం. దీనితో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గతంలో రాధాను శిల్పా, దేవేంద్ర అనే వ్యక్తులు మావోయిస్టు పార్టీవైపు మళ్లించారు. శిల్పాకేసులో ఎపి, తెలంగాణలో గతంలో ఎన్ఐఎ సోదాలుచేసి పలువురినిఅరెస్టుచేసింది. పార్టీని విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి శత్రువు అనుసరిస్తున్న కోవర్టు ఎత్తుగడల్ని తిప్పికొడదామని పోలీసుల కోవర్టు కుట్రలోభాగమయి విప్లవద్రోహిగా మారినందుకు నీల్సో అలియాస్ రాధను చంపేసామని మావోయిస్టులు ఒకప్రకటన విడుదల చేసారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు త్వరగా అమలు చేయాలి

**మంత్రి దామోదరకు మందకృష్ణ విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు త్వరితగతిన అమలయ్యేలా చూడాలని ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం మందకృష్ణతో పాటు ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల శామ్యేల్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వర్గీకరణ అమలుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును త్వరితగతిన అమలయ్యేలా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాలని ఎమ్మెల్యేలు, దళిత మేధావులు, సామాజికవేత్తలు మంత్రి దామోదరను కోరారు.ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాగా, ఎమ్మెల్యేల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# భారీ బందోబస్తు మధ్య రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ

**హెచ్ఎండిఎ వెంచర్‌కు తూర్పు భాగంలో 30 మీటర్ల దూరం సవరించాలని డిమాండ్**

**చిన్నపాటి సవరణ చేసి తమకు న్యాయం చేయాలని ప్లాట్లు కోల్పోతున్న బాధితుల విన్నపాలు**


తహశీల్దార్‌కు విన్నవిస్తున్న ప్లాట్లు కోల్పోతున్న బాధితులు



**చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** చౌటుప్పల్ రెవిన్యూ పరిధిలో బుధవారం రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ సర్వే నిర్వహించారు. భూ సేకరణపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించడంతో ఎలాంటి అటంకాలు లేకుండా భూ సేకరణ సర్వే చేసేందుకు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరింపజేసి భూ సేకరణ నిర్వహించారు. గత వారం రోజుల నుంచి భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ వలిగొండ రోడ్డులో గల హెచ్ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్ల యజమానులు ఆర్డిఓ, కలెక్టర్‌తో సహా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు వేర్వురుగా విన్నవించుకున్నారు. ఈ తరుణంలో ప్లాట్ల యజమానులు, పలువురు రైతులు తమకు అడ్డు వస్తారన్న ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు బలగాల మధ్య సర్వే కొనసాగించాలని నిర్ణయానికి వచ్చిన అధికారులు బుధవారం ఉదయం తహశీల్దార్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో సర్వేయర్లు భూ సేకరణ నిర్వహించి ట్రిపుల్ ఆర్‌కు హద్దులు ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి పెద్దఎత్తున పోలీసు బలగాలతో అక్కడ మోహరింపజేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. హెచ్ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్లు కోల్పోతున్న పలువురు యజమానులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్లాట్ల మీదుగా వెళ్తున్న ట్రిపుల్ ఆర్ మార్కింగ్‌ను జంక్షన్ వద్ద మాత్రమే తూర్పు వైపు ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు 30 మీటర్లు జరిపితే తమకు నష్టం ఉండదని, కొద్ది మార్పులు చేసి తమను ఆదుకోవాలని అధికారులకు వేడుకున్నారు. తాము మొదటి సారి ట్రిపుల్ ఆర్ గుర్తులను వెంచర్‌కు 150 మీటర్ల దూరంలో ఏర్పాటు చేశారని, ప్రస్తుతం వెంచర్‌లోకి వచ్చి తమ ప్లాట్లను కొల్లగొడుతున్నారని నిర్వాసితులు ఆరోపించారు. తాము అన్ని రకాలుగా రక్షణ ఉంటుందని హెచ్ఎండిఎ వెంచర్‌ను ఎంచుకుని ప్లాట్లను రూ.20 వేలకు గజం చొప్పున కొనుగోలు చేశామని, ప్రస్తుతం మార్కెట్ విలువ 2 వేలకు గజం ఉందని, తమకు వెంచర్‌లోకి ట్రిపుల్ ఆర్ జంక్షన్ రాకుండా తూర్పు భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు మళ్లించాలని వేడుకున్నారు. అలా కాని పక్షంలో ఆర్డిఓ కార్యాలయం ముందు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని బాదితులు తమ గోడును సర్వేకు వచ్చిన తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ సర్వేలో ఆర్ఐ కొప్పుల సుధాకర్ రావు, సర్వేయర్లు, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి కొత్త వరి వంగడం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** బయోటెక్నాలజీ విధానంలో మరో వరి వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రాష్ట్రంలోని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో దీన్ని రూపొందించారు. వరంగల్-1487గా పిలిచే ఈ సన్న గింజ వంగడం వల్ల రైతులకు పలు ప్రయోజనాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ వరి రకాలను మర పట్టిస్తేక్వింటాలు ధన్యానికి 57 నుండి 62 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయి. ప్రధానంగా యాసంగి పంటలో సన్న గింజలో నూక శాతం మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అభివృద్ధి చేసిన వరి వంగడానికి సంబంధించిన ధాన్యాన్ని మరపట్టిస్తే క్వింటాలుకు 70 కిలోల బియ్యం వస్తాయని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా నూక శాతం కూడా బాగా తక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు.

# పొరపాటున స్పీకర్ అకౌంట్‌కు రుణమాఫీ నగదు

**తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లాలో స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతా నెంబర్‌కు రైతు రుణమాఫీ పథకం క్రింద 1,50,863 రూపాయలు పొరపాటున జయ చేయబడిందని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.తాండూరు డిసిసిబి బ్యాంకు వారి టెక్నికల్ సమస్య వలన ఈ అమౌంట్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి జమ అయిందని ఈ విషయంపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందిస్తూ నా బ్యాంకు అకౌంట్‌కు పొరపాటున వచ్చిన రూపాయలను తిరిగి అదే బ్యాంక్ ద్వారా ప్రభుత్వానికి వాపసు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఉచిత విద్యుత్‌కు మరో అవకాశం

**దరఖాస్తుల్లో తప్పులు సరి చేసుకునే వీలు**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌కు అర్హులై ఉండి లబ్దిపొందని వారికి మరోసారి అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో చేసుకున్న దరఖాల్లో తప్పొప్పుల సవరణకు వీలును కల్పించింది. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కొందరికి మాత్రమే ప్రస్తుతం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలవుతోంది. దీంతో చాలా మంది అర్హులైన వినియోగదారులకు ఈ పథకం లబ్ది పొంద లేకపోతున్నారు. ఈ క్రమంలో దరఖాస్తుల్లో పొరపాట్లు దొర్లితే వాటిని సరిదిద్దుకునే అవకాశం మరోసారి కల్పించింది. కాగా ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తుల్లోని వివరాలను కొందరు ఆపరేటర్లు సక్రమంగా ఆన్‌లైన్‌లో వాటిని పొందుపరచ లేదు. మరి కొందరు అవగాహన లేక కొన్ని పథకాలకు టిక్ చేయలేదు. ఇలా ఎవరైతే దరఖాస్తుల్లో పథకం ఎదుటి బాక్స్‌లో టిక్ చేయలేదో వారికి మొన్నటి వరకూ నాట్ అప్లయ్ అనే సమాచారం వచ్చింది. దీంతో అర్హులైన వారు ఉచిత విద్యుత్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాట్ అప్లయ్ అనే సమాచారం వచ్చిన బాక్స్‌లో టిక్ పెట్టే వీలు లేకపోవడంతో అర్హులన వారు ప్రభుత్వానికి వినతులు పెట్టుకున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వం మొన్నటి వరకూ కేవలం సవరణకు మాత్రం వీలు కల్పించింది. ఇప్పుడు నాట్ అప్లయ్ అనే ఆప్షన్‌ను కూడా సవరించుకునేం దుకు కొత్త ఐచ్ఛికాన్ని అందుబాటలోకి తీసుకురావడంతో వివరాలను మరల అప్‌డేట్ చేయించుకుందుకు అవకాశం ఏర్పడింది. గతంలో ఏ మండలం పరిధిలో దరఖాస్తు చేసుకున్నారో అదే మండల పరిషత్, మున్సిపల్ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలకు గతంలో చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిలుల్లోని యుఎస్‌సి నంబరును తీసుకెళ్లి అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంటుంది.

# ఎఫ్‌టిఎల్‌లో ఎవరి భూములున్నా కూలగొట్టుడే

**జన్వాడ ఫామ్‌హౌజ్ అక్రమనిర్మాణంపై గొంతు విప్పిన రేవంత్‌ను జైళ్లో పెట్టారు: భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** ఎఫ్‌టిఎల్ లో ఎవరి భూములు ఉన్నా ఆధారాలు ఇస్తే కూలగొట్టుడే చివరికి కాంగ్రెస్ మంత్రుల ఫాంహౌజ్‌లే ఉన్నా కూల్చేస్తామని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహం రోడ్డు మీద పెట్టాలని చూశాడని మేం సచివాలయంలో తెలంగాణ విగ్రహం పెట్టి గుండెల్లో పెట్టుకోవాలని చూస్తున్నామని తెలిపారు. పదేళ్ళు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టక మీరు గాడిద పండ్లు తోమారా అని కిరణ్ ప్రశ్నించారు. మేం ఆరునెలలోరుణమాఫి పూర్తిచేశాం అని ఆయన అన్నారు. కెటిఆర్ చెప్పిందే కరెక్టు అనుకుంటున్నారు రిప్లే ఇద్దామనుకుంటే కెటిఆర్ నా అకౌంట్ బ్లాక్ చేసిండు వాళ్ళ ట్రిలర ముఖా బ్లాక్ చేస్తుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్ అక్రమ నిర్మాణంపై మాట్లాడితే రేవంత్‌రెడ్డిని తీవ్రవాదులు ఉండే జైళ్ళలో పెట్టింద్రు అని ఆయన గుర్తుచేసుకున్నారు. హైడ్రా పారదర్శకంగా పనిచేస్తున్నది పేదలకు అన్యాయం జరగకుండా చూస్తాం అని అన్నారు.పదేళ్ళు పరిపాలించిన మీరు పదినెలలుగాని మా ప్రభుత్వంపై బురదజల్లడం మానుకోవాలని ఆయన సూచించారు.

भारतीय प्रौद्योगिकी संस्थान खड़गपुर
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్
ప్రకటన నం.: R/11/2024
భారతీయ జాతీయుల నుండి క్రింది ఉద్యోగానికి సంస్థ ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
(i) ప్రొఫెషనల్ ట్రైనీ (ఫైనాన్స్ & అకౌంట్స్) - 10 పోస్టులు.
విద్యార్హతలు, వయస్సు మరియు అప్‌డేట్స్ సంబంధిత వివరాల కొరకు http://www.iitkgp.ac.in/non-teaching-positions దర్శించండి.
రిజిస్ట్రార్
CBC 21255/12/0009/2425



వార్త

కోపాన్ని జయించలేనివాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.

-ఇ.గిబ్బన్

# జ్వరాల విషవలయం

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపు మేరలో కన్పించడం లేదు. నేటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మరొకపక్క అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలుపెట్టే ఖర్చులో దాదాపు డెబ్బైశాతంపైగా మందుల కొనుగోళ్లపైనే ఖర్చుపెడుతున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీవికూడా జనారోగ్యాన్ని పతానంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల గత రెండు, మూడు నెలలుగా విషజ్వరాలు విజృంభించిపోయాయి. నిన్న ఇరవైనాలుగు గంటల్లో తెలంగాణ రాష్ట్రంలో డెంగ్యూతో ఐదుగురు మరణించారు. అందులోఇద్దరు ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నారు. వైరల్ జ్వరాలతో తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు ఇబ్బడిముబ్బడిగా నమోదవుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులే కాదు ప్రైవేట్ ఆస్పత్రులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. ప్రధానంగా ఆగస్టు మొదటివారం నుంచి కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇందుకు కారణం వాతావరణ పరిస్థితులేనని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే మరొకవైపు కుంభవృష్టిగా వానలు కురుస్తున్నాయి. దీంతో జలుబు, దగ్గు, శ్వాససంబంధిత వ్యాధులతోపాటు రకరకాల జ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా అధికారిక లెక్కల ప్రకారమే ఈ యేడాది ఇప్పటివరకు నాలుగువేల నాలుగువందల కేసులు నమోదయ్యాయి. ఇవి ప్రభుత్వ రికార్డుల్లో కెక్కిన లెక్కలే. ఎన్నో కేసులు ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. అనధికారికంగా లెక్కలు చూస్తే దాదాపు ఇరవైవేల మందికిపైగా ఒక డెంగ్యూ బారినపడి ఉంటారని అయితే ఇతర కారణాలు చూపిస్తూ డెంగ్యూ బాధితుల సంఖ్యను తగ్గిస్తున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔట్‌పేషంట్లు విపరీతంగా పెరిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తుంది. డెంగ్యూతోపాటు జపనీస్ ఎన్ సెపలైటిస్ లక్షణలు ఉంటున్నాయని వైద్యులు చెప్తున్నారు. రోగనిర్ధారణ పరీక్షలు కూడా ఒక మిధ్యగా మారింది. దీంతో జబ్బు గురించి ప్రాణం మీదకు వచ్చేంతవరకు తెలియడం లేదు. ఇక మందులు నాసిరకం, నకిలీవి ప్రజారోగ్యానికి చేటు తెస్తున్నాయి. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరి ప్రాణాలో గాలిలో కలిసిపోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో గతంలో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయివరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తననివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ రోగనిర్ధారణ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో ప్రజారోగ్యంపై ప్రయోగాలు చేస్తున్నారు. దీనివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్ట ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇటీవల దేశంలో విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. డెంగ్యూ ప్రబలిపోవడం కొందరు ప్రాణాలను హరిస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభై కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేల మందికిపైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ప్రధానంగా ఆసియా ఖండంలోనే ఇది బాగా విస్తరిస్తున్నది. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఇలాగే ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూవ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు. వ్యాధి ముదిరి ప్రాణాలకు ముప్పుతెస్తున్నది. నిన్న డెంగ్యూతో మరణించిన ఐదుగురి పరిస్థితి అదే. ప్రారంభంలో స్థానిక వైద్యునితో చూపించుకొని మామూలు జ్వరానికి ఇచ్చిన మందులు ఇవ్వడంతో వ్యాధి కాస్త ముదిరి ప్రాణాపాయ స్థితిలో పెద్ద ఆస్పత్రికి తీసుకువచ్చినా ఫలితం లేకుండాపోయింది. అంతేకాదు ముఖ్యంగా డెంగ్యూవ్యాధి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా లేకపోవడంతో దీని విజృంభణను అడ్డుకోలేకపోతున్నారు. మరొకపక్క మంకీఫాక్స్ పొరుగునున్న పాకిస్థాన్‌కు చేరుకోవడం భారత్‌లో ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. రాబోయేరోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితి ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాల పాఠాలను నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమయాత్తం కావాలి.

# విశ్వసనీయతే ప్రజాస్వామ్యానికి గీటురాయి!

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ న్యాయపాలన. రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలను సివిల్ అయినా నేర సంబంధితమైనా, అతిక్రమించకుండా రాజ్యాంగంలోని వ్యవస్థలు గౌరవిస్తూ అమలు పర్చినప్పుడే రాజ్యాంగం పట్ల ప్రభుత్వం పట్ల, వ్యవస్థల పట్ల గౌరవంతోపాటు విశ్వసనీయత పెరుగుతుంది. ప్రతి పౌరుడూ దృఢంగా ఆ మూల సిద్ధాంతాన్ని నమ్మినప్పుడే రాజకీయ పార్టీలు సక్రమంగా న్యాయ సమ్మతంగా మనగలుగుతాయి. అధికార పక్షం, ప్రతిపక్షం, ప్రజాస్వామ్యంలో ఉండక తప్పదు. ఏ ఒక్కటి లేకపోయినా, కుంటుపడినా ప్రజాస్వామ్య పాలన కృంగిపోతుంది. ప్రజలు చట్టాలను గౌరవించకుండా, అమలు చేసే క్రమంలో అడ్డుపడి అరాచకానికి కారణం అవుతారు. అలాంటి పరిస్థితులు మనదేశంలో ప్రభుత్వాలూ, న్యాయవ్యవస్థ పాలనా ఇన్నాళ్ల నుంచీ రాకుండా పాలనను సక్రమంగా ఉంచటం చేతనే మనదేశంలోని ప్రజాస్వామ్యం అన్ని దేశాలూ మెచ్చే విధంగా పరిఢవిల్లుతున్నది.



రావులపాటి సీతారాంరావు

రాష్ట్రాల గవర్నర్లు తమ పరిధులు దాటి వ్యవహరించడంఎంతవరకు వారి గౌరవ పదవికి శోభను సమకూరుస్తుందో వారే నిర్ణయించుకోవాలి! ఈ మధ్యకాలంలో గవర్నర్ల పాత్రను గురించి విస్తృతంగా చర్చించడం అందరికీ తెలిసిన విషయమే. సరికొత్త ఘటన గవర్నర్ విషయంలో వెలుగులోకి వచ్చింది. ఎవరు ఎంతవరకు కరెక్టు అన్నది చర్చ కాదు. ఎందుకు తరుచూ ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయన్నదే చర్చాంశంగా మారింది. గౌరవ ప్రదమైన పదవి లీగల్ లిటిగేషనుకు ఎందుకు దారి తీయాలి? న్యాయపరిధిలో అలాంటి అవకాశం పరిమితిని మించి ఉండనప్పుడు,ఎందుకు ఆ పదవిలోవున్న వారు స్వయంగా తీసుకున్న నిర్ణయం వల్లనో, తమను ఆ పదవిలో నియమించిన వారు చెప్పటం వల్లనో చేస్తున్నారు అనే విమర్శలను ఎందుకు మూటకట్టుకోవాలి? కేంద్రానికి రాష్ట్రపతి ఎలాంటి వారో, రాష్ట్రానికి గవర్నర్ అలాంటివారు. అన్నీ వారి పేరు మీదనే జరుగుతాయి. కానీ నిర్ణయాలు వారు తీసుకున్నవి కావు. కేంద్రంలో రాష్ట్రంలో, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, వారి వారి కేబినెట్లు తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రపతి, గవర్నర్ పేర్ల మీద వస్తాయి. ఫెడరల్ రాజ్యాంగంలో బ్రిటిష్ వారి పార్లమెంటరీ నమూనాను కూడా మనం తీసుకొని రాజ్యాంగాన్ని నిర్మించుకున్నప్పుడు, మన ప్రజాస్వామ్య పద్ధతులకు అనుకూలంగా ఉంటుందని అవలంబిస్తున్నాం అంతే! అంతకుమించి గవర్నర్ కానీ, రాష్ట్రపతి కానీ స్వతంత్ర ప్రతిపత్తితో చాలావరకు వ్యవహరించే అవకాశమే లేనప్పుడు ఎందుకు ఆ విధంగా జరుగుతున్నది. కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు గవర్నర్ పరిమితులను మించి వ్యవహరించిన దాఖలాలు లేవు. పార్టీలు వేరుగా ఉన్నప్పుడే కేంద్రంలోని ప్రభుత్వం చెప్పినట్లు చేయక తప్పదనే ధోరణి రాజ్యాంగ వ్యవస్థ అయిన గవర్నర్ వ్యవస్థ కనపరుస్తున్నది. ఒక విధంగా ప్రజాస్వామ్యానికి అనుగుణంగా ఉందా అని ఆలోచించక తప్పదు. ప్రజాస్వామ్యం అలాంటి పరిస్థితులలో మనగలగటం కష్టం. రాజ్యాంగ వ్యవస్థలు అందుకే ఈ చిక్కుముడి విప్పుకోవాల్సిన అగత్యం ఏర్పడుతున్నది. ఈ వ్యవహారాలలో న్యాయస్థానాలు జోక్యానికి ఇబ్బంది పడవచ్చు. కర్ణాటక రాష్ట్రంలో గవర్నర్‌కు ముఖ్యమంత్రికి మధ్య వివాదాస్పద సమస్య తలెత్తింది. అందువల్లే మళ్లీ ఈ సమస్య వెలుగులోకి వచ్చి చర్చకు దారితీసింది. కర్ణాటక గవర్నర్ తావార్ చంద్ గెహ్లాట్ ఒక ప్రైవేట్ వ్యక్తి వేసిన పిటిషన్‌ను స్వీకరించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీద ఉన్న అవినీతి ఆరోపణల కేసును తిరగదోడటానికి, దర్యాప్తునకు, ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వటంతో రాజకీయ న్యాయపరమైన ప్రశ్నలు మళ్లీ తలెత్తాయి. సి.యంను, గవర్నర్, ప్రాసిక్యూట్ చేయడానికి సాంక్షనింగ్ అథార్టీగా తన 'రోల్'ను ఉపయోగించవచ్చా, అది రాజ్యాంగం అనుమతినిస్తుందా అన్నదే ప్రశ్నగా ఉత్పన్నమవుతున్నది. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ సలహాకు వ్యతిరేకంగా అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి మీద చర్యలు ఉపక్రమించటం ఎంతవరకు సమంజసం అన్నదే న్యాయపండితులు విశ్లేషిస్తున్నారు. రాజకీయంగా రెండు రాజ్యాంగ వ్యవస్థల మధ్య చిచ్చు రేపే విధంగా గవర్నర్ ఈ విధంగా వ్యవహరించటం ప్రజాస్వామ్యంలో తగునా అన్నది కూడా ఆలోచనకు తావిస్తు



న్నది. ఈ మధ్యన గవర్నర్, ముఖ్యమంత్రుల మధ్య కేంద్రంతో సఖ్యత లేనప్పుడు తరచూ ఇలాంటి సమస్యలే ఎదురవుతూ ప్రజలను తికమకకు గురి చేస్తున్నాయి. కోర్టుకు వెళ్లిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తన అఫిడవిట్‌లో గవర్నర్ ఆర్డర్‌ను ఛాలెంజి చేస్తూ గవర్నర్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ సలహా ప్రకారం సాంక్షన్ రాజ్యాంగం ప్రకారం తిరస్కరించాలని పేర్కొన్నారు. అయితే కొన్ని జ్యుడిషియల్ ప్రిసిడెంట్స్ ప్రకారం కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్‌కు సలహా ఇచ్చినా, సరిగ్గా విషయావగాహన లేకపోయినా, బైయాస్‌తో సలహా ఇచ్చినా గవర్నర్ సొంతంగా నిర్ణయం తీసుకోవచ్చు. రాజకీయాల వల్ల గవర్నర్ సెలెక్టివ్‌గా నిర్ణయం తీసుకుంటున్నట్లు జరుగుతున్న సంఘటనలు తెలుపుతున్నాయన్న భావన కూడా ఉంది. ప్రతిపక్షాలు సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిందేనని పట్టుబడుతున్న ఈ సందర్భంలో కర్ణాటక హైకోర్టు ట్రయల్ కోర్టును తాము సిద్ధరామయ్య ఛాలెంజి చేసిన ఆర్డర్ పూర్వాపరాలు వినేంతవరకూ ఏ చర్యా తీసుకోవద్దని కోరింది. అసలు విషయానికి వస్తే మైసూర్ డెవలప్‌మెంట్ అథార్టీ తలపెట్టిన లాండ్ యక్విజిషన్‌లో భూమిని కోల్పోయిన ల్యాండ్ ఓనర్లకు సైట్లను అలాట్ చేసిన విషయంలో అవినీతి ఆరోపణలు నిజామా లేదా అన్నది ప్రస్తుతం పూర్తి దర్యాప్తులో తేలాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జ్యుడిషియల్ ఎంక్వైరీ ఇప్పటికే ఆదేశించింది. ఆ చర్య సరిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. కానీ గవర్నర్ ఆ చర్య సరిపోదని భావిస్తున్నారు. అక్కడ తేడా రావటంతో న్యాయపరిధిలోకి సమస్య వచ్చింది. ముఖ్యమంత్రి భార్యకు కొంత భూమిని, ఆమెకు నష్ట పరిహారంగా అంటే తన భూమిని భూసేకరణలో ఇచ్చినందుకుగాను ఇవ్వటం జరిగింది. అయితే ఆమె ఇచ్చిన దానికంటే అప్పటి ప్రభుత్వం తక్కువగానే సైట్ల రూపంలో ఇచ్చింది. అయితే ఇది ఏవిధంగా సిద్ధరామయ్య చట్టాన్ని అతిక్రమించినట్లవుతుందో తేలాల్సి ఉంది. సిద్ధరామయ్య తనకు ఈ భూమి విషయంలో ప్రమేయం లేదని, ఆ సైట్లు బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడే ఇచ్చినవని వాదిస్తున్నారు. ఇంతకు పూర్వం కూడా ప్రైవేట్ వ్యక్తులు పబ్లిక్ సర్వెంట్స్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి పొందారు. కాని 2018 తర్వాత పి.సి.యాక్ట్ ఎమెండ్ చేసి సెక్షన్ 17ఎను చేర్చటం వల్ల ఇలాంటి అనుమతులు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి ప్రతిబంధకాలు ఉన్నవని సి.యం తరపు వారి వాదన. ఈ సవరణ వల్ల పోలీసుల జోక్యానికి కొన్ని పరిమితులు ఉన్నాయని కూడా చట్టం చెప్తున్నది. అవినీతి పేరు మీద రాజకీయ నాయకులను ఏదో విధంగా కేసుల పేరుతో రాజకీయంగా దెబ్బతీయాలనే ఆలోచన ఈ మధ్యకాలంలో ప్రభుత్వాలు ఆచరణలో పెడుతున్నాయన్న అపవాదుఉంది. ఈ కేసు ఆ పరిధిలో రాకపోవచ్చు. నిజనిజాల నిర్ధారణ కేసు కోర్టు పరిధిలో ఉండటం చేత ఎలాంటి విశ్లేషణలు అయినా అప్రస్తుతం. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి ముఖ్యమంత్రి విషయంలో కూడా స్కిల్ కేసు పేరిట 17ఎ నిబంధన పాటించకుండా ప్రాసిక్యూషన్‌కు పోలీసులు సిద్ధమయ్యారన్న వార్త ప్రముఖంగా ఎన్నికల ముందు వినిపించింది. ఏ క్రిమినల్ చర్య అయినా స్వతంత్రంగా, నిబద్ధతతో చట్టప్రకారం వ్యక్తుల మీద గానీ, రాజకీయ నాయకుల మీద గాని తీసుకున్నప్పుడే ప్రజలు గౌరవిస్తారు. ప్రభుత్వాల చర్యలను సమర్థిస్తారు. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ న్యాయపాలన. రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలను సివిల్ అయినా నేర సంబంధితమైనా, అతిక్రమించకుండా రాజ్యాంగంలోని వ్యవస్థలు గౌరవిస్తూ అమలు పర్చినప్పుడే రాజ్యాంగం పట్ల ప్రభుత్వం పట్ల, వ్యవస్థల పట్ల గౌరవంతోపాటు విశ్వసనీయత పెరుగుతుంది. ప్రతి పౌరుడూ దృఢంగా ఆ మూల సిద్ధాంతాన్ని నమ్మినప్పుడే రాజకీయ పార్టీలు సక్రమంగా న్యాయ సమ్మతంగా మనగలుగుతాయి. అధికార పక్షం, ప్రతిపక్షం, ప్రజాస్వామ్యంలో ఉండక తప్పదు. ఏ ఒక్కటి లేకపోయినా, కుంటుపడినా ప్రజాస్వామ్య పాలన కృంగిపోతుంది. ప్రజలు చట్టాలను గౌరవించకుండా, అమలు చేసే క్రమంలో అడ్డుపడి అరాచకానికి కారణం అవుతారు. అలాంటి పరిస్థితులు మనదేశంలో ప్రభుత్వాలూ, న్యాయవ్యవస్థ పాలనా ఇన్నాళ్ల నుంచీ రాకుండా పాలనను సక్రమంగా ఉంచటం చేతనే మనదేశంలోని ప్రజాస్వామ్యం అన్ని దేశాలూ మెచ్చే విధంగా పరిఢవిల్లుతున్నది. ●

శారీరక సౌందర్యం ఎంత ఉన్నా, హృదయ సౌందర్యం లేకపోతే అదంతా దండుగే.



స్వామి వివేకానందుడు

విధుల నిర్వహణ మార్గమే పేరు ప్రతిష్టల సంపాదనకు దారితీస్తుంది.



రవీంద్రనాథ్ ఠాగూర్

# ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని చెప్పవచ్చు. ఎక్కడా నిబంధనల ప్రకారం వీటి వినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసిన చట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును. అప్పుడప్పుడు ఈనిషేధ చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కే వాస్తేగా తోపుడు బండ్లపై పూలు,పండ్లు, మిఠాయి, చిల్లర అంగళ్లు లాంటి చిన్నచిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూఉన్నారు. వీరిలో కూడా అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్పత్తి చేస్తున్న కంపెనీలను వదిలేసి చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉండడం వల్ల అధికారులకు వ్యాపారులకు మధ్య వాగ్వివాదాలు జరుగుతున్నాయి. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారనే విషయం బహిరంగ రహస్యంగా మారింది. ప్రారంభంలో అధికారులు నానా హంగామా సృష్టించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు వెంటేసుకుని ప్రతి ప్లాస్టిక్ దుకాణాన్ని వ్యాపార సంస్థలు తనిఖీలు చేశారు. నిబంధనలు అతిక్రమించిన అందరికీ నోటీసులు ఇచ్చారు. ఈ కోవలో పెద్ద పెద్ద ఫైవ్‌స్టార్ హోటళ్లు కూడా ఉన్నాయి. 20 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ ఉత్పత్తులను అధికారులు స్వాధీనం చేసుకునేవారు. పలువురికి భారీగా పెనాల్టీలు వేశారు. కేసులు బుక్ చేశారు. దీంతో కొద్ది రోజులు ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గింది. పరిస్థితిలో మార్పు వస్తుందనుకున్న తరుణంలో అధికారుల ప్లాస్టిక్ పరిశ్రమలు ఉండడం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికి రావడం గమనార్హం. నగరాల్లో రోజురోజుకు వీటి వాడకం పెరిగి పోతున్నది. కొన్ని కంపెనీలు 20 మైక్రాన్లని ముద్రించి లోపల నాసిరకం కవర్లను పెడుతున్నారు. ఇదంతా అధి



కారులకు తెలియకుండా జరుగుతున్నాయంటే నమ్మశక్యం కానేరదు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల తయారీలో టాక్సిక్ రసాయనాలు వాడతారు. ప్రొఫ్‌లైన్, పెనాల్, ఏథిలైన్, పాలిస్ట్రీన్, బెంజిన్ తదితర రసాయనాలు ప్రధా నంగా వాడతారు. వీటికి కుళ్లిపోయే స్వభావం ఉండదు. ఇవి పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తాయి. పూడ్చేస్తే భూమిపై ప్రభావం చూపిస్తాయి. డ్రైనేజీకి అడ్డుపడే అవకాశం ఉంది. వర్షం వస్తే చెరువులు, నదులు చేరిజల కాలుష్యానికి దారితీస్తాయి. పాలిథిన్ కవర్లను కాలిస్తే విష వాయువులు వెలువడి వాయుకాలుష్యాన్ని రేపుతాయి. వీటి వాడకం వల్ల జలవాయు, భూమి, అడవులు తదితర సహజ వనరులపై ప్రభావం చూపి పర్యావరణాన్ని దెబ్బతీస్తుంది. ఇది మానవుని మనుగడకే ప్రమాదం. పాలు,నూనె, ఉప్పు, తదితర ఆహార పదార్థాలను వీటిలో ప్యాక్ చేస్తే ఆరోగ్యం దెబ్బతింటుంది. కేన్సర్ లాంటి వ్యాధులు వీటి వాడకం ద్వారా వస్తాయని, ఇవి హానికరమని పర్యావరణ శాస్త్రవేత్తలు, స్వచ్ఛందసంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నది. గతంలో ప్రజలు గుడ్డ సంచుల్ని వాడేవారు. వాటి స్థానంలో పాలిథిన్ కవర్స్ అందుబాటులోకి వచ్చాయి. దీనికి కారణం వీటి తయారీకి తక్కువ అవుతుంది. చౌకగా తయారవడంతో వీటిని మంచి వ్యాపార వస్తువుగా వ్యాపారవేత్తలు మలుచు కున్నారు. వారికి కావలసింది లాభాలు. ప్రజలు, పర్యావరణం ఏమైపోయినా వారికి అవసరంలేదు. దీనికి పరిష్కారం ఈ విష యంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి. దాడులు విరివిరిగా చేసి పూర్తి వాడకాన్ని నిషేధించాలి. పర్యావరణం పై అవగా హన సదస్సు లు నిర్వహించాలి. ప్లేట్లు, గ్లాసులు వ్యర్థ పదార్థాలు గుట్టలు గుట్టలుగా వదిలేయడం కూడా మనం గమనిస్తున్నాం. వీటిని అదుపు చేయాలి. వాటి వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. ●

# ప్రజావాక్కు



## ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలి

తెలంగాణ తల్లి విగ్రహంపై కెటిఆర్ రేవంత్‌రెడ్డికి మధ్య తీవ్ర రాద్ధాంతం జరుగుతుంది. తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించాలని భారాసాగతంలో కొంతస్థలం కేటాయించినది. ఇప్పుడు ప్రభుత్వం మారడం వల్ల అభిప్రాయం కూడా మారింది. అదే స్థానంలో కాంగ్రెస్ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దాన్ని కెటిఆర్ తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలా చేస్తే తాము అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విమానాశ్రయ పేరును మార్చేస్తామని కెటిఆర్ ప్రకటించారు. ఇద్దరు వారివారి సెంటిమెంట్ల పట్ల అహంకార ధోరణిలో ఉన్నారు. ఇది ముమ్మాటికీ సరైన పద్ధతి కాదు. దీనిపై ప్రజాభిప్రాయాన్ని కూడా తీసుకోవాలి. లేదా అటు తెలంగాణా తల్లి విగ్రహాన్ని, రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కూడా పెట్టాలి. దీని వల్ల ఇరువురి ఆశయాలు అహంకారాలు చల్లారుతాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

అనేక గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారినపడే విధంగాఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలో ప్రయాణించేవారికి ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామ ప్రజలు నిత్యం అనేక పనుల కోసం రోజూ ఈరోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగుచేయాలి లేదా ప్యాచ్ వర్క్ చేయాలి.

-టి. యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## రాష్ట్రానికి న్యాయం చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అన్నీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలి. ప్రత్యేకహోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని నిర్మాణం, రెవెన్యూలోటు భర్తీ రాయితీలు, విశాఖ రైల్వేజోన్, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసిఎపిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైఉంది. హామీలు అన్నీ అమలయ్యేలా ఎంపిలు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

-బి. నరేష్, వానపల్లి

## కలుషిత నీటిని అరికట్టాలి

డ్రైనేజీలో నీరు పెద్ద పెద్ద ఫ్యాక్టరీలలో నుంచి వచ్చే వ్యర్థాలు వర్షపునీటితో చెరువులు, కుంటలు, నదులలో కలవడం ద్వారా ఆ నీటిని తాగిన పశువులు, పక్షులు మృత్యువాతపడుతున్నాయి. అనేకసార్లు పట్టణ ప్రాంతాల్లో పండించే కూరగాయలు కలుషిత నీటితో పండిస్తున్నారని న్యూస్ పేపర్, టీవీల్లో వచ్చిన సందర్భాలు చూశాం. రంగారెడ్డి హైదరాబాద్ ప్రాంతాలకు గండిపేట, హిమాయత్‌నగర్ చెరువులలో ఉన్న నీటిని శుద్ధి చేసి అందిస్తున్నారు. ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## ఆగిపోయిన పింఛన్ల మాటేమిటి?

ఆంధ్రప్రదేశ్‌లో ఏడువేల పింఛను ఇవ్వడం అపూర్వం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున చేయలేదు. ప్రభుత్వం అర్హులైన అందరికీ పింఛన్ అందిస్తోంది. బాగానే ఉంది. మరి పింఛన్ అర్హతఉండి గతంలో కొన్ని నెలలపాటు తీసుకోకపోయిన వారి పింఛన్ ఆగిపోయింది. అటువంటి వారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. చాలా మంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి. ఇది చాలా బాధాకరమైన విషయం. పింఛన్ ఐడి ఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి. పింఛన్లను వెంటనే ఇవ్వాలి.

- కె. ఎల్లారెడ్డి, తాడిపత్రి

## ధరలు తగ్గించాలి

నిత్యావసర సరుకులధరలుపెరగడంతో ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. ఒకపక్క ఇంటిఅద్దెలు, మరోపక్క పిల్లల చదువులు, ఇంకోపక్క అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. వచ్చిన జీతం తమ అవసరాలకు సరిపోక అప్పులపాలవుతున్న పరిస్థితుల్లో జీవనాన్ని సాగించడమే పెద్ద యుద్ధంగా మారిపోయింది. ఇక గ్రామాల్లో ఉపాధి లేక నగరాలకు వలసొచ్చిన వేతన జీవులు అధిక ధరలతో పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గతంలో రేషన్ దుకాణాల్లో కందిపప్పు, వంట నూనె, పంచదార, చింతపండు వంటి సరుకులు అందచేసే వారు కాగా, గత కొన్ని నెలలుగా కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారు. ఇతర సరుకుల ధరలు నానాటికీ నింగిలోకి దూసుకెళ్తుండడంతో ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ధరలను తగ్గించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

# రుణమాఫీ కాని రైతుల మాటేమిటి?



సాధం వెంకట్

రుణమాఫీ కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకొని చూసే రైతులకు ప్రభుత్వం ఆశలు రేకెత్తించింది. ఒకే దఫా అని మూడు విడతలుగా మాఫీ చేశా రు. అయినా రైతులు లక్షల్లో మిగిలే ఉండడంతో ప్రభుత్వం తీవ్ర విమర్శ లు ఎదుర్కొంటుంది. గ్రామీణ ప్రాం తాల్లో రుణమాఫీకాని రైతులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఉన్నా వ్యవసాయ బ్యాంకు అధికారుల సమ న్వయ లోపంవల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు రివ్యూ మీటింగులో ఏర్పడబోయే ఇబ్బందుల గురించి ప్రభుత్వానికి వారు సరైన సూచనలు సలహాలు ఇవ్వకపోవడం వల్ల తప్పిదాలు జరిగినట్లు తెలుస్తోంది. మాఫీకి ముందు అధికారుల కసరత్తు సరిగా జరగలేదని విమర్శలు వస్తున్నాయి. బ్యాంకుల, వ్యవసాయ అధికారుల చుట్టూ రైతులు తిరగలేక విసుగు చెందుతున్నారు. బ్యాంకర్లు తమ వద్ద ఏమీ సమాచారం లేదంటున్నారు. ఏవోలు ఏఈవోలు మేము ఏమీ చేయలేం అని ఒకరిమీద ఒకరు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయంవస్తే తప్ప తమ చేతుల్లో ఏమీ లేదని వ్యవసాయ అధికారులు తేల్చి చెపుతున్నారు. ప్రతిరోజూ రుణమాఫీ అమలు చేస్తామని ప్రభుత్వ ప్రకటనలు వస్తున్నాయి. కానీ అమలు కాలయాపనతో ఆశాజనకంగా లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే బడ్జెట్‌లో రైతులకు ఎక్కువ బడ్జెట్ పెట్టింది నిజం. గత ప్రభుత్వం కంటే విద్య, వ్యవసాయానికి ఎక్కువ కేటా యింపులు చేసినా రుణమాఫీ విధాన నిర్ణయం ఆలస్యం అవ్వడంతో కేటాయింపు విషయం మరుగునపడుతుంది. బ్యాంకు లోన్ ఇచ్చేటప్పుడు ఆధార్ కార్డు తీసుకోలేదని వ్యవసాయ అధికారులు బ్యాంకు వాళ్లను విమర్శిస్తున్నారు. కానీ ఆధార్ కార్డు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తప్ప దేనికి తీసుకోవద్దని సుప్రీంకోర్టు గైడులైన్స్‌లో ఉన్నాయనేవిషయం చాలా మంది అధికారులకు తెలియదు. సిమ్‌కార్డు కొనడానికి కూడా ఆధార్‌ని విచ్చలవిడిగా ఉపయోగించడం దేశ భద్రతకు ముప్పు అని చాలామంది అధికారులకు తెలియదు. కొందరి దగ్గర ఏవోలు అప్లికేషన్లు తీసుకుంటున్నారు. ప్రభు త్వం నుండి విధాన నిర్ణయం వస్తే దాని అమలుపరుస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం ఆలస్యం కావడంతో



రైతుల్లో గందరగోళం నెలకొంది. అందువల్ల ప్రభుత్వంచెప్పే విషయం రైతులకు కనెక్ట్ కావడంలేదు. ప్రతిపక్షాలు చెప్పేదే రైతులకు కనెక్ట్ అవుతుంది. దిక్కుతో చని స్థితిలో రైతులు ఉన్నారు. మొదటి విడత జూన్ 18 6098 కోట్లు రైతుల కోసం ఖాతాల్లో జమ చేశారు. రెండవ దఫాలో లక్షన్నర రుణాల కోసం 60198కోట్లు ఇచ్చారు. 18 లక్షల రైతులకు జమ రెండు విడతల్లో 1224 కోట్లు రైతులకు అందినట్లు తెలుస్తోన్నది. మూడవ విడతల్లో 8000 కోట్లు బ్యాంకులో వేసినా 24 లక్షల లబ్ధిదారులు దాటలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. కానీ గ్రౌండ్లో ఆ పరిస్థితి లేదు. రైతులు నెత్తినోరు మొత్తుకుంటున్నారు. నాన్ పర్‌ఫార్మెన్స్ అకౌంట్స్ 691000 వేలు ఉన్న ట్లు తెలుస్తోంది. ఆధార్లో అక్షర దోషాలు, అకౌంట్స్‌క్లోజ్ చేసుకున్నవి రావడం లేదు. చిన్న చిన్న సమస్యలు చిక్కుముడి పడి రైతులకు ఇబ్బంది కలుగుతుంది. ఎక్కువగా కెనరా బ్యాంకు, ఇండియన్ ఆపరేటివ్ బ్యాంకులవల్ల ఎక్కువ సమస్యలు వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. కోఆపరేటివ్ బ్యాంకుల్లో రైతులకు తెలియకుండానే అధికారులు గోల్‌మాల్ చేసినట్లుతెలుస్తోంది. 80శాతం మంది పావు ఎకరం నుండి ఐదు ఎకరాలలోపు వాళ్లే ఉన్నారు. వాళ్ల సమస్య పరిష్కారమైతే 80 శాతం రైతుల రుణమాఫీ సమస్య పరిష్కారం అయినట్లే. చిన్న, సన్నకారు రైతులు రియల్‌ఎస్టేట్ చేసేది చాలా తక్కువ. వారిని పాత రెవెన్యూ రికార్డు ప్రకారం ప్రభుత్వం వెంటనే తిరిగి వచ్చిన డబ్బులు ఇవ్వడం మొదలుపెడితే రైతుల్లో భరోసా వస్తుంది. రేషన్ కార్డు లేకపోయినా రుణమాఫి అవుతుందని జీవోలో చేర్చారు. కానీ వారికి కూడా కాలేదు. కొందరికి రేషన్ కార్డు ఉన్నా కరోనా టైమ్‌లో గ్రామాలకు వెళ్లడం వల్ల రేషన్ తీసుకోకపోవడంతో వారికి రేషన్ కట్ అయింది వారికి కూడా రుణమాఫి కాలేదు. ప్రతిపక్షాల విమర్శలు వెనుకడుగు వేస్తాయి. ప్రభుత్వం రుణమాఫీ చేయాలనే బలమైన సంకల్పం ఉన్నప్పటికీ మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి చందంగా కన్పిస్తుంది. అధికారుల సమన్వయలోపం, బ్యాంకర్ల తప్పిదాలు ప్రభుత్వానికి శాపంగా మారుతున్నాయి. రుణమాఫీ క్లియర్ అయితే ప్లానడ్‌బడ్జెట్లో వెల్ఫేర్ కార్యక్రమాలకు పెన్షన్స్‌కీ లోటు ఉండకపోవచ్చు. రుణమాఫీకి లిమిటేషను ఐదు ఎకరాలా? పది ఎకరాలా ? భూమి ఎంత ఉన్నా రెండు లక్షలుచేస్తారా అనేది ప్రభుత్వం నిర్ణయించలేదు. ప్రభుత్వం ఈ సాంకేతిక సమస్యలు అధిగమించాలంటే ఈ దఫా రెవెన్యూరికార్డు ప్రకారం భూములు పరిశీలించి రుణమాఫి చేస్తే ప్రతిపక్షాల విమర్శలు అధిగమించవచ్చు. చిన్న సన్నకారు రైతుల రుణమాఫీ సత్వర పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# జన్‌పోషణ్ కేంద్రాలుగా రేషన్ షాపులు!

## ప్రయోగాత్మకంగా నాలుగు రాష్ట్రాల్లో 60 షాపులు ఎంపిక

## పనితీరు ఆధారంగా దేశవ్యాప్తంగా అమలు యోచనలో కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న రేషన్ దుకాణాలను ఇకపై అన్ని ఉత్పత్తుల పంపిణీకేంద్రాలుగా నిర్వహించేందుకు కేంద్ర ఆహార ప్రజాపంపిణీశాఖ కసరత్తులుచేస్తోంది. ఇందుకు సంబంధించి వీటన్నింటినీ ఇకపై జన్‌పోషక్ కేంద్రాలుగా మార్చి గ్రామీణ ప్రాంతాల్లో అన్ని ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5.38 లక్షల వరకూ చౌకధరల దుకాణాలున్నాయి. పైలట్ ప్రాజెక్టుగా ముందు నాలుగు రాష్ట్రాల్లో 60 దుకాణాలను ఎంపికచేసింది. అవి ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్‌లో 15, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 15, రాజస్థాన్‌లోని జైపూర్‌లో 15, తెలంగాణలోని హైదరాబాద్‌లో 15 కేంద్రాలను జన్‌పోషక్ కేంద్రాలుగా మార్చేందుకు నిర్ణయించింది. సబ్సిడీతో కూడిన ఆహార ఉత్పత్తులను ఈ కేంద్రాల ద్వారానే అందించేందుకు నిర్ణఇంచింది. ఆధునీకరించిన షాపులు ఇకపై చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు,డెయిరీ ఉత్పత్తులు, నిత్యావసరాలుకూడా వీటిద్వారానే విక్రయించే పథకాన్ని షురూచేస్తోంది.

ఇదే అమలుకు వస్తే రేషన్ డీలర్లకు కమిషన్ రూపంలో కూడా కొంతమేర వెసులుబాటు కలుగుతుంది. ఇప్పటికే డీలర్లు తమకు కమిషన్‌ను పెంచాలని పదేపదే డిమాండ్‌చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ప్రజాపంపిణీ దుకాణాలు కేవలం ఎనిమిది తొమ్మిదిరోజులు మాత్రమే తెరుచుకుంటున్నాయని, మరికొన్ని అయితే ప్రతి మూడునెలల కోసారి మాత్రమే తెరుస్తున్నారని, మిగిలిన సమయాల్లో ఈ షాపులు మూసివేసి ఉంచుతున్నారని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. పైలట్‌ప్రాజెక్టుగా నాలుగు రాష్ట్రాల్లో ఈపథకాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. అంతేకాకుండా ఇందుకోసం మేరా రేషన్ యాప్‌ను కూడా అప్‌గ్రేడ్ చేసిన వెర్షన్‌ను జోషి ప్రారంభించారు. వీటితోపాటే ఎఫ్‌సిఐతో ఉన్న కాంట్రాక్టు నియమావళి, రేషన్‌షాపులపరంగా ఆహార ఉత్పత్తుల నాణ్యత నియమావళి చేతి పుస్తకాలను కూడా ఆవిష్కరించారు. ఆహారమంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజీవ్‌చోప్రా మాట్లాడుతూ రేషన్ డీలర్లకు సిడ్బిద్వారా సులభరీతిన రుణాలు అందించే ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే వృత్తినైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో డీలర్లకు వ్యవస్థ నిర్వహణల్లో సామర్థ్యం కూడా పెంచుతున్నట్లు తెలిపారు.

నాలుగు రాష్ట్రాల్లో పైలట్ పథకం విజయవంతం అయితే ఈ మొత్తం పథకాన్ని దేశవ్యాప్తంగా నిరంతరాయంగా అమలుచేయాలనిచూస్తున్నట్లు ఆహార మంత్రిత్వశాఖప్రకటించింది. అలాగే అఖిలభారత రేషన్‌షాప్ డీలర్ల సమాఖ్య ఈ కార్యాచరణను స్వాగతించింది. తమకు ఇదొక పెద్ద ఉపశమనం అని గిట్టుబాటు కాక సతమతం అవుతున్న రేషన్ డీలర్లకు ఈ నిర్ణయం ఎంతో మేలుచేస్తుందని వెల్లడించింది. సీనియర్ ఎఫ్‌సిఐ అధికారులు, రాష్ట్ర ఆహారశాఖ కార్యదర్శులు, ప్రపంచ ఆహారపథకం నిపుణులు, ప్రతినిధులు ఈ ప్రారంభ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఈ బీ2బీ ప్లాట్‌ఫామ్ ఉడాన్ వినియోగ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ప్రజాపంపిణీ వ్యవస్థ, ఆహార మంత్రిత్వశాఖ; చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు సిడ్బీలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుని ఎఫ్‌పిఎస్ డీలర్లద్వారా ఆహార ఉత్పత్తుల విక్రయాలకు బీజం వేసినట్లు ప్రకటించింది. జన్‌పోషన్ కేంద్రాలను ఆధునీకరించడం ద్వారా వాటిని విభిన్న రకాల కొత్త ఉత్పత్తులను కూడా విక్రయించే కేంద్రాలుగా మార్చనున్నట్లు తెలిపింది. ప్రతి భారతీయుడికి కూడా నాణ్యతతో కూడిన సేవలు, ఉత్పత్తులు అందించడమే తమ లక్ష్యం అని ఉడాన్ సహ వ్యవస్థాపకుడు సిఇఒ వైభవ్ గుప్తా చెప్పారు.

ప్రస్తుతంప్రారంభించిన 60 కేంద్రాల్లో 3500 ఉత్పత్తులు అందుబాటులోకితెచ్చామని అన్నారు. ఎఫ్‌ఎంసిజి కేటగిరీలోని అన్ని ఉత్పత్తులను జన్‌పోషన్ కేంద్రాల్లో అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.



# ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్లకు భారత్ డీల్!

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ నాలుగురోజుల అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అమెరికాలో నాలుగురోజులుపాటు పర్యటించనున్నారు. శుక్రవారంనుంచి ఈ నాలుగురోజుల పర్యటన కొనసాగుతుంది. రక్షణరంగ భాగస్వామ్యం, పరస్పరసహకారం వంటి అంశాలపై అక్కడి రక్షణ మంత్రి ల్లాయిడ్ ఆస్టిన్, జాతీయ భద్రతా సలహాదారు జాక్ సల్లివాన్‌తదితరులతో చర్చలుజరుపుతారు. ఈచర్చల్లో భాగంగానే 31 ఎంక్యూ-9బి ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు కూడా ప్రణాళికఉంది. స్ట్రైకర్ ఇన్‌ఫ్రాంట్రీ కంబాట్ వాహనాలు, సంయుక్త భాగస్వామ్యంలో ఉత్పత్తి చేసేందుకు అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నారు. జిఇఎఫ్414 ఇంజన్లను భారత్ ఇప్పటికే కొనుగోలుచేస్తోంది. అంతేకాకుండా రాజ్‌నాథ్ చర్చలన్నీ కూడా ప్రత్యేకించి అక్కడి రక్షణమంత్రి ఆస్టిన్‌తోనే ఉంటాయని అజెండా ఖరారుచేసారు. భారత్ అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింతగా పటిష్టం అయ్యేందుకు వీలుగా ఈ పర్యటన జరుగుతుందని రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

భారత్ అమెరికా సంబంధాలు, రక్షణరంగంలో ఒప్పందాలు మరింతపెరుగుతున్న తరుణంలో ఈ పర్యటన మరింతప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అమెరికా రక్షణరంగ పారిశ్రామిక వేత్తలతోకూడా సుదీర్ఘచర్చలుజరుపుతారు. ప్రస్తుతం కొనసాగుతున్న భవిష్యత్తు రక్షణరంగ ఒప్పందాలపై ఈ అజెండా కొనసాగుతుంది. అలాగే భారతసంతతి ప్రజానీకంతోకూడా ముఖాముఖి నిర్వహిస్తారు.



# గగనతలంలో యుద్ధ విమానం నుంచి జారిపడ్డ సామగ్రి..

**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారత వైమానిక దళానికి చెందిన యుద్ధవిమానం గగనతలంలో ఉండగా అనుకోని పరిస్థితి ఎదురైంది. అందులో నుంచి సామగ్రి జారిపడిందని ఐఎఎఫ్ వెల్లడించింది. సాంకేతిక లోపమే ఇందుకు కారణమని తెలిపింది. బుధవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సామగ్రి జారిపడిన ప్రదేశం నిర్మానుష్యంగా ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని పేర్కొంది. దీనిపై ఐఎఎఫ్ విచారణకు ఆదేశించింది. అయితే పడిపోయిన ఆ సామగ్రి ఏంటో మాత్రం వెల్లడించలేదు. ఎయిర్ స్టోర్ పడినప్పుడు పెద్ద శబ్దం వినిపించడంతో ఏం జరిగిందో తెలుసుకునేందుకు దగ్గర్లోని స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఒక వస్తువు ముక్కలు కనిపించినట్లు పోలీసులు తెలిపారు.

# 151మందిఎంపిలు, ఎమ్మెల్యేలపై లైంగికహింస కేసులు


## సంచలనం కలిగించిన ఎడిఆర్ నివేదిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** పార్లమెంటులో సుమారు 151 మందికిపైగా సిట్టింగ్ ఎంపిలు, అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలపై మహిళలపై నేరాల కేసులు నమోదయినట్లు తేలింది. వీరంతా తమతమ ఎన్నికల అఫిడవిట్లలో ఈ అంశాలనుసైతం వెల్లడించారు. వీటిలో పశ్చిమబెంగాల్‌లోనే ఎక్కువ సంఖ్యలో ప్రజాప్రతినిధులు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు కేసుల్లో ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) మొత్తం 4693 అఫిడవిట్లను పరిశీలించింది. వీరంతా సిట్టింగ్ ఎంపిలు, ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. 2019 నుంచి 2024మధ్యకాలంలో జరిగిన ఎన్నికల్లో దాఖలుచేసిన అఫిడవిట్లు ఇందుకు దోహదంచేస్తున్నాయి. సంస్థ మొత్తం 16 మంది ఎంపిలు, 135 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు నమోదయిన కేసుల్లో నిందితులుగా ఉండటం గమనార్హం. బెంగాల్‌లో అయితే 25 మంది సిట్టింగ్ ఎంపిలు, ఎమ్మెల్యేలు ఇలాంటి అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో 21 మందిపైనా, ఒడిశాలో 17 మంది ప్రజాప్రతినిధులపైనా ఈకేసులు నమోద య్యాయి. కోల్‌కత్తా ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించడంతో ఈ వివరాలను ఎడిఆర్ వెలికితీసింది.

అలాగే థాణెలో కూడా ఇద్దరు నాలుగేళ్ల చిన్నారులపై స్కూలు టాయిలెట్ క్లీనర్ అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన కూడా బాద్లాపూర్ మెట్రో స్టేషన్‌లో విధ్వంసానికి దారితీసింది. ఐపిసి సెక్షన్ 376 కింద నమోదయిన కేసులు 16 మంది సిట్టింగ్ ఎంపిలు,ఎమ్మెల్యేలపై ఉన్నాయి. ఈ కేసులప్రకారం నేరం రుజువు అయితే కనీసం పదేళ్లపాటు జైలుశిక్ష పడుతుంది. ఈమొత్తం సంఖ్యలో ఇద్దరు ఎంపిలుంటే 14 మంది ఎమ్మెల్యేలున్నారు. ఒకే బాధితురాలిపై పదేపదే వేధించిన సంఘటనలపైనా కేసులున్నాయి. ఇక రాజకీయ పార్టీలపరంగాచూస్తే భారతీయ జనతాపార్టీకి చెందినప్రజాప్రతినిధులే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.

54 మంది ఎంపిలు ఎమ్మెల్యేలపై ఈ కేసులున్నాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీపరంగా 23 మందిపై ఉంటే తెలుగుదేశం పార్టీపరంగా 17 మంది ప్రజాప్రతినిధులపై ఈకేసులున్నాయని ఎడిఆర్ నివేదిక వెల్లడించింది. ఇక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా ఐదుగురు చొప్పున సిట్టింగ్‌ప్రజాప్రతినిధులపై అత్యాచారం కేసులున్నాయి. ఇటువంటి నాయకులకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వకుండా కఠిన నిబంధనలు అమలుచేయాలని ప్రత్యేకించి మహిళలపై అత్యాచారాలు, ఇతర నేరాలకు పాల్పడిన వారికి టికెట్లు నిరాకరించాలని సిఫారసులుచేసింది. అంతేకాకుండా ఎంపి ఎమ్మెల్యేలపై ఈకేసులు విచారించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కూడా ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేసింది. అలాగే ఓటర్లు కూడా ఇలాంటినేరాలు కేసులు ఉన్న నాయకులకు ఓట్లు వేయకుండాచైతన్యంతో వ్యవహరించాలని కూడావిజ్ఞప్తిచేసింది.



# ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మహిళ బ్రన్యాస్ కన్నుమూత

**వాషింగ్టన్, ఆగస్టు 21:** ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా భావిస్తున్నమరియా బ్రన్యాస్ 117 ఏళ్ల వయసులో కన్నుమూశారు. అమెరికాలో జన్మించిన స్పెయిన్ దేశస్థురాలైన బ్రన్యాస్ తాను కోరుకున్నట్లే ఎలాంటి బాధ లేకుండా నిద్రలోనే మరణించారు. ఆమె కుటుంబసభ్యులు ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. గతేడాది ఫ్రాన్స్‌కు చెందిన లూసిల్ రాండన్ (118) మరణించిన అనంతరం వయోవృద్ధుల అధ్యయన బృందం బ్రన్యాస్‌ను ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా ప్రకటించింది. బ్రన్యాస్ తరువాతి స్థానంలో జపాన్‌కు చెందిన టొమికో ఇతోకా (116) ఉన్నారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో 1907 మార్చి 4న బ్రన్యాస్ మరియా జన్మించారు. 113 ఏళ్ల వయసులో ఆమె కరోనా నుంచి కోలుకున్నారు.

# కమలా హారిస్ కోసం యుఎస్ సిద్ధంగా ఉంది..

## అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా



**వాషింగ్టన్, ఆగస్టు 21:** కమలాహారిస్ కోసం యుఎస్ సిద్ధంగా ఉంది. అధ్యక్ష విధులు నిర్వర్తించడానికి కమల సిద్ధంగా ఉన్నారంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆమెకు మద్దతు పలికారు. ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం వచ్చిందని, ఆమె అమెరికాకు కాబోయే అధ్యక్షురాలని ధీమా వ్యక్తంచేశారు. ఒక అత్యున్నతమైన అధ్యక్షుడిగా జో బైడెన్ చరిత్రలో నిలిచిపోతారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. షికాగోలో జరుగుతున్న డెమోక్రటిక్ పార్టీ జాతీయ సదస్సులో భాగంగా ఒబామా మాట్లాడారు. ఆయన సతీమణి మిషెల్ ఒబామా కూడా హారిస్‌కు మద్దతు పలికారు. ఈ సరికొత్త ఆర్థిక వ్యవస్థలో కోట్లాదిమంది ప్రజల అవసరాలను గుర్తించే లీడర్ కావాలి. కమల అలాంటి ప్రెసిడెంట్‌గా ఉంటారు. ఆమె చేయగలరు. ఈ అధ్యక్ష ఎన్నికల పోరు హోరాహోరీగా ఉండనుంది.

అమెరికాలో గృహతనఖా సంక్షోభం తర్వాత ఇంటి యజమానులకు న్యాయపరమైన పరిష్కారం కోసం అప్పుడు అధికారంలో ఉన్న మా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. చిన్నపిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడేవారికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె మీ సమస్యలపై దృష్టిసారిస్తారు. తనసొంతఓటర్ల గురించి మాత్రమే కాకుండా తననువ్యతిరేకించేవారి సమస్యలను తీర్చుతారు. అలాగే ఉపాధ్యక్ష అభ్యర్థి టిమ్ వాల్జ్ రాజకీయాల్లో ఉండాల్సిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ప్రసంగం డెమొక్రాట్లను ఉత్సాహపరిచింది. కమల, నేను ఒకే విలువలపై మా జీవితాలను నిర్మించుకున్నాం. కమల తల్లి 19 ఏళ్ల వయసులో భారత్ నుంచి అమెరికాకు వచ్చారు. తన బిడ్డకు న్యాయం గురించి నేర్పారు. కూర్చొని ఫిర్యాదు చేయవద్దు. ఏదైనా చేయమని సలహా ఇచ్చారు. ఆ మాటలతోనే హారిస్ ఎంతో కష్టించారు.

ఆమె తన సొంత సమస్యల గురించి కాకుండా ప్రజల ఆందోళనలపై దృష్టిసారిస్తారని చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ విభజన రాజకీయాలను ఒబామా ఖండించారు. అదంతా పాతతరం రాజకీయం అని విమర్శించారు. అమెరికాకు మరో నాలుగేళ్ల గందరగోళం అవసరం లేదన్నారు. ట్రంప్ ప్రజలను భయపెట్టేలా ప్రతిదీ చేశారని మిషెల్ ఒబాబా తీవ్రంగా మండిపడ్డారు. ఆయన స్త్రీద్వేషి అని, జాతి వివక్షను రెచ్చగొట్టేలా అబద్ధాలు వ్యాప్తి చేస్తారని విమర్శించారు.

# రైల్వేట్రాక్ పక్క ఇడి అధికారి మృతదేహం

## అవమాన భారంతో అలోక్‌రంజన్ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు చెందిన అధికారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఢిల్లీలో సాహిబాబాద్‌లోని రైల్వే ట్రాక్ పక్కన ఆయన మృతదేహం లభ్యమైంది. అధికారిపేరు అలోక్‌రంజన్ అని పోలీసులు వెల్లడించారు. అలోక్‌రంజన్‌ది ఘజియాబాద్. డిప్యుటేషన్‌పై ఇడిలో పనిచేస్తున్నారు. అంతకు ముందు ఆయన ఆదాయపు పన్ను విభాగంలో విధులు నిర్వర్తించారు. ఇటీవల ఒక అవినీతి కేసులో సిబిఐ ఆయన్ను రెండుసార్లు విచారించింది. అయితే నేరం చేసినట్లు ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఆయన్ను వదిలేసారు. లంచం తీసుకున్న కేసుల్లో ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్‌సింగ్‌ను సిబిఐ అరెస్టుచేసిన క్రమంలో అలోక్‌పేరు వెలుగులోకి వచ్చింది. రూ.20 లక్షలు లంచం తీసుకుంటుండగా సింగ్‌సిబిఐ చేతికి చిక్కారు. ఈ కేసులోనే అలోక్‌పేరు వినిపించింది. ఎఫ్ఐఆర్‌లోనూ ఆయన పేరుచేర్చారు. ఈక్రమంలోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది.

# బద్లాపూర్ రేపిస్టు ఇక తప్పించుకోలేడు..

## పిపిగా న్యాయవాది ఉజ్వల్ నికమ్!



**ముంబయి, ఆగస్టు 21:** మూడు, నాలుగేళ్ల ఇద్దరు బాలికలపై పాఠశాల టాయిలెట్‌లో ఒక స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన మహారాష్ట్రలో తీవ్ర ప్రజాగ్రహానికి దారితీసింది. ఆందోళనలతో బద్లాపూర్ ప్రాంతం స్తంభించింది. ఈ కేసు విచారణకు ప్రముఖ సీనియర్ న్యాయవాది, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఉజ్వల్ నికమ్‌ను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం నియమించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎన్నో కేసుల్ని వాదించిన అనుభవం ఆయన సొంతం. ఇటీవల లోక్‌సభ ఎన్నికల వేళ ఉజ్వల్ నికమ్ పేరు వినిపించింది. ముంబయి నార్త్ సెంట్రల్ స్థానంలో వరుసగా రెండుసార్లు గెలిచిన సిట్టింగ్ ఎంపి పూనమ్ మహాజన్‌ను ఈ సారి పక్కనపెట్టి ఉజ్వల్‌కు బిజెపి టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు వర్ష ఏక్‌నాథ్ గైక్వాడ్‌పై పోటీపడి, ఓటమి చవిచూశారు. ఇదిలా ఉంటే 1993 ముంబయి సీరియల్ బాంబు పేలుళ్ల, టి సిరీస్ మ్యూజిక్ సంస్థ అధినేత గుల్షన్ కుమార్ హత్య కేసు, 2008 ముంబయి దాడులకేసుల్లో నిందితులను కటకటాల్లోకి పంపడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన ఉజ్వల్ నికమ్ అలుపెరగకుండా శ్రమించారు. ఇదిలా ఉండగా ఇద్దరు బాలికలు మూత్ర విసర్జనకు వెళ్లిన సమయంలో టాయిలెట్‌ను శుభ్రంచేసే వంకతో వారి వద్దకు వెళ్లి స్వీపర్ ఈ నిర్వాకానికి ఒడిగట్టాడు. అంతర్గత అవయవాల వద్ద నొప్పిగా ఉందని ఒకబాలిక తన తల్లిదండ్రులతో చెప్పడంతో విషయం వెలుగులోకివచ్చింది. పాఠశాలకువెళ్లడానికి భయ పడిపోతున్న మరో బాలికను వైద్యుల వద్దకు తీసుకెళ్లినపుడు ఆ చిన్నారిపైనా ఇలాంటి దుశ్చర్య జరిగినట్లు తేలింది. ఈ కేసు నమోదు చేసే విషయంలో తొలుత పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వార్తలు రావడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. అలాగే పాఠశాల యాజమాన్యం కూడా ఈ ఘటన బయటకు రాకుండా చూడాలని ప్రయత్నించిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# షేక్ హసీనాను అప్పగించండి..

## భారత్‌కు బంగ్లా డిమాండ్



**ఢాకా, ఆగస్టు 21:** రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌ను నిప్పుల కుంపటిగా మార్చడంతో ప్రధాని పదవి నుంచి దిగిపోయి ఆ దేశాన్ని వీడారు షేక్‌హసీనా. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెపై బంగ్లాలో హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ న్యూఢిల్లీని డిమాండ్ చేసింది. 'మన పొరుగు దేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడి నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను మీరు న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బిఎన్‌పి పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందలమంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదులు చేశాయి. దీంతో మాజీ ప్రధాని, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు హసీనాపై 31 కేసులు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలపైనే నమోదవడం గమనార్హం. మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు కిడ్నాప్‌కు సంబంధించి మరో కేసు నమోదైంది. ఆమెతో పాటు హసీనా కుమారుడు సాజిద్ వాజెద్ జాయ్, కుమార్తె సైమా వాజెద్, సోదరి షేక్ రెహానాను కూడా ఈ హత్య కేసుల్లో సహ నిందితులుగా పేర్కొన్నట్లు బంగ్లా పోలీసులు వెల్లడించారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది.

# బద్లాపూర్ నిరసనలు రాజకీయ ప్రేరేపితం

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, ఆగస్టు 21:** బద్లాపూర్‌లోని పాఠశాలలో మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులపై టాయిలెట్‌లో ఓ స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. నిందితుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు బద్లాపూర్ రైల్వేస్టేషన్‌లలో పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ ఆందోళనలు రాజకీయ ప్రేరేపితమైనవని విమర్శించారు. పాఠశాలలో జరిగిన ఘటనను ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి. నిరసనలో పాల్గొన్నవారు స్థానికులు కాదు. రాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ వారి డిమాండ్లు అంగీకరించారు. నిరసనలో కొందరు ప్రభుత్వం చేపట్టిన లడ్కీ బహిన్ యోజన ప్లకార్డులు పట్టుకున్నారు అని తెలిపారు. ఇక బద్లాపుర్ రైల్వేస్టేషన్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని సెంట్రల్ రైల్వే జిఆర్పీ డిసిపి మనోజ్ పాటిల్ పేర్కొన్నారు. రైళ్ల రాకపోకలు సాధారణంగా కొనసాగుతున్నాయన్నారు. వదంతులు వ్యాపించకుండా కొన్ని రోజులు ఇంటర్నెట్ సేవలు నిలిపివేశామన్నారు. రైల్వే స్టేషన్‌లో పోలీసు బలగాలను మోహరించామని వెల్లడించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో జరిగిన ఘటనపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. శాంతి భద్రతలు కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే, శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రేతో సహా పలువురు ప్రతిపక్ష నాయకులు విమర్శించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవీస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# కత్తెర కోసం 36 విమాన సర్వీసులు రద్దు

## న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో అధికారుల తనిఖీలు



**టోక్యో, ఆగస్టు 21:** వాతావరణం అనుకూలించక పోవడం లేదా భద్రతాపరమైన అంశాలపై విమానసర్వీసులు రద్దుకావడం లేదా జాప్యం కావడంచూస్తాం. కానీ జపాన్‌లోని అత్యంత రద్దీగా ఉండే న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో ఇటీవల వందల సంఖ్యలో విమానసర్వీసులకు ఆటంకం ఏర్పడింది. ఒక కత్తెర కనిపించకపోవడమే ఈ జాప్యానికి కారణమని తెలుసుకుని ప్యాసింజర్లు అవాక్కయ్యారు. హక్కైడో ద్వీపంలోని న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో గత శనివారం రిటైల్ స్టోర్‌నుంచి ఒక కత్తెర కనిపించకుండా పోయింది. విమానాశ్రయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ముమ్మరంగా తనిఖీలుచేసారు. ఎయిర్‌పోర్టుకువచ్చే ప్రయాణికుల భద్రతా తనిఖీలను ఆపి మరీ దాదాపు రెండు గంటలపాటు దానికోసం క్షుణ్ణంగా వెతికారు. దీని కారణంగా 36 విమానసర్వీసులను రద్దుచేయాల్సి వచ్చింది. మరో 201 విమానసర్వీసులు ఆలస్యమయ్యాయి. దీనిపై అధికారులు విచిత్రమైన వివరణ ఇచ్చారు. ఎవరైనా ఉగ్రవాది కత్తెరను దొంగిలించి దాన్ని ఆయుధంగాచేసుకునే ప్రమాదం ఉంది. అందుకే ఈ సోదాలుచేసామని అధికారులు చెప్పారు. మరో ట్విస్ట్ ఏంటంటే కనిపించకుండాపోయిన ఆ కత్తెర అదే దుకాణంలో దొరికింది. ఆస్టోర్‌లో మేనేజ్‌మెంట్ వ్యవస్థ సరైనదిగా లేకపోవడంతో ఈసంఘటన జరిగిందని విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. ఈఘటనపై దర్యాప్తు చేయాలని జపాన్ రవాణా మంత్రిత్వశాఖ ఎయిర్‌పోర్టు అధికారులను ఆదేశించింది.

వార్త, హైదరాబాద్, గురువారం 22, ఆగస్టు 2024

## తెలంగాణ ఉద్యమంలో టిడిఎఫ్‌ది కీలక పాత్ర: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు21:** తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టిడిఎఫ్) కీలక పాత్ర పోషించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టిడిఎఫ్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల లోగోను ఒక ప్రైవేటు హోటల్‌లో బుధవారం సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలోనే కాదు తెలంగాణకు అవసరమైన ప్రతీసారి అన్ని రంగాల్లో అండగా టిడిఎఫ్ నిలుస్తుందన్నారు. వ్యవసాయంలో ఆధునిక మెలకువలను మన రైతాంగానికి చేరవేయడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం హెల్త్ క్యాంపులు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రొగ్రాంలు, న్యాయ సేవలు, రూరల్ డెవలప్‌మెంట్, మహిళా సాధికారత, విద్య, వైద్య తదితర రంగాల్లో తెలంగాణ సమగ్ర వికాసానికి కృషి చేస్తుందని కొనియాడారు. నూతన ప్రభుత్వానికి అన్ని విషయాల్లో తోడ్పాటు అందిస్తామని, టిడిఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా సన్నాహాలు మొదలు పెట్టామని టిడిఎఫ్ నాయకులు తెలిపారు.

లోగో ఆవిష్క రించిన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ టి.రామ్మోహన్‌రెడ్డి, టిడిఎఫ్ యుఎస్‌ఏ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మణికొండ, ఎలెక్ట్ ప్రెసిడెంట్ భరత్ నరవెట్లా, ప్రతినిధులు శ్రీని గిలిపల్లి, శ్రవంత్ పోరెడ్డి, శ్రీనాథ్ ముస్కుల, మహేంద్ర గూడూర్, కీర్తి గున్న, టిడిఎఫ్ ఫౌండర్ ప్రెసిడెంట్ డిపిరెడ్డి, టిడిఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్టా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య



బుధవారం జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్) ఆగస్టు 21 ప్రభాత వార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న 'భారత్ బంద్'లో భాగంగా బుధవారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఆర్టికల్ 341కు, రాజ్యాంగ వ్యతిరేకమని చెప్పారు. దేశంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. రిజర్వేషన్‌లకు బచావో సంఘర్షణ సమితి, బహుజన సమాజ్‌వాది పార్టీ, లోక్ జనశక్తి, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, ఆర్‌పిఐ అధినేత, కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే, చంద్రశేఖర్ అజాద్, ఉత్తరభారతదేశంలోని మాదిగలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని ఆయన తెలిపారు. ఎపి హైకోర్టు, పంజాబ్ హైకోర్టు, ఐదుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం వర్గీకరణ చెల్లదని తీర్పునిచ్చాయని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇటీవల సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పుఇవ్వడం కరెక్ట్ కాదన్నారు. సుప్రీంకోర్టు క్రిమిలేయర్ అమలు చేయాలని ప్రకటిస్తే కేంద్ర ప్రభుత్వం కోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద వైఖరికి నిదర్శనమన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను, క్రిమిలేయ రన్‌ను ఉపసంహరించుకోవాలని జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణంకిషన్, గోపాజీ రమేష్‌బాబు, మన్నె శ్రీధర్‌రావు, బూర్గుల వెంకటేశ్వర్లు, భాను ప్రకాష్, రాజేష్, బండి ఆనంద్‌రావు, కళ్యా ణ్‌బైండ్ల, శ్రీని వాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు. ఇదిలాఉండగా వారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుమీద రాస్తా రోకో చేయడానికి ప్రయత్నించగా పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు.

## మేధావుల ముసుగులో బయటపడుతున్న బిఆర్ఎస్ నాయకులు

### తెలంగాణతల్లి విగ్రహం సెక్రటేరియట్‌లో పెడతాం

### గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** మేధావులు ముసుగులో బిఆర్ఎస్ నాయకులు బయట పడుతున్నారని గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఒరిజనల్ తెలంగాణ తల్లి విగ్రహం పెడితే క్రెడిట్ కాంగ్రెస్‌కు పోతుందని కెటిఆర్ చిల్లర ఎత్తుగడ వేస్తుండు లోఫర్ నా కొడుకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు అని బెల్లయ్య నాయక్ నిందించారు. రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతాం ఎవరు అడ్డుకుంటారో చూస్తాం అని ఆయన అన్నారు. దేశపతి శ్రీనివాస్ జోకుడు బ్యాచ్‌మేధావి ఆయన కెసిఆర్ అడ్వైజర్‌గా ఉండి ఎందుకు తెలంగాణ తల్లివిగ్రహం ఇన్నిరోజులు పెట్టించలేదని బెల్లయ్య ప్రశ్నించారు. అల్లం నారాయణ టిఆర్ఎస్ పేపర్ ఎడిటర్ ఆయన ఎక్కడ మేధావి అని బెల్యానాయక్ నిలదీశారు. మోడీ, బిజెపి ప్రసన్నం చేసుకోవడానికి కెటిఆర్ ఎత్తుగడ వేస్తున్నారని ఆయన ఆరోపించారు. మేధావులు అని చెప్పుకొంటూ సంతకాలు పెట్టినవాళ్ళు కెసిఆర్ అవినీతిలో భాగస్వా ములే అని ఆయన తెలిపారు. కవిత పోలికలతో ఉన్న విగ్రహం కాకుండా ఒరిజినల్ తెలంగాణ తల్లి విగ్రహం సెక్రటేరియట్‌లో పెడుతామని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా చిల్లర రాజకీయాలను ఖండించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతాం దమ్ముధైర్యం ఉంటే ఆపండి అని బెల్యానాయక్ సవాల్ విసిరారు.



నిందితుడిని అదుపులోకి తీసుకున్న త్రీ టౌన్ పోలీసులు

## చిన్నారిపై అత్యాచారం: నిందితుడి అరెస్టు

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ మైత్రి వనంలో అభం శుభం తెలియని చిన్నారి(3)ఆరుబయట ఆడుకుంటుండగా అపహరించి ఓ దుర్మార్గుడు అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ కథనం ప్రకారం ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర జిల్లా రసూల్‌పుర గ్రామానికి చెందిన అజయ్(30) పెయింటర్‌గా పని చేస్తు న్నట్లు తెలిపారు. నేపాల్‌కు చెందిన ఒక వ్యక్తి తన భార్య, మనవరాలితో మైత్రి వనంలోని అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19న మధ్యాహ్నం అదే అపార్టుమెంట్‌లో పెయింటింగ్ పని చేస్తున్న అజయ్ అనే వ్యక్తి మనుమరాలిని ఆడిస్తానని చెప్పి తన రూంలోకి తీసుకుపోయి అత్యాచారం చేయగా పాప ఏడుస్తుండడంతో వాచ్‌మెన్ వెళ్లి చూసి మనవరాలిని ఎత్తుకొని వెంటనే తమకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. పొన్నాల బ్రిడ్జివద్ద నిలబడి ఉండగా నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాప ఆరోగ్య పరిస్థితి నిల కడగా ఉందని ఆయన లేదన్నారు.

## శవానికి కుల బహిష్కరణ

### అంత్యక్రియలకు వెళ్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని హుకుం?

**దుబ్బాక(భూంపల్లి-అక్బర్‌పేట), ఆగస్టు 22, ప్రభాతవార్త :** శవానికి కుల బహిష్కరణ చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా భూంపల్లి-అక్బర్‌పేట మండలం బొప్పాపూర్‌లో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుడు చనిపోయిన బాధలో ఉన్న కుటుంబానికి ఏమైందనే పలకరింపుకి దూరమైంది. బండమీది సాయిలుకు 5ఎకరాల భూమి ఉండగా అందులో 3 గుంటల భూమి విషయంలో నెల రోజుల క్రితం గొడవ జరిగి కులపెద్దల వరకు వెళ్లి గొడవ జరగడంతో సాయిలు కుటుంబాన్ని కుల బహి ష్కరణ చేశారు. ఈక్రమంలో అనారోగ్యానికి గురైన సాయిలు ఈనెల 20న మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సాయిలు శవాన్ని సైతం చూడడానికి కులస్తులు రాకపోవడంతో పాటు అంత్యక్రియల్లో ఎవరూ పాల్గొన వద్దని, పాల్గొన్న వారికి రూ.5 వేల జరిమానా విధిస్తామని కులస్తులు తీర్మానం చేసి హుకుం జారీ చేసినట్లు తెలిపారు. దీంతో కులస్తులేవరూ రాకపోవడంతో సాయిలు కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

కాగా పోలీసుల జో క్యంతో కులస్తులు అంత్యక్రియల్లో పాల్గొన్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. అంత్యక్రియల్లో పాల్గొంటే రూ.5వేల జరిమానా విధిస్తామ్న మాటల్లో నిజంలేదని గ్రామస్తులు తెలిపారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

### ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అధికారులు వారధిగా పని చేయాలి

### 6 గ్యారంటీల అమలులో అలసత్వం వహించొద్దు

### 2నెలలకు ఓ మారు సమీక్ష

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



బుధవారం సంగారెడ్డిలో ఇందిరా మహిళా శక్తిని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** అధికారులు ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన అవసరం అధికారులపై ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని, క్యాంటీన్‌ను రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన చెక్కులను మంత్రులు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్, ఇరిగేషన్, ఎక్సైజ్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖలకు సుపీరియల్ పవర్స్ ఇచ్చిందన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలు లేకుండా ప్రభుత్వదాయానికి గండిపడకుండా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. 6 గ్యారంటీలు, విద్యా, వైద్యం, సీజనల్ వ్యాధులు, త్రాగునీరు, రుణమాఫీ, నూతన ఉణాల పంపిణీ, చేనేత కార్మికుల సమస్యలు, గృహజ్యోతి పథకం, ఆర్టీసి, విద్యా శాఖ, మున్సిపల్, ఎక్సైజ్, పంచాయితీరాజ్, మిషన్ భగీరథ, దేవాదాయ శాఖ వనమహోత్సవం , నిమ్జ్ భూసేకరణాలపై సమీక్ష నిర్వహించారు. అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణలకు గురికాకుండా సర్వేలు నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో టిజిఐడిసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపిలు రఘునందన్‌రావు, సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, సంజీవరెడ్డి, డిసిసిబి అధ్యక్షులు చిట్టి దేవేందర్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఐపిఎస్ హోదా అందుకున్న ఆరుగురు ఎస్‌పిలతో డిజిపి జితేందర్

## డిజిపిని కలిసిన ఐపిఎస్ హోదా అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్వీసుల నుంచి పోలీసు శాఖకు ఎంపికై ఎస్‌పి స్థాయికి చేరి నాన్‌కేడర్ హోదాలో వున్న కె.నరసింహ, బి.రాంరెడ్డి, ఎ. భాస్కర్, చైతన్య కుమార్, సిహెచ్ శ్రీధర్, శిల్పవల్లి అనే అధికారులకు సర్కారు ఇటీవలే ఐపిఎస్ హోదా ఇవ్వడం తెలిసిందే. ఈ అధికారులు బుధవారం డిజిపి జితేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. డిజిపి కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా డిజిపి జితేందర్ ఐపిఎస్ హోదా అం దుకున్న ఆరుగురు అధికారులను అభినందించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పోలీసుశాఖకు పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

## అవినీతి కప్పిపుచ్చుకునేందుకే విగ్రహాల రాజకీయాలు

### మహిళా కార్పొరేషన్ చైర్మన్ బి.శోభారాణి




**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అడ్డగోలుగా అవినీతి చేసి ఆ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి విగ్రహాల రాజకీయాలు చేస్తున్నారని మహిళా కార్పోరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ వేసే ఎంగిలి బొక్కలకు మేధావులు ఆశపడవద్దన్నారు. రాష్ట్రంలో ఎక్కడ వెతికినా కెసిఆర్, కెటిఆర్ అవినీతి బయట పడుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ పెట్టాలో తెలియదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి హుందాతనం తీసుకుని వచ్చి మరింత గౌరవం ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నాడన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం ఎక్కడ పెట్టాలో మాకు తెలుసునన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్‌గాంధీ విగ్రహం మాత్రమే అక్కడ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అన్నారు. ముడు పులు తీసుకునే కొంతమంది మేధావులు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు.

## పర్యావరణ బాధ్యత మనందరిది

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. వినాయక చవితి పండగను పురస్కరించుకుని పర్యావరణంపై అవగాహన కల్పించుకునేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్‌ను, టిఎస్‌పిసిబి చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆవిష్కరించారు. అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, టిఎస్‌పిసిబి మెంబర్ కార్యదర్శి రవి, చీఫ్ ఇంజనీర్ రఘులు పాల్గొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణానికి ప్రమాదం ఉందని, వీటి స్థానంలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని సిఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా ఎనిమిది అంగుళాల మట్టి గణపతిలను జిహెచ్ఎంసి పరిధిలో లక్ష దానితోపాటు 32 జిల్లాలకు 64 వేలు అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు టిఎస్‌పిసిబి నిర్వహించడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్లను ప్రదర్శన, ఆటోట్రాలీల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన మీడియాలో ప్రచార కార్యక్రమాలను చేపట్టేందుకు టిఎస్‌పిసిబి సిద్ధమవుతుంది.



బుధవారం మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిక్షణపై పాఠశాలలో, కళాశాలలో క్విజ్ కార్యక్ర మాలు నిర్వహించడం, చేతి వృత్తుల వారికి మట్టి విగ్రహాల తయారీ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో ఆటోల వెనుక పోస్టర్ల ప్రదర్శన, బస్టాండ్‌లలో హోర్డింగ్‌లు నగర ప్రధాన కూడలిల వద్ద మట్టి గణపతులపై పెద్ద ఎత్తున షార్ట్ ఫిలిం, ఆడియో క్లిప్‌ల ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మట్టి గణేష్‌ల ద్వారా పర్యావరణ పరిరక్షణపై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పోలీసులు ప్రజలతో గౌరవంగా మెలగాలి

### పోలీసు అకాడెమీలో ప్రొబేషనరీ ఎస్ఐలతో భేటీ సందర్భంగా డిజిపి జితేందర్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోలీసులు ప్రజలతో మంచి సంబంధాలు కలిగి వుండడంతో పాటు వారితో గౌరవంగా మెలగాలని డిజిపి జితేందర్ అన్నారు. పోలీసు స్టేషన్లకు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. నగర శివార్లలోని హిమాయత్‌సాగర్‌లో గల రాజ్‌బహదూర్ వెంకట రామిరెడ్డి రాష్ట్ర పోలీసు అకాడమిలో బుధవారం శిక్షణలో వున్న ప్రొబేషనరీ ఎస్ఐలతో డిజిపి భేటీ అయ్యారు. మొత్తం 547 మంది ప్రొబేషనరీ ఎస్ఐలను ఈ సందర్భంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లా డుతూ పోలీసు ఉద్యోగం అంటే సమాజంలో ఒక ఉన్నత స్థానంలో వుంచుతుందని తెలిపారు. ఎస్ఐలుగా ఎంపికై కఠిన శిక్షణ తీసుకుంటున్న వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ సమయంలో అనేక అంశాలను నేర్పు తారని వీటిని యువ ఎస్ఐలు తమ ఉద్యోగంలో చివరి వరకు మరువకుండా ఆచరణలో అమలు చేయాలని డిజిపి కోరారు. యువ ఎస్ఐలు తమ శిక్షణ పూర్త య్యాక విధుల్లో చేరిన తరువాత ప్రజలకు అకుంటిత భావంతో సేవ చేయాలని, ఎక్కడా ఎవరిపట్ల వివక్ష చూపరాదని ఆయన కోరారు. ప్రజలతో గౌరవంగా వుంటూ బాధ్యతలను నిర్వర్తించాలని, తద్వారా పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని, ఎక్కడా చెడ్డపేరు రాకుండా చూడాలని శిక్షణలో వున్న ఎస్ఐలకు డిజిపి ఉద్బోధించా రు. అకాడమి డిజి అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ 547 ప్రొబేషనరీ ఎస్ఐ లకు అనేక అంశాలలో శిక్షణ కొనసాగుతోందని తెలిపారు. యువ ఎస్ఐలు భవిష్యత్తులో పోలీ సు శాఖలో ఉత్తమ అధికారులుగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.



కాగా శిక్షణలో వున్న ప్రొబేషనరీ ఎస్ఐలలో కొందరు డిజి జితేం దర్‌తో మాట్లా డారు. తమకు లభిస్తున్న శిక్షణ అత్యుత్తమంగా వుందని వారు తెలిపారు. భవిష్యత్తులో తాము పోలీసు శాఖలో రాణించేందుకు ఇది దోహద పడుతుందని వారు చెప్పారు. అంతకు ముందు డిజిపి జితేందర్‌కు పోలీసు అకాడమిలో గౌరవ పూర్వక స్వాగతం లభించింది. అకాడమి డిజి అభిలాష్ బిస్త్‌తో పాటు జాయింట్ డైర క్టర్ మురళీధర్. డిప్యూటీ డైరక్టర్లు వెంకటేశ్వర్లు, నర్మద, సునీతా మోహన్ సహా ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచంలో మొదటి జర్నలిస్టు మాదిగే

### తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం

### మాదిగలకు 12శాతం వాటా ఇవ్వాల్సిందే: పిడమర్తి రవి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 21 ప్రభాతవార్త :** రాజులకాలం నుండి నేటివరకూ మాదిగలే డప్పులు భుజాన వేసుకుని మొదటగా సమాచారం అందిస్తున్నారని, ప్రపంచంలోనే మొదటి జర్నలిస్టు మాదిగేనని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు సంఘం రాష్ట్రాధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ అధ్యక్షతన బుధ వారం రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్ర ప్రథమ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రీతం మాదిగలంతా ఐకమత్యంతో లేకపోవడం జాతి దురదృష్టమని, ఇప్పటికైనా జాతిమొత్తం ఏకంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతా కలిసి పోరాడితే మనల్ని ఆపేవారే లేరనే విషయాన్ని ప్రతీఒక్కరూ గమనించి ప్రవర్తించాలని సూచించారు. రాష్ట్రంలో అక్కడక్కడా మాదిగ జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, వాటిని చూస్తూ ఊరుకోబోమని సభాముఖంగా హెచ్చరిస్తూ జర్నలిస్టులకు భరోసా కల్పించారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, మాదిగ జెఏసీ రాష్ట్ర ఛైర్మన్ పిడమర్తి రవి మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు సంఘం రాష్ట్రాధ్యక్షుడు బూర్గుల నాగేందర్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ మహాసభలో రఘుపతి, జి.కృష్ణకర్, సైదులు, సుంచు లింగయ్య, టి.రాజేందర్, హుస్సేన్, ప్రేమ్‌కుమార్, సుక్క అశోక్, కరుణాకర్, నాగేష్, నాగయ్య, కుమ్మరి ముఖేష్, ఒగ్గుసోమయ్య, సదానందం, రాములు, సుమన్, జయరాజు, ప్రవీణ్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహాసభలో అభివాదం చేస్తున్న మాదిగ నాయకులు ప్రీతం, పిడమర్తిరవి, నాగేందర్, సుంచులింగయ్య, రఘుపతి తదితరులు

## ప్రతిపక్ష ఉనికిని చాటుకోవడానికే బీఆర్ఎస్ నిరసనలు: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ నాయకులు ప్రతిపక్ష ఉనికిని చాటుకోవడానికే రైతు రుణమాఫీపై నిరసనలు తెలుపుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరసనలు రైతు ధర్నాలు కాదనీ, రాజకీయ కార్యకర్తల ధర్నాలని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మంత్రి పొన్నం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రైతులను బీఆర్ఎస్ వంచించాలని చూస్తున్నదని విమర్శించారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేశామనీ, మార్టిగేజ్ చేసుకున్న వారికి, 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న వారికి, 2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి మాత్రమే రుణమాఫీ జరగలేదని స్పష్టం చేశారు. క్రాప్ లోన్ తీసుకున్న ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ జరిగిందనీ, ఎవరికైనా రుణమాఫీ కాని వారు ఉంటే రైతు వేదికల వద్ద, మండల వ్యవ సాయ అధికారులవద్ద ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. రైతులుఎవరూ అధైర్య పడవద్దనీ, బీఆర్ఎస్ నేతలు ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల మానసిక స్థితిని అర్థం చేసుకుని రైతులు ఏ ఒక్కరూ ధర్నాలో పాల్గొన వద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయశాఖ కేంద్ర కార్యాలయంలోని బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు. పోతురాజుల విన్యాసాలను ఆసక్తిగా తిలకించిన మంత్రి సురేఖతో స్థానిక కాంగ్రెస్ నేతలు, పలువురు అధికారులు సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు.



# రూ.2లక్షలపైన రైతులకు రుణమాఫీ

**వచ్చే కేబినెట్‌లో ప్రతిపాదన**
**ఇప్పటికే 41.78లక్షల అకౌంట్లకు**
**రూ.31వేల కోట్లు జమ**
**మీడియాతో వ్యవసాయశాఖ**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2లక్షల పైబలుకు రుణాలు కలిగి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసామని దీనికి సంబంధించిన ప్రక్రియ వచ్చే క్యాబినెట్‌లో ప్రతిపాదించి అమలు పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు దశల్లో రేవంత్ రెడ్డి సర్కార్ రుణమాఫీ చేయడం జరిగిందని 41లక్షల అకౌంట్లకు 5,782 బ్రాంచీల ద్వారా రూ.31వేల కోట్లు జమచేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన రైతులు అర్హులై ఉండి రుణమాఫీ కానీ ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని రైతులెవరు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కొందరు రైతులకు రుణమాఫీ కాకపోవడానికి ఆధార్ నెంబర్ తప్పుగా ఎంటర్ చేయడం, అకౌంట్ నెంబర్‌కు లింకు లేకపోవడం పేరులో తప్పులు ఉండటం, తెల్లరేషన్‌కార్డు ఒకే కుటుంబంలో ఉండటం వంటి కారణాలతో అకౌంట్ ఎర్రర్‌గాని లేదా నో డేటా అని గాని చూపిస్తున్నాయని అటువంటి రైతులందరూ తక్షణమే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను, బ్యాంకులను సంప్రదించి సరిచేసుకోవాలని వారందరికి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. పిసిసి అద్యక్షునిగా ఆనాడు ఉన్న రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ సభలో ప్రజలకిచ్చిన రుణమాఫీ రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు మొదటి పంట కాలంలోనే 2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం గొప్ప విషయం అని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులను మోసం చేయడమే కాక రాజకీయ లబ్ది కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. నేడు అధికారం కోల్పోయిన వారు ఏదైనా మాట్లాడతారని కానీ అధికారంలో ఉన్న వారు ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి రుణమాఫీ కోసం సంప్రదిస్తే అటువంటి వారందరీ కూడా రుణవిముక్తి చేయడం జరుగుతుందని ఇందులో అందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పుడు మాటలు వినాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు.



బుధవారం ఎస్ ఎన్సియా కంపెనీలో పేలిన రియాక్టర్

# పేలిన రియాక్టర్

**అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదం**
**16 మంది మృతి.. 50 మందికి గాయాలు**
**పది మంది పరిస్థితి విషమం**

**అనకాపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. ఎస్ ఎన్సియా కంపెనీలో భోజనం సమయంలో రియాక్టర్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో 16మంది మృతి చెందగా సుమారు 50మంది వరకూ గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. భోజనం సమ యంలో రియాక్టర్ పేలడం వలన ప్రమాద తీవ్రత తగ్గిందని లేకుంటే మరింత మంది మృత్యువాత పడేవారమని కార్మికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను అచ్యుతాపురంలోని పవన్ సాయి ఆసుపత్రిలో 13మంది మెడ్ రైజ్ ఆసుపత్రిలో 14మంది చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి 11మందిని తరలించారు. మరో పదిమందిని అనకాపల్లిలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఫోన్‌లో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అక్కడ పరిస్థితులను పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు కాగా మృతుల బంధువులు క్షతగాత్రుల బంధువులు సాయంత్రం కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు.

# ధరణిపేరుతో చెరువులు మాయం

**'మళ్లీ అధికారంలోకి వస్తాం'**
**పదం కెటిఆర్ నోట్లోంచి**
**వింటుంటే నవ్వొస్తున్నది**
**ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫీ**
**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** ధరణిపేరుతో చెరువులను మాయం చేశారు అధికారం అడ్డం పెట్టుకొని కెటిఆర్ జన్వాడలో 25ఎకరాలలో ఫామ్‌హౌజ్ నిర్మించారని ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ "మళ్ళీ అధికారంలోకి వస్తాం" పదం కెటిఆర్ నోట్లోంచి వింటుంటే నవ్వొస్తుందని ఎకసెక్కాలు చేశారు. ఇంతెందుకు రేపటి ధర్నాకు పట్టుమని వెయ్యిమంది కూడా రారని అయన జోస్యంచెప్పారు. కెటిఆర్‌ను తీసుకొని వెళ్ళి హస్పిటల్‌లో చూపించమని వాళ్ళ కుటుంబసభ్యులకు కొమటిరెడ్డి సలహా ఇచ్చారు. సిరిసిల్లలో ఆరువేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు అయినా అనుకున్న మెజార్టీ రాలేదు. రాష్ట్రంలోచాలా చోట్ల డిపాజిట్లు కూడా కోల్పోయారు ఆ పార్టీ నాయకులు అని అన్నారు. జివోనెంబర్ 111 ద్వారా మొత్తం ఎఫ్‌టిఎల్‌లో అక్రమ కట్టడాలు చేద్దామను కున్నారని దుయ్యబట్టారు. హైడ్రా పనితీరు బాగుంది. నిబంధనలకు వ్యతిరేకంగా ఉండే భవనాలను కూల్చుతోంది. జన్వాడలో కెటిఆర్ ఫామ్ హౌజ్‌సైతం కూల్చివేస్తారు. అందులో ఏలాంటి అనుమానంలేదు. అక్రమంగా జన్వాడలో కెటిఆర్ ఫాం హౌజ్ కట్టినారు. రేవంత్‌రెడ్డికి ఫామ్‌హౌజ్‌ఉందా ఎక్కడ చూపించు అని ఆయన సవాల్ విసిరారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం అవుతందని కెటిఆర్‌ను చూస్తే జాలివేస్తున్నదని ఆయన అన్నారు. బిఆర్ఎస్‌ను బిజెపి అని పిలవాలని కొమటిరెడ్డి సూచించారు. బురదజల్లి పబ్బం గడుపుకోవాలని బిఆర్ఎస్ యత్నం చేస్తుందని అన్నారు.

## రేవంత్‌కు ఫామ్‌హౌజా ఎక్కడ చూపించు

**బిఆర్ఎస్ త్వరలో బిజెపిలో విలీనం**

**ఫైనాన్స్‌స్థాయి సంఘం ఎన్‌హెచ్ 65కి ఆమోదం**

రాబోయే రెండేళ్ళలలో అద్భుతమైన రాష్ట్ర, జాతీయ రహదారులను నిర్మిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌కు రాజకీయాలకన్నా ప్రజల జీవితాలను బాగు చేయడమే ప్రధానమని ఆయన తెలిపారు. హైదరాబాద్ విజయవాడ ఎన్‌హెచ్ 65 రోడ్డు పనులకు ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ ఆమోదం పొందిందని ఆయన తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్ దక్షిణభాగం భూసేకరణ ప్రారంభించామని తెలిపారు. సెప్టెంబర్ 15లోగా ఉత్తభాగం భూసేకరణ పూర్తిచేస్తామని వివరించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను స్వయంగా అధికారులతో కలిసి పరిశీలించాను సదరు కాంట్రాక్టర్‌తో ఫోర్ క్లోజ్ చేసి కొత్తగా పనులు ప్రారంభించబోతున్నామని తెలిపారు.

## రుణ మాఫీకై కొనసాగుతున్న రైతుల ఆందోళనలు

**ధర్నాలు, రాస్తారోకోలు బ్యాంకుల ముట్టడి**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తమ పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు చోట్ల బ్యాంకుల వద్ద బారులు దీరి మాకెందుకు రుణ మాఫీ కాలేదంటూ ముట్టడిస్తున్నారు. తాజాగా సిద్దిపేట్ జిల్లా తోటపల్లిలో రైతులు ఇండియన్ బ్యాంకు సిబ్బందిని బయటకు పంపి బ్యాంకును మూసివేశారు. తమ పరిధిఓ 1,300 మంది రైతులు ఉంటే కేవలం 400 మందికి మాత్రమే రుణ మాఫీ అయిందని మండిపడ్డారు. నాలుగు రోజుల పాటు ఆందోళన కొనసాగగా, లీడ్ బ్యాంక్ మేనేజరు రైతులను సముదాయించి కలెక్టరు దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. అలాగే మెదక్ మండల పరిధిలో రైతులు అత్యధికంగా ఎస్‌బిఐ, ఏడీబీ బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు. అయితే వారిలో ఎక్కువ మందికి రుణాలు మాఫీ కాకపోవడంతో ఆందోళన చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సంగం మండలంలోను, మహబూబాబాద్ జిల్లా బయ్యారం, నర్సింహులపేట, జనగామ కలెక్టరేట్ ఎదుట ధర్నాలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా కధలాపూర్ మండల కేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించారు. భూషణరావుపేట్‌కు చెందిన ఒక రైతు పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న ఎస్ఐ పురుగు మందు డబ్బాను లాక్కున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మహారాష్ట్ర బ్యాంకు ఎదుట రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని 44వ నంబరు జాతీయ రహదారిపై బిజెపి శ్రేణులు రాస్తారోకో చేశారు.

## రాఖీ ఆపరేషన్స్, మెరుగైన పనితీరుపై క్షేత్రస్థాయి అధికారులతో టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సమావేశం

**100 శాతం ఓఆర్ సాధించిన డిపోలకు విసి ఎండి సజ్జన్నార్ అభినందనలు**



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రాఖీ ఆపరేషన్స్, మెరుగైన పనితీరుపై క్షేత్రస్థాయి అధికారులతో టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేకంగా సమావేశమైంది. బుధవారం హైదరాబాద్ బస్ భవన్ నుంచి వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండి విసి సజ్జన్నార్ పాల్గొన్నారు. రాఖీ పండుగ ఆపరేషన్స్‌లో సిబ్బంది పనితీరు, అనుభవాలతో పాటు భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా ప్రతీ ఒక్కరూ అద్భుతంగా పనిచేశారని ప్రశంసించారు. ఈ నెల 18,19,20 తేదీల్లో రికార్డు స్థాయిలో 1.74 కోట్ల మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేశారని తెలిపారు. వరుసగా మూడు రోజులు 100 శాతానికి పైగా ఆక్యుపెన్సీ రేషియో నమోదైందనీ, గతంలో ఎన్నడూ లేని విధంగా రాఖీ పౌర్ణమి ఒక్క రోజే 63 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారని గుర్తు చేశారు. మూడు రోజుల్లో 1.07 కోట్ల కి.మీ.ల మేర ఆర్టీసీ బస్సులు తిరిగాయనీ, గత ఏడాది రాఖీ పౌర్ణమికి 21 డిపోలు 100 శాతం ఓఆర్ సాధించగా, ఈసారి 97 డిపోలు ఆ మైలు రాయిని సాధించాయని చెప్పారు. అత్యధిక ఓఆర్ సాధించిన మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, కరీంనగర్ ఆర్ఎంలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, గజ్వేల్, హుజూరాబాద్, దుబ్బాక, కల్వకుర్తి, ముషీరాబాద్, దేవరకొండ, తొర్రూర్, నార్కట్‌పల్లి, షాద్‌నగర్ డిపోలు అత్యధిక ఓఆర్‌ను నమోదు చేశాయనీ, ఈ సందర్భంగా వారికి సజ్జన్నార్ అభినందనలు తెలిపారు.

## భారత్ పోలండ్ దౌత్యబంధం మరింత పటిష్టం

**పోలండ్ తొలిపర్యటనలో ప్రధాని మోడీ**



**వార్సా, ఆగస్టు 21:** భారత్‌పోలండ్‌లమధ్య 70 ఏళ్లుగా కొనసాగుతున్న దౌత్యబంధం రెండుదేశాలమధ్య పటిష్టమైన స్నేహబంధానికి చిహ్నమని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ప్రధానిగా మొరార్జీ దేశాయి ఒక్కరే 45 ఏళ్ల క్రితం పోలండ్‌ను సందర్శించారు. మళ్లీప్రధాని హోదాలో నరేంద్రమోడీ తొలిపర్యటన చేసారు. వార్సా విమానాశ్రయంలో ప్రధానిమోడీకి సాదర స్వాగతం లభించింది. గౌరవ వందనం అనంతరం ఆయన దేశ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ డుడాను కలిసి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరంప్రధాని డొనాల్డ్ టస్క్‌తోను భేటీ అయ్యారు. అక్కడే రెండు చోట్ల ఉన్న నవానగర్ స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు. రెండోప్రపంచ యుద్ధంలో ఆరువేల మంది పోలండ్ మహిళలు, చిన్నారులు భారత్‌లోని జామ్‌నగర్; కోల్హాపూర్‌లలో ఆశ్రయం పొందారు. అందుకు గుర్తుగా నిర్మించిన స్మృతివనాలవద్ద మోడీ నివాళి అర్పించారు. అలాగే పోలండ్‌లో నివసిస్తున్న సుమారు 25 వేలమందికిపైగా ఉన్న ప్రవాసభారతీయులను కూడా కలిసారు. తదనంతరం పోలండ్ బిజినెస్ లీడర్లు, ప్రముఖ భారతీయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహిస్తారు. ప్రధానిమోడీ పోలండ్‌ప్రధానిని నాలుగు పర్యాయాలు కలిసారు. యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ ఛైర్మన్‌గా డుడా ఉన్న తరుణంలోఎ ఆయన్ను కలిసి చర్చలుజరిపారు. అంతేకాకుండా ఉక్రెయిన్‌రష్యా యుద్ధంలో ఉక్రెయిన్‌లో నివసిస్తున్న భారతీయులకు వీసా సడలింపులుఇచ్చి పోలండ్‌లోఆశ్రయం కల్పించడంపై ప్రధాని డుడాకు ధన్యవాదలు తెలిపారు. పోలండ్ మీదుగా 2022లో నాలుగువేలమందికిపైగా భారతీయ విద్యార్థులను తరలించారు. మధ్యయూరోప్‌లో భారత్‌కు పోలండ్ అత్యంత కీలకమైన ఆర్థికభాగస్వామి అని ప్రధానిమోడీ అన్నారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం మరింతపెరగాలని, భారత్‌లోపెట్టుబడులతో పరిశ్రమల స్థాపనకుముందుకురావాలని, పెట్టుబడులతో వచ్చిన పారిశ్రామికవేత్తలకు భారత్‌లో అపారమైన అవకాశాలున్నాయని మోడీ అన్నారు. పోలండ్‌లోభారత్ మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడులుపెట్టింది. రెండుదేశాలమధ్య ఆరు బిలియన్ డాలర్లవరకూ ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు చేయాల్సిన లక్ష్యంతోనే ప్రధానిమోడీ పోలండ్ పర్యటనకు వెళ్లారు. అనంతరం 23వ తేదీ పోలండ్‌నుంచే ప్రత్యేక రైలులో ఉక్రెయిన్‌కువెళతారు. అదే రైలులో ఉక్రెయిన్‌లో విధ్వంస ప్రాంతాలన్నింటినీ పరిశీలించి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో చర్చలు జరుపుతారు.

## జగన్ విదేశ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు: కోర్టును కోరిన సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు21:** బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ పిటీషన్‌పై సిబిఐ కోర్టులో విచారణ జరిగింది. అక్రమాస్తుల కేసులో ఆయన ప్రధాన నిందితుడు. ఆయన విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును సిబిఐ కోరింది. జగన్ పిటీషన్‌పై వాదనలు ముగిశాయి. కోర్టు తన నిర్ణయాన్ని ఈనెల 27కు వాయిదా వేసింది. యుకేలో చదువుతున్న కుమార్తె వద్దకు సెప్టెంబర్ మొదటి వారంలో వెళ్లడానికి అనుమతించాలని పిటీషన్‌లో జగన్ కోరారు. ఈ పిటీషన్‌ను పరిశీలించిన సిబిఐ కోర్టు ప్రదాన న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం సిబిఐ వివరణ కోరుతూ విచారణను బుధవారానికి వాయిదా వేశారు. దీంతో సిబిఐ బుధవారం వాదనలు వినిపిస్తూ జగన్ బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును కోరింది.

## ట్రై కమిషనరేట్ల పరిధుల్లో పెరుగుతున్న సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు

**యేడాదిన్నరలో లక్షా 15,229 కేసులు... వారాంతాల్లో మరింత ఎక్కువ**
**డ్రంకన్ డ్రైవ్ తరహాలో సెల్‌ఫోన్ డ్రైవ్ చేట్టేందుకు పోలీసు శాఖ సమాయాత్తం**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు పెరగడానికి సెల్‌ఫోన్ డ్రైవింగ్ కూడా ఒక కార ణమనేది తెలిసిందే. వీటిపై వాహనదారుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పోలీసు శాఖ చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా ఫలితాలు ఇవ్వడంలేదు. ఇత ర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషన రేట్ల పరిధుల్లో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కే సులు ఎక్కువగా వుండడం పోలీసు శాఖను కలవర సరుస్తోంది. వారంతరాల్లో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు ఎక్కువగా వుంటుండగా ఇదే సమయంలో ప్రమాదాలు కూడా ఎక్కువగానే వుంటున్నాయని పోలీసు గణాం కాలు చెబుతున్నాయి. 2023 జనవరి నుంచి 2024 జూన్ వరకు అంటే ఏడాదిన్న ర వ్యవధిలో ట్రై కమిషనరేట్లలో లక్షా 15 వేల 229 సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి తీవ్రతను ఊ హించుకోవచ్చు. సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై ఉక్కు పాదం మోపేందుకు డ్రంకన్ డ్రైవ్ తరహాలో సెల్‌ఫోన్ డ్రైవ్ చేబట్టేందుకు పోలీసు శాఖ సమాయాత్తమవుతోంది. సెల్‌ఫోన్ మాట్లాడుతూ పోలీసులకు చిక్కితే వెయ్యి రూపాయల జరిమానా విధిస్తున్నారు. దీంతో పాటు రెండు పాయింట్ల జరిమానా విధిస్తు న్నారు. ఈ జరిమానా పాయింట్లు 12కు చేరితే డ్రైవర్ లైసెన్స్ రద్దు చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో అంటే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో 2023 జనవరి నుంచి 2024 జూన్ వరకు సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు లక్షా 15 వేల 229 నమోదయ్యాయి. ఇందులో హైదరాబాద్‌లో 89,056, సైబరాబా ద్‌లో 16,400, రాచకొండలో 9773 కేసు లు న్నాయి. పోలీసుల పరిశీలనలో తేలిన విషయం ఏమిటంటే రోడ్లపై వచ్చే వాహనాలలో 15 శాతం మంది సెల్‌ఫోన్లు వాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. హ్యాండ్ ఫ్రీ మోడ్ పరికరాలు ఉపయోగించే వారు 70 శాతం మంది, కాల్ వచ్చినపుడు వాహనాన్ని పక్కకు ఆపి మాట్లాడే వారు పది శాతం వరకు వుంటారని అంచనా. సాధా రణ రోజులతో పోలిస్తే వారంతరాల్లో సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదాలు ఎక్కువగా వుంటున్నాయి.

**డ్రంకన్ డ్రైవ్ తరహాలో సెల్‌ఫోన్ డ్రైవ్ చేట్టేందుకు పోలీసు శాఖ సమాయాత్తం:** ఇదిలావుండగా సెల్‌ఫోన్ డ్రైవింగ్‌ను నిరోధించేందుకు పోలీసు శాఖ డ్రంకన్ డ్రైవ్ తరహాలో సెల్‌ఫోన్ డ్రైవ్ చేట్టేందుకు సమాయత్తమవుతోంది. గతంలో దీనిపై ప్ర తిపాదనలు వచ్చినా చివరి నిమిషంలో ఆగిపోయింది. మధ్యలో కొన్నిసార్లు డ్రంకన్ సెల్‌ఫోన్ డ్రైవ్‌ను నివారించేందుకు స్పెషల్ డ్రైవ్ చేబట్టారు. ఈసారి కచ్చితమైన ఫ లితాల కోసం డ్రంకన్ డ్రైవ్ తరహాలో దాడులు చేబట్టేందుకు పోలీసు శాఖ రెడీ అవుతోంది.

## రూ.235 కోట్లతో నిర్మించే నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీకి స్పీకర్ ప్రసాద్‌కుమార్ భూమి పూజ


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు21:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ.235 కోట్లతో నిర్మించే నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బుధవారం భూమి పూజ చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ప్రసాద్ తర్వాత జరిగిన భూమి పూజలో పాల్గొన్నారు. తర్వాత అనంతగిరి గుట్టలోని తాత్కాలిక భవనాలలో జరుగుతున్న మెడికల్ కాలేజీ తరగతి గదులను విద్యార్థుల వసతి సౌకర్యాలను స్పీకర్ పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ మంజుల రమేశ్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,ఉన్నతాధికారులు ,ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు,మెడికల్ కాలేజీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీ-సేఫ్ యాప్‌ను ప్రమోట్ చేసిన తమిళ హీరో మాధవన్‌కి కృతజ్ఞతలు చెప్పిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు21:** ప్రముఖ తమిళ నటుడు మాధవన్‌కి ట్విట్టర్‌లో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క థాంక్స్ చెప్పారు. అమ్మాయిలు,మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం లాంచ్ చేసిన టీ-సేఫ్ యాప్‌ను ప్రమోట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంతో ఆయనకు సీతక్క కృతజ్ఞతలు చెప్పారు. మహిళల ప్రయాణ సమయంలో పని ప్రాంతాల్లో వారి భద్రత కోసం ఆ యాప్ పనిచేస్తోంది. అపాయంలో ఉన్న మహిళలను గుర్తించి వెంటనే పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకునేలా ఆ యాప్ పనిచేస్తోంది. స్మార్ట్ ఫోన్‌లో కాకుండా, సాధారణ ఫోన్ల ద్వారా కూడా టీ-సేఫ్ పని చేస్తోంది. మహిళలకు ఎంతో ఉపయోగకరమైన యాప్ అని అన్నారు. కోల్‌కత్తా మహిళా డాక్టర్ హత్య నేపథ్యంలో టీ-సేఫ్ దేశ వ్యాప్తంగా మరోసారి చర్చలోకి వచ్చింది. టీ-సేఫ్ యాప్‌ను తమ రాష్ట్రంలో ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయి. ఇతర రాష్ట్రాలకు టీ-సేఫ్ యాప్ ఆదర్శంగా మారటం,ప్రముఖ హీరో మాధవన్ తన ట్విట్టర్ అకౌంట్‌లో టీ-సేఫ్ వీడియోను అప్లోడ్ చేసి ప్రమోట్ చేయడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. అమ్మాయిలు మహిళలు ఆ యాప్‌ను వినియోగించాలని సూచించారు. మరింతగా ఈ యాప్‌ను వినియోగంలోకి తెచ్చేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## ఆర్జీకార్ మాజీ ప్రిన్సిపాల్‌కూ పాలిగ్రాఫ్ పరీక్ష

**నిందితుడు సంజయ్‌కార్ లైడిటెక్టర్ టెస్ట్ వాయిదా**
**న్యాయవాదులు ఎవ్వరూ రాకపోవడమే ఇందుకు కారణం**
**అవినీతిలో ఘనాపాటి ఆర్జీకార్ ప్రిన్సిపాల్**
**నాబిడ్డ కలలన్నీ ఒక్కరాత్రిలోనే చెదిరిపోయాయి: మృతురాలి తండ్రి ఘోష**



**కోల్‌కత్తా, ఆగస్టు 21:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సిబిఐ దర్యాప్తు ముమ్మరంచేసింది. ఈ కేసులో ఇప్పటికే నిందితుడు సంజయ్‌రాయ్‌కు పాలిగ్రాఫ్ లైడిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు కోల్‌కత్తా హైకోర్టు అనుమతిచ్చింది. ఇపుడు తాజాగా ఆర్జీకార్ వైద్యకళాశాల మాజీప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు కూడా నిజనిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సిబిఐ నిర్ణయించింది. కోల్‌కత్తాలో కల ఆర్జీకార్‌మెడికల్ కాలేజిలో ఆగస్టు 9న వైద్యవిద్యార్థినిపై హత్యాచారం జరిగిన సంగతి తెలిసిందే. రెండురోజుల తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌ఘోష్ రాజీనామా చేసారు. ఈ కేసులో ఆయనకకూడా నాలుగు రోజులపాటు విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే సిబిఐ ఆయన్ను అనేకసార్లుప్రశ్నించింది. సందీప్ పొంతనలేని సమాధానాలు చెపుతుండటంతో రౌండ్, రౌండ్‌కు తన జవాబులను మార్చి చెప్పినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు. ఆయన చెప్పిన సమాధానాల్లో వ్యత్యాసాలున్నాయి. అందువల్ల ఆయనకు పాలిగ్రాఫ్ పరీక్షను నిర్వహించే అవకాశాలపై మేం ఆలోచనచేస్తున్నట్లు సిబిఐ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. కాగా నిందితుడు సంజయ్‌కు న్యాయవాది లేకపోవడంతో పాలిగ్రాఫ్ టెస్టు వాయిదాపడింది.

**అవినీతిలో ఘనాపాటి ఆర్జీకార్ ప్రిన్సిపాల్**
ఇదిలా ఉంటే ఆర్జీకార్ ఆసుపత్రికళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ అవినీతిలో ఘనాపాటి అని మాజీ ఉద్యోగి దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులుచేసాడు. అనాథ శవాలను కూడా సందీప్ ఘోష్ విక్రయించేవాడని, వాడిపాడేసిన సిరంజులు ఇతర సామగ్రిని కూడా రీసైక్లింగ్‌చేసి సొమ్ముచేసుకునేవాడని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ముర్షిదాబాద్ మెడికల్‌కళాశాల ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ అక్తర్ ఆలీ గతంలోనే ఈఫిర్యాదులుచేసారు. సిట్ ఇటీవలే అక్తర్‌ను విచారణకు పిలిచింది. ఆఫిర్యాదులతోనే ఘోష్‌పై ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. ఆసుపత్రి ఆస్తులను అనుమతి లేకఉండానే లీజుకు ఇచ్చేవాడని కోట్ల రూపాయల కొటేషన్లలో 20శాతం కమిషన్లు గుంజేవాడని తేలింది. ఇక సందీప్‌ఘోష్ తరచూ భార్యపై అమానవీయంగా దాడిచేసేవాడని ఆమె సిజేరియన్‌చేయించుకుని బిడ్డకు జన్మనిచ్చిన 14 రోజుల తర్వాత ఘోష్ తీవ్రంగా ఆమెపై దాడి చేసినట్లు ఇరుగుపొరుగువారు చెప్పారు.

**కలలన్నీ ఒక్కరాత్రిలో చెదిరపోయాయి: మృతురాలి తండ్రి:** మాది ఎంతో నిరుపేద కుటుంబమని డాక్టర్ అయ్యేందుకు తన కుమార్తె ఎంతోశ్రమించిందన్నారు. వైద్యవృత్తిలో ఎంతోమందికి సాయం చేయవచ్చని తనతో చెప్పేదని, కానీ ఇపుడేం జరిగిందో చూడండి కలలన్నీ ఒక్కరాత్రిలోనే చెదిరిపోయాయి. ఆమె చిరునవ్వునున ఇకనేనెప్పటికీ వినలేనని, మేం ఇపుడు చేయగలిగేది ఆమెకు న్యాయం జరిగేలా చూడటమేనని వైద్యవిద్యార్థిని తండ్రి వాపోయాడు.

# విద్యుత్ ఉత్పత్తికి రూ.33 లక్షల కోట్లు

**3.78 మిలియన్ల విద్యుత్ అవసరం**
**జాతీయ విద్యుత్ ప్రణాళికకు రూపకల్పన**
**సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రతిపాదన**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి 2032 నాటికి భారత దేశంలోని విద్యుత్ ఉత్పత్తి రంగానికి 33 లక్షల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అంచనా. ఇదే సమయంలో 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ) తాజాగా 2022-32 కాలానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఎన్ఇపి)ను రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈ ప్రణాళికలో స్పష్టం చేసింది. 2022-27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819 మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులోపునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, థర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్టు ద్వారా 25,580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. ఇదే సమయంలో 115.48 వేల మంది సాంకేతిక సిబ్బంది, 35.49 వేల మంది నాన్ టెక్నికల్ సిబ్బందతో కలిపి మొత్తం దాదాపు 151 వేల మంది మానవ శక్తి అవసరం అని అంచనా వేయబడింది. జాతీయ విద్యుత్ ప్రకణాళిక ప్రకారం 2027-32 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పునరుత్పాదక (259,722 మెగావాట్లు), థర్మల్ 25,480 మెగావాట్లు, అణు (6,600 మెగావాట్లు), జల (9,732 మెగావాట్లు)తో సహా 291,802 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి అవసరం ఉంటుందని అంచనా వేయబడింది. అలాగే చిన్న జల, గాలి (అన్‌షోర్), ఆఫ్‌షోర్, బయోగ్యాస్, పంపు నిల్వ ప్లాంటు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని సూచించింది. వీటన్నింటికీ గాను 33,60,594 కోట్ల రూపాయల చొప్పున నిధులు అవసరం అవుతాయని వెల్లడించింది. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక, నాన్ టెక్నికల్ సిబ్బంది నియామకంతో పాటు, వారికి శిక్షణ కీలకమని జాతీయ విద్యుత్ ప్రణాళికల సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ స్పష్టం చేసింది. కాగా దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూ వస్తోంది.

## పాలన గాలికొదిలేసి రాజకీయాలు

**విష జ్వరాలతో రాష్ట్రం వణుకుతున్నా పట్టించుకోరా? : మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు21:** పరిపాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయాలు చేయడం,ప్రతిపక్ష నాయకుల మీద బురద జల్లడానికే ప్రాధాన్యమిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డెంగ్యూ,మలేరియా,గన్యా వంటి విష జ్వరాలతో రాష్ట్రం వణుకుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం శోచనీయమని అన్నారు. 'డెంగ్యూ జ్వరాల బారినపడి 24 గంటల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు' అని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల వసూళ్లకే 'హైడ్రా'మా: బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు21:** కవిత బెయిల్ కోసం వాదించడం వల్లే కెసిఆర్ సూచన మేరకు అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ రాజ్యసభకు పంపుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పది మంది కెసిఆర్‌ను కలిసిన మాట వాస్తవం అని, కాంగ్రెస్,బిఆర్ఎస్ కలిసి నిర్ణయించిన వ్యక్తి ఉమ్మడి రాజ్యసభ అభ్యర్థిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ విలీనం కావడం తథ్యమని, బిజెపిని బద్నాం చేయడానికి కాంగ్రెస్,బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు పార్టీలు కుటుంబ పార్టీలేనని, రెండు పార్టీలు అవినీతి పార్టీలని, బిజెపిపై తప్పుడు ప్రచారం చేసే హక్కు వాటికి లేదన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేక దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విగ్రహాల చర్చ అనవ సరం, సచివాలయం ముందు వాజ్‌పేయి విగ్రహం పెట్టాలని మాకు ఉందన్నారు.

# 'సరిపోదా శనివారం' ప్రెస్ మీట్

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ సరిపోదా శనివారం. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో ఎస్‌కె సూర్య పవర్ ఫుల్ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్- అడ్వెంచర్ ఇప్పటికే ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యలో మూవీ యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ప్రెస్‌మీట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుదూ, అందరికీ నమస్కారం. మనం మధ్యలో ఒక ప్రామిస్, ఒక బాండ్ ఉంది. ఈ బాండ్‌ని ఇంకా ఇంకా బలపరిచే సినిమా సరిపోదా శనివారం అవుతుంది అన్నారు. ఈ సారి సినిమా హాళ్లు కాన్సర్ట్‌లా ఉంటుంది అన్నారు. ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత దానయ్య బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమా తెలుగు స్టేట్స్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌లో పార్ట్ చేసినందుకు థాంక్స్ దానయ్య అన్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, గ్యాంగ్ లీడర్ తర్వాత నానికి జోడిగా ఈ సినిమాతో రావడం ఆనందంగా ఉంది. డివివి ప్రొడక్షన్‌లో ఈ సినిమాతో పాటు ఓజీతో మళ్లీ వస్తున్నాను. ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ప్రొడ్యూసర్ డివివి దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం ఆగస్టు 29న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేయబోతున్నాం. సినిమా చూశాను. చాలా బాగా వచ్చింది. ఈ సినిమా ఇంతబాగా రావడానికి నాని మొదటి నుంచి చివరి వరకూ చాలా బాగా చేశారు. డైరెక్టర్ కూడా అద్భుతమైన కథ రాశారు. గొప్పగా తీశారు అన్నారు.



# 'తెలుసు కదా' షూటింగ్‌లో శ్రీనిధి శెట్టి

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ న్యూ మూవీ తెలుసు కదా రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారు. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లావిష్‌గా నిర్మిస్తున్న ఈ సినిమా మొదటి షెడ్యూల్‌లో సిద్ధూ జొన్నలగడ్డ, రాశి ఖన్నాలపై టాకీతో పాటు సాంగ్‌ని షూట్ చేశారు. తాజాగా కొత్త షెడ్యూల్ స్టార్ట్ అయ్యింది. ఈ కొత్త షెడ్యూల్‌లో హీరోయిన్ శ్రీనిధి శెట్టి జాయిన్ అయ్యింది. ఈ షెడ్యూల్‌లో చాలా కీలకమైన సన్నివేశాలని షూట్ చేస్తున్నారు. నిర్మాత టివి విశ్వప్రసాద్ ఈ సినిమాని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం అందించగా, జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీని హ్యాండిల్ చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. బిజీ ప్రొడక్షన్ డిజైనర్లలో ఒకరైన అవినాష్ కొల్లా ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. శ్రీతల్ శర్మ కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. నటీనటులు: సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్ష. రచన, దర్శకత్వం: నీరజ కోన, నిర్మాత: టిజి విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: థమన్ ఎస్, డివోపి: జ్ఞాన శేఖర్ బాబా, ఎడిటర్: నవీన్ నూలి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, కాస్ట్యూమ్ డిజైనర్: శీతల్ శర్మ.





కాజల్ అగర్వాల్ నయా లుక్

# దీపావళికి 'లక్కీ భాస్కర్'

వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ మహనటి, సీతారామం వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు లక్కీ భాస్కర్ అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. దుల్కర్ సల్మాన్ అభిమానులు మాత్రమే కాకుండా సినీ ప్రేమికులు కూడా లక్కీ భాస్కర్ విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దానికి తోడు ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'శ్రీమతి గారు' గీతం, టైటిల్ ట్రాక్‌తో పాటు, టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో ప్రేక్షకులలో సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. ఇక ఈ చిత్రాన్ని మొదట సెప్టెంబర్ 7వ తేదీన విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే ఇప్పుడు దీపావళి పండుగ కానుకగా విడుదల చేయాలని నిర్ణయించారు. దీపావళి సందర్భంగా ఈ చిత్రం అక్టోబర్ 31న థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. లక్కీ భాస్కర్ కోసం ఇంతలా ఎదురుచూస్తున్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు చెబుతూనే, నిర్మాణాంతర కార్యక్రమాలు పూర్తి చేయడానికి అదనపు సమయంపడుతుందని, అందుకే విడుదల తేదీ మారిందని నిర్మాణ సంస్థ వివరించింది. వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించడం కోసం, డబ్బింగ్ సహా అన్ని సాంకేతిక విభాగాల విషయంలో ఎక్కడా రాజీపడకుండా పనిచేస్తున్నట్లు తెలిపింది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని ప్రతి భాషలో మాతృభాష అనుభూతిని అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. చిత్ర విడుదలను వాయిదా వేయడం కష్టమైనప్పటికీ, ఈ నిర్ణయం సినిమాకు మేలుచేస్తుందని నిర్మాతలు భావిస్తున్నారు. లక్కీ భాస్కర్ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు బంగ్లాన్ ఈ చిత్రం కోసం 80ల నాటి ముంబైని పునర్నిర్మించారు. ఈ చిత్రంలో ఆయన అద్భుత పనికి అవార్డులు అందుతాయని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. ఛాయాగ్రహకుడు నిమిష్ రవి కెమెరా పనితనం దర్శకుని ఊహకు ప్రాణం పోసింది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.





# 'ఉరుకు పటేల' లిరికల్ పాట రిలీజ్

వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం ఉరుకు పటేల. గెట్ ఉరికిఫైడ్ సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, పట్నం పిల్లా అనే సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఉరుకు పటేల సినిమా నుంచి ఓరి మాయలోడా అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.

ప్రముఖ హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా సాంగ్ విడుదలైంది. హీరో ప్రేమలో పడిన హీరోయిన్ తన మనసులోని ప్రేమను తెలియచేసే సందర్భంలో వచ్చే పాట ఇది. ప్రవీణ్ లక్కరాజు సంగీత



సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రంలో ఓరి మాయలోడా..పాటను స్ఫూర్తి జితేందర్ పాడగా, శ్రీనివాస మౌళి రాశారు. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# 'ఆయ్' ఫన్ ఫెస్టివల్‌లో నాగ చైతన్య

మ్యాడ్ ఫేమ్ నార్నే నితిన్, నయన్ సారిక హీరో హీరో యిన్లుగా రూపొందిన చిత్రం 'ఆయ్'. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం ఆగస్టు 15న రిలీజైంది. తొలి ఆట నుంచే ఈ ఫన్ ఎంటర్‌టైనర్ ఆయ్ ప్రేక్షకాదరణతో పాజిటివ్ టాక్ తెచ్చుకుని థియేటర్స్‌లో సందడి చేస్తోంది. సినీ ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీలు కూడా ఆయ్ సినిమాను చూసి అద్భుతమంటూ చిత్ర యూనిట్‌ను అభినందిస్తున్నారు. ఇప్పటికే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్‌టిఆర్ చిత్ర యూనిట్‌ను ప్రత్యేకంగా కలిసి విషెష్ అందించారు. ఇప్పుడు ఆయ్ ఫన్ ఫెస్టివల్‌లో మరో క్రేజీ టీమ్ కూడా



జాయిన్ అయ్యింది. అదే 'తండేల్' టీమ్. యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, వెర్సటైల్ యాక్ట్రెస్ సాయి పల్లవి ఈ సినిమాను ప్రత్యేకంగా వీక్షించి చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగ చైతన్య, సాయి పల్లవి, నిర్మాత బన్నీ వాస్, దర్శకుడు అంజి కె.మణిపుత్ర, అంకిత్ కొయ్య, రాజ్ కుమార్ కసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలి ఆట నుంచి మంచి మౌత్ టాక్‌తో వరుసగా షోలు, స్క్రీన్లు పెరుగుతూ వస్తున్నాయి. ఈ సినిమా చూసి ఓ చక్కని సినిమాను చూశామనే ఫీలింగ్‌తో జనాలు బయటకు వస్తున్నారు. ప్రేక్షకుల నుంచి వస్తున్న ఈ ఆధారణపై చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. మొదటి రోజు అరవై లక్షల గ్రాస్ వస్తే, నాలుగో రోజుకు 2.2 కోట్ల గ్రాస్ వచ్చింది. తొలిరోజుతో పోలిస్తే మూడు వందల రెట్లు ఎక్కువగా వసూళ్లు వచ్చాయి. ఇలా రోజు రోజుకి సినిమా కలెక్షన్స్ పెరుగుతుందంటే సినిమాకు ఉన్న ఆదరణేంటో అర్థం చేసుకోవచ్చు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా గోదావరి బ్యాక్ డ్రాప్‌లో ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఆయ్ చిత్రం రూపొందింది. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు.

# 'ఉత్సవం' మెలోడీ సాంగ్

దిలీప్ ప్రకాష్, రెజీనాకసాండ్రా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఉత్సవం నుంచి మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ అనూప్ రూబెన్స్ ఈ పాటని బ్యూటీ ఫుల్ సిగ్నేచర్ మెలోడీగా కంపోజ్ చేశారు. ట్యూన్ విన్న వెంటనే కనెక్ట్ అయ్యేలా ఉంది. సాంగ్ టైటిల్‌కి తగ్గట్టే మ్యారేజ్ వైబ్‌తో ఆర్కెస్ట్రా రైజేషన్ అద్భుతంగా ఉంది. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. అర్మాన్ మాలిక్ తన వోకల్స్‌తో మెస్మరైజ్ చేశాడు. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా ఉంది. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి.శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్. సెప్టెంబర్ 13న ఈ సినిమా విడుదల కానుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపి, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.



# ఆగస్టు 23న 'రేవు' విడుదల

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్‌పై నిర్మాత డా.మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మించారు. నిర్మాణ సూపర్ విజన్‌గా జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరి నాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 23న రిలీజ్ కానుంది. రేవు ప్రెస్‌మీట్‌లో నిర్మాత మురళి గింజుపల్లి మాట్లా డుతూ, పిలువగానే ఈ ఈవెంట్‌కు వచ్చిన పాత్రికేయ కుటుంబానికి ధన్యవాదాలు. ఇప్పటికే ట్రైలర్, మూడు అద్భుతమైన పాటలు వచ్చాయి. ఇంకో పాట కూడా ఉంది. అది త్వరలోనే వస్తుంది. సినిమా రిలీజయ్యాక ఆ పాట చూసి మరింత ఎగ్జైట్ ఫీల్ అవుతారు అని అన్నారు. హరినాథ్ పులి..థ్యాంక్స్ టు తెలుగు మీడియా. ప్రతి ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని ఎలివేట్ చేస్తున్నందుకు ధన్యవాదాలు. సాంగ్స్, ట్రైలర్స్‌లో ఎంత ప్రామిసింగ్ కంటెంట్ ఉందో సినిమాలో కూడా అంతే ప్రామిసింగ్ కంటెంట్ ఉంది. రేవు సినిమా ఆగస్టు 23న



రిలీజ్‌కానుంది. థియేటర్లో ఈసినిమాని చూడండన్నారు. సీనియర్ జర్నలిస్ట్‌ప్రభు మాట్లాడుతూ, నాపాత్రికేయ కుటుంబానికి స్వాగతం. రేవు సినిమాని ఆగస్టు 23న తీసుకు రాబోతున్నాం. ఎప్పుడో సంవత్సరం క్రితం నేను ఒక అయిదు నిమిషాల ట్రైలర్ చూశాక ప్రేక్షకులకు నచ్చుతుంది. ఈ సినిమా అనే కాన్ఫిడెన్స్ ఏర్పడింది. ఆ తర్వాత రాంబాబు సినిమా చూసారు. మేమిద్దరం కలిసి మిత్రులు, ఎన్ఆర్ఐ, నిర్మాత మురళికి ఈ సినిమా చూపిస్తే వెంటనే ఈ సినిమాని నేనుచేస్తాను, రిలీజ్ చేస్తాను అని చెప్పారు. అంతకు ముందు డైరెక్టర్ హరినాథ్ పులి, మిగిలిన టీమ్ అంతా కలిసి డబ్బులు పోగేసుకొని ఈ సినిమాని ఒకదశకు తీసుకువచ్చాక మేము ఈ సినిమాలోకి వచ్చామన్నారు. సీనియర్‌జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ, ఇక్కడున్న వాళ్లంతా నా పాత్రికేయ మిత్రులే. హరినాథ్ పులి చేసిన ఈ రేవు సినిమా, అతని టేకింగ్ చూసాక రాంబాబుతో మాట్లాడి మా ఫ్రెండ్స్ అయిన మురళి గింజుపల్లి, నవీన్ పారుపల్లి లకు చెప్పి ఈ సినిమాను ఈ స్టేజి వరకు తీసుకొచ్చాము. 23న సినిమా రిలీజ్ అయ్యాక అందరితో పర్సనల్‌గా మాట్లాడతాను అని తెలిపారు.

# 'ఇండియన్ ఐడల్ సీజన్ 3'లో నవీన్ పోలిశెట్టి

ది కింగ్ అఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ హీరో నవీన్ పోలిశెట్టి ఈజ్ బ్యాక్. గాయం నుంచి కోలుకున్న తర్వాత నవీన్ పోలిశెట్టి ఆహాలో అలరించారు. ఈ వారం తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3, 21, 22వ ఎపిసోడ్‌లలో మరోసారి తన ఎనర్జిటిక్ ప్రజెన్స్ అదరగొట్టారు. షోలో నాన్‌స్టాఫ్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని క్రియేట్ చేశారు. ట్యాలెంట్ పవర్ హౌస్ అయిన నవీన్ పోలిశెట్టి క్రేజీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎపిసోడ్ ఈ వారం రాబోతోంది. తన ఎనర్జీ, డ్యాన్స్, కామెడీ టైమింగ్‌తో కంటెస్టెంట్స్, జడ్జలని మెస్మరైజ్ చేశారు. నవీన్ పడిన రెండు పాటలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఈ ఎపిసోడ్స్‌లో చాలా హైలెట్స్ ఉన్నాయి. నవీన్ గాయం నుంచి కోలుకున్న తన జర్నీని చెప్పిన తీరు చాలా స్ఫూర్తిని ఇచ్చింది. ఆ కష్టమైన క్షణాలని కూడా చాలా హ్యూమర్స్‌గా చెప్పడం అలరించింది.



కష్టాన్ని కూడా ఎంత తేలిగ్గా దాటొచ్చో నవీన్ చెప్పిన తీరు గిలిగింతలు పెడుతూనే హార్ట్ టచ్చింగ్‌గా అనిపించింది. ఇక ఈ ఎపిసోడ్‌లో నవీన్ పేల్చిన కామెడీ పంచులకు ఆడియన్స్ ఫిదా అయిపోయారు.



నిమిషంలో ఒక అమ్మాయి 19 సార్లు కళ్ల ఆర్పితే, అబ్బాయిలు 11 సార్లు మాత్రమే రెప్పవేస్తారట. అంతేకాదు, అమ్మాయిల కంటిపాప పెద్దగానూ ఉంటుందట.

# ఆఫీసులో ఒత్తిడి తగ్గుతుందిలా..

ఆఫీసులో ఒత్తిడి తగ్గుతుందిలా.. మారిన జీవనశైలితో ప్రతి ఒక్కరిపైనా పని ఒత్తిడి ఎక్కువ ఉంటోంది. అయితే, మగవారితో పోల్చి చూసినప్పుడు ఆడవాళ్లు ఎక్కువగా దీని బారిన పడుతుంటారు. ఈ విషయం తాజాగా యువర్ దోస్త్ అనే సంస్థ ఎమోషనల్ వెల్‌నెస్ స్టేట్ ఆఫ్ ఎంప్లాయిస్ పేరుతో 5000 మంది భారతీయ నిపుణులపై చేసిన సర్వేలో వెల్లడైంది. ఇదే కాదు మరెన్నో అధ్యయనాలూ ఈ విషయాన్నే చెబుతున్నాయి.

కుటుంబ బాధ్యతలు, ఆఫీసు పనులు భారం మధ్య సమన్వయం చేసుకోవడంలో ఇబ్బందులు, ఇతరత్రా కారణాలు వంటివెన్నో ఒత్తిడికి కారణాలు. అయితే, ఈ పరిస్థితి నుంచి త్వరితగతిన బయటపడాలంటే.. విధులు నిర్వర్తించే వాతావరణం ఆహ్లాదంగా, సౌకర్యంగా ఉండాలి. ఒకవేళ అలా లేదంటే.. అందుకు తగ్గట్లు మార్చుకోండి. మొదట మార్చాలింది కుర్చీనే. ఎందుకంటారా? వంగిపోయినట్లుగా కూర్చుంటే కాలక్రమంలో మీ భంగిమ మారుతుంది. వెన్నుపై ఒత్తిడి పెరిగి సయాటికా, స్పాండిలైటిస్ వంటి సమస్యల బారి పడే ప్రమాదం ఉంది. అందుకే, అది మీ వీపు భాగానికి ఆసరా ఇవ్వడంతో పాటు పాదాలు నేలను తాకాలని గుర్తుంచుకోండి. మీ డెస్క్‌ఆప్‌ని క్లీన్‌చేయండి. ప్రతి ఫైల్‌నీ ఆర్గనైజ్ చేసుకోండి. ఇవన్నీ చిననన విషయాల్లానే అనిపిస్తాయి కానీ ఎక్కువ ప్రభావం చూపిస్తాయి.

- కొందరు మహిళలు.. తమ శరీరానికి కావలసిన పోషకాలు అందుతున్నాయో లేదో సరిచూసుకోరు. ఇంకొందరు ఏది పడితే అది తినేస్తారు. ఇవన్నీ మీలో శక్తి స్థాయుల్ని తగ్గించేవే. ఈ తీరు ఒత్తిడితో పాటు మరికొన్ని అనారోగ్యాల బారినా పడేలా చేస్తుంది. అలాకాకుండా బ్యాగులో చిన్న చిననన బాక్సుల్లో నట్స్‌చ, సీడ్స్ వంటివి పెట్టుకుంటే సరి. ఇవి మీలో ఎనర్జీ తగ్గనీయవు. స్ట్రైస్ బారిన పడనివ్వవు.
- ఎంత పని ఒత్తిడిలో ఉన్నా.. షార్ట్ బ్రేక్ తీసుకోండి. లేదంటే కండరాలు పట్టేస్తాయి. గంటకోసారైనా అటూ ఇటూ నాలుగడుగులు వేస్తే సరి. అయితే. అలాగని పదే పదే కాఫీ, టీలు తాగేయొద్దు. బదులుగా ఓ కప్పు వేణ్ణీళ్లు లేదంటే నరగీన్‌టీ ఎంచుకోండి.

వీటితో పాటు పనికి సరైన ప్రణాళిక వేసుని, వాటిని సకాలంలో పూర్తి చేసుకోవాలి. దీంతో పాటు శారీరక దృఢత్వాన్నీ, మానసిక బలాన్నీ పెంచుకోవడానికి యోగా, ధ్యానం వంటివి చేయాలి.

# ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తూ..

జీవితంలో ఎన్నో చేయాలనుకుంటాం.. అయితే అందరికీ అన్నీ సాధ్యం కాకపోవచ్చు. కానీ శృతీ హెగ్డే అలా కాదు.. పట్టు వదలని విక్రమార్కుడి మాదిరిగా తనకు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తోంది. డాక్టర్‌గా, మోడల్‌గా, అందాల రాణిగా, నటిగా.. ఇలా తన అభిరుచుల్ని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటోంది. అదీ తనకెదురైన అనారోగ్యాన్ని జయించి మరీ! అయితే ఇటీవలే మరో ఘనత సాధించింది శృతి. అయిదడుగుల ఆరంగుళాలు లేదా అంతకన్నా తక్కువ ఎత్తుండే అమ్మాయిల కోసం ప్రత్యేకంగా నిర్వహించే 'మిస్ యూనివర్సల్ పెటైట్' కిరీటం అందుకొని.. ఈ అందాల పోటీ గెలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. మనం పడిన కష్టం ఎప్పటికీ వృథా కాదు అంటోన్న ఈ అందాల రాణి కథ మీరూ చదివేయండి.

**స్కిన్ డాక్టర్...** కర్ణాటకలోని హుబ్లీలో పుట్టి పెరిగింది శృతి. ఒక రంగంలో స్థిరపడ్డాం అని అక్కడితో ఆగిపోకుండా విభిన్న అంశాల్లో రాణించాలని చిన్న వయసు నుంచే అనుకునేదామె. ఈ క్రమంలోనే డాక్టర్ కావాలని కలలు కంది డెర్మటాలజీలో డిగ్రీ పూర్తిచేసిన ఆమె ప్రస్తుతం ఇదే విభాగంలో ఎండి చేస్తోంది. మరోవైపు స్థానిక ఆస్పత్రిలో చర్మ వైద్య నిపుణురాలిగానూ పనిచేస్తోంది. వైద్య వృత్తి సవాలుతో కూడుకున్నది. నిర్ణీత పనివేళలతో సంబంధం లేకుండా కొన్నిసార్లు ఎక్కువ గంటలు పనిచేయాల్సి రావచ్చు. నేనైతే ఒక్కోసారి 36 గంటలపాటు ఆస్పత్రిలోనే గడపాల్సొస్తుంది. చిన్నప్పట్నుంచి ఇలాంటి సవాళ్లతో కూడిన వృత్తిలోనే స్థిరపడాలనుకున్నా.. అందుకే ఈ వృత్తిలో నాకు సంతోషం, సంతృప్తి దొరుకుతున్నాయి. అంటోంది శృతి. 2018 నుంచి చర్మ వ్యాధి నిపుణురాలిగా కొనసాగుతోన్న ఆమె.. మరోవైపు తన అభిరుచులు, ప్రవృత్తుల పైనా దృష్టి సారిస్తోంది.

**గర్భాశయ సమస్యతో.....** శృతి ఒకెట్ లిస్ట్‌లో అందాల పోటీల్లో పాల్గొనడం కూడా ఒకటి. ఈ క్రమంలోనే ముందుగా మోడలింగ్‌లోకి ప్రవేశించిన ఆమె.. 2018లో 'మిస్ ధార్వాడ్ పోటీల్లో పాల్గొని విజయం సాధించింది. తొలి కంటెస్ట్‌లోనే అందాల కిరీటం అందుకోవడంతో ఆత్మవిశ్వాసం రెట్టింపైందంటోన్న శృతి.. ఈ జర్నీలో పలు జీవిత పాఠాలూ నేర్చుకున్నానంటోంది. మధ్య తరగతికి చెందిన కుటుంబాల నుంచి వచ్చిన చాలామంది అమ్మాయిలకు అందాల కిరీటం గెలవడమనేది ఓ కల. ఈ పోటీల్లో పాల్గొనడం వల్ల నన్ను నేను అత్యుత్తమంగా మలచుకోగలిగా ఎలాంటి పరిస్థితిలైనా ఎదుర్కోగలగే తత్వం నాకు అలవడింది. పలు జీవిత పాఠాలూ నేర్చుకోగలగా. నిండైన ఆత్మవిశ్వాసంతో తదుపరి పోటీలకు సిద్ధమవ్వాలనుకున్నా. కానీ ఇదే సమయంలో నా గర్భాశయంలో కణతులున్నాయన్న విషయం బయటపడింది. ఆపై దీనికి సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నా. దీన్నుంచి పూర్తిగా కోలుకోవడానికి నాకు రెండేళ్లు పట్టింది. ఈ గ్యాప్‌తో నా అందాల పోటీల కెరీర్ ముగిసిపోయిందనుకున్నా కానీ ఈ సమయంలో మా



అమ్మే నాకు అండగా నిలిచింది. నన్ను ప్రోత్సహించింది. అందాల పోటీల కోసం నన్ను నేను మరింత మెరుగు పరుచుకోవడానికి నడక, భాష, ఫ్యాషన్ వంటి విషయాల్లో శిక్షణ తీసుకున్నా. ఇలా పూర్తి సన్నదమయ్యాకే గతేడాది మిస్ ఆసియా ఇంటర్నేషనల్ ఇండియా 2023 పోటీల్లో పాల్గొని రెండో రన్నరప్‌గా నిలిచా.. అంటూ జీవితంలో తానెదుర్కొన్న ఒడిదొడుకుల్ని గుర్తు వచ్చింది.



**తొలి విజయం ...** శాస్త్రీయ నృత్యంలోనూ ప్రవేశమున్న శృతి.. ఆయా సందర్భాల్లో పలు నృత్య ప్రదర్శనలూ ఇస్తుంటుంది. అంతేకాదు.. అందాల పోటీలతో గుర్తింపు సాధించుకున్న ఆమెకు నటిగానూ పలు సీరియళ్ళ, సినిమాల్లో అవకాశాలొస్తున్నాయి. ఇప్పటికే శరనార శక్తి అనే కన్నడ చిత్రంలో గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ క్వీన్.. ప్రస్తుతం జనుమదాత అనే మరో చిత్రంలో నటిస్తోంది. 2009 నుంచి నిర్వహిస్తోన్న ఈ పోటీల్లో భారతీయ మహిళలు పాల్గొన్నా ఇప్పటివరకు కిరీటం గెలవలేదు. అలాంటిది ఈసారి శృతి ఈ అందాల కిరీటం గెలుచుకొచ్చింది. తద్వారా ఈ పోటీల్లో విజయం సాధించిన తొలి భారతీయురాలిగా కీర్తి గడించింది. అనారోగ్యం నుంచి కోలుకున్నాక మళ్లీ అందాలపోటీల్లో రాణించలేనేమో అనుకున్నా. కానీ అమ్మ ప్రోత్సాహంతో తిరిగి కిరీటాల వేట మొదలుపెట్టా. మోడలింగ్, నటనలోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నా. మనం పడిన కష్టం ఎప్పటికీ వృథాకాదు. నా ప్రయాణంలో నేను తెలుసుకున్న పాఠమిది!ఏకకాలంలో ఇన్ని అంశాల్లో ఎలా రాణించగలుగుతున్నారా! అని చాలామంది నన్ను అడుగుతుంటారు. నచ్చితే ఏదీ కష్టమనిపించదు కదా! ప్రణాళిక ప్రకారమే అన్నింటినీ బ్యాలన్స్ చేసుకోగలుగుతున్నా.. అంటోంది అందాల రాణి.





# అందమైన ఎనామిల్ గాజులు

బంగారం మెరుపులూ, రాళ్ల ధగధగలూ.. నవరత్నాల నగిషీలు.. అద్దిన నగలు బీరువాలో ఎన్నున్నా కొత్త ఫ్యాషన్లకోసం ఎదురుచూడటం ఆడవారికి అలవాటే! ఎందుకంటే కాలంతో పాటు వచ్చే ట్రెండ్‌లనూ అందిపుచ్చుకుంటేనేందం మరి. అలా ఇప్పుడు కొత్తగా ఏమొచ్చాయనే కదా మీ సందేహం అదేనండీ ఎనామిల్ కోటెడ్ జ్యూయెలరీ. దానిదే హవా ఇప్పుడు, తొంభయ్యో దశకంలో ఆకుపచ్చ, నీలం, ఎరుపు.. వంటి ఎనామిల్ రంగుల్ని పసిడి వన్నెలతో మెరిసిపోయే నగలపై చుక్కల్లా అద్దేవారు. ఆపెయింటే ఇప్పుడు ఆధునిక రూపంతో అలరిస్తోంది. గాజులు, ఉంగరాలపై డిజైన్లలా అల్లుకుపోతోంది. పౌడర్ రూపంలో దొరికే ఎనామిల్‌ని, ఫైన్‌ఆయిల్ మిశ్రమంతో కలిపి దాన్ని ఆయా లోహపు ఆభరణాలమీద వేసికాలుస్తారు. అప్పుడిది కాంతిమంతంగా కనిపిస్తుంది. నిజానికి ఈ పెయింట్ ఈనాటిది కాదండోయ్.. 13వ శతాబ్దం నుంచే ఉనికిలో ఉందట. ఇది ఫైన్ ఆర్ట్ జ్యూయలరీ, సాధారణ నగల మద్య అంతరాన్ని తగ్గిస్తుందని తయారీదారులు భావిస్తారు. వినియోగారులేమో సింపుల్‌గా, స్టైలిష్‌గా ఉండటంతో వీటిపై మనసుపారేసుకుంటున్నారు.











# సహజమైన మేకప్ చిటికెలో..

ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా ముఖానికి తక్కువగా అయినా మేకప్ ఉండాలనుకుంటున్నారు. అదీ సహజంగా కనిపించాలని భావిస్తున్నారు. ఇలాంటి వారికోసమే ఈ చిట్కాలు. మేకప్ వేయడానికి ముందఉ చర్మాన్ని దానికి అనువుగా మార్చుకోవాలి. చర్మం నిర్జీవంగా ఉంటే ఎబ్బెట్టుగా ఉంటుంది. తేమను అందించాలి. ఇందుకోసం రెండు ఐసు ముక్కల్ని తీసుకుని చర్మంపై రుద్దాలి. ఐదు నిమిషాలు ఇలా చేసి.. ఆపై ముఖానికి మాయిశ్చరైజర్ రాయాలి. ఇలా చేయడం వల్ల చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది.

- ముఖంపై ప్యాచ్‌లూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కన్సీలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్న వాటిని ఎంచుకోండి. కన్సీలర్, ప్రైమర్‌లని వేసేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల చర్మంపై సరిగ్గా పరుచుకుంటాయి.
- గ్లాసీ మేకప్, నేచురల్ లుక్‌ని కోరుకునేవారు ఫౌండేషన్, కన్సీలర్, ప్రైమర్ వంటి రెండు మూడు రకాలన్నీ కలిపి ఒక్కటిగా ఉన్న మేకప్ ఉత్పత్తులు దొరుకుతున్నాయి. వాటిల్లో నాణ్యమైన రకాన్ని ఎంచుకోండి.
- నీటి ఆధారిగ మస్కారా, కాజల్ వంటివి ముఖాన్ని ఎక్కువ సేపు తాజాగా ఉంచుతాయి. ఐషాడో వేయకపోయినా కళ్లకు నాటుక మాత్రం తప్పనిసరిగా పెట్టడం మరిచిపోవద్దు. పెదాలకు కలర్‌ఫుల్ మాయిశ్చరైజర్ కలిసి ఉననన లిప్‌గ్లాస్‌ని ఎంచుకోండి పెదాలు పాడవ్వవు. అందంగానూ కనిపిస్తాయి.



# రసం పొడి

మనలో చాలా మందికి పప్పుచారు అంటే ఎంత ఇష్టమో రసం కూడా అంతే ఇష్టం. ముఖ్యంగా తమిళుల రసం మరీ మరీ బాగుంటుంది. అయితే రసం పౌడర్ బయట కొనుకోనకవాల్సిన అవసరం లేకుండా ఇట్లోనే సులువుగా చేసుకోవచ్చు. ఏమేం కావాలంటే కందిపప్పు, శనగపప్పు, జీలకర్ర మిరియాలు పావు కప్పు చొప్పున, ధనియాలు అర కప్పు, ఏడెనిమిది ఎండు మిరపకాయలు, ఇగువ, పసుపు చెంచా చొప్పున తీసుకుంటే పావు కిలో రసం పొడి తయారవుతుంది.




**ఎలా చేయాలంటే:** ముందుగా శనగ, కందిప్పులపు వేయించి తీయాలి. అదే కడాయిలో ధనియాలు వేయించాలి. అవి తీసి జీలకర్ర, తర్వాత మిరియాలు వేయించాలి. ఆ తర్వాత మిరపకాయలు, కరివేపాకు కలిపి వేయించాలి. ఇలా ఒకదాని తర్వాత ఒకటిగా వేయించాలి. చల్లారాక మిక్సీ జార్‌లో వేయాలి. వాటికి ఇంగువ, పసుపు జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే రసం పొడి తయారైపోతుంది. దీన్ని తడి లేని, గాలి చొరబడని సీసాలో నిలువ చేసుకుంటే క్షణాల్లో ఘుమఘుమలాడే రసం ఏసుకోవచ్చు. రసం నోఇకి హితవుగానూ ఉంటుంది. తిన్నది తేలిగ్గా జీర్ణమతుంది కూడా.

# సాయి లీల విచిత్రం

ఆధ్యాత్మికం

సాయిబాబా మహా సమాధి చెందక పూర్వం ఆయన జీవిత చరిత్రకారులు కొద్ది మందే. అలాగే చిత్రకారులు కూడా చాలా కొద్దిమందే. అందుకనే ఆ చరిత్రకారులకు చక్కటి పేరు వచ్చింది. 1914 ఏప్రిల్ బొంబాయి నుండి ఎ ఎం.రామకృష్ణరావు అనే చిత్రకారుడు వచ్చి సాయిబాబాను దర్శించాడు. సాయినాథుని తేజస్సు ఆ చిత్రకారుని పులకింప చేసింది. చిత్రకారుడు పులకరిస్తే, ఆ పరవశం ఆయన అప్పుడు చిత్రించిన చిత్రంలో నిరంతరం కానవస్తుంది. రామకృష్ణారావు 2 1/2, 2 1/2 చిత్రాన్ని చిత్రించాడు. దానిని కాక సాహెబ్ దీక్షిత్, కాకా మహాజని మొదలైన వారెందరో చూచి ఆనందించారు.ఆ చిత్రం జూన్ 7, 1914న పూర్తయింది. ఇక ఆ చిత్రాన్ని సాయిబాబాకు చూపి ఆమోద ముద్రపొందాలి. గతంలో ఎవరో చిత్రకారుడు శ్యామా వద్దకు వచ్చి సాయిబాబా చిత్రాన్ని గీస్తాను, సాయిబాబా అనుమతి ఇప్పించండి అని కోరాడు. సాయిబాబా వద్దకు వెళ్లి అనుమతి అడిగాడు శ్యామా. నా చిత్రం దేనికి? నీ చిత్రమే గీయించుకో? అని సాయి అన్నారు. ఇక రామకృష్ణారావు గీసిన చిత్రం గతి ఎలా ఉంటుందో అని ఆ చిత్రాన్ని చూసిన భక్తులు తల్లడిల్లారు. ఏదైతే అది కానీ అని ఆ చిత్రాన్ని తెచ్చి ద్వారకామాయిలో ఉంచి, తెల్లని వస్త్రాన్ని కప్పారు. మునుపటిలాగే శ్యామా సాయి వదనదకు పోయి 'ఈ చిత్రకారుడు మీ చిత్రాన్ని గీసాడు. మీరు చూస్తారా' అని ప్రశ్నించాడు. ప్రశ్న పూర్తి కాకుండానే సాయి బాబా ఏది ఆ చిత్రం? నా ముందుకు తే? నా చిత్రాన్ని ఎందుకు గీసారు? పట్టుకురా అన్నాడు. సాయికి కోపం వచ్చిందని అందరూ గ్రహించారు. చిత్రాన్ని సాయినాథుని ముందుకు తెచ్చారు కండ్లను గుండ్రంగా తిప్పుతూ సాయి, సటకాతో ఆ చిత్రం వైపు గిరుక్కున తిరిగాడు. సటకాతో పొడిచేవాడే..కానీ, ఆగి పోయాడు సాయి. వెంటనే శ్యామా దేవా ఈ చిత్రాన్ని ఏం చేయమంటారు అని ప్రశ్నించాడు. అప్పుడు బాబా అక్కడే ఉన్న చోటు భయ్యాతో ఈ చిత్రాన్ని తీసుకువెళ్ళు. నీవు పట్టనదంతా బంగారు అవుతుంది. అన్నారు సాయి. ఆ చిత్రాన్ని హార్దాకు తీసుకు పోయాడు చోటు భయ్యా. ఇది ఆనందమే రామ కృష్ణారావుకు. సాయి లీల విచిత్రం - సాయి చేష్ట విచిత్రం. విచిత్రం ఏమిటంటే సాయి చిత్ర దర్శనం ఆనందదాయకం.



- యం.పి.సాయినాథ్

# హఠాత్తుగా మత్తుమానినా ప్రమాదమే !


వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** నేను ఒక పేరున్న ఆసుపత్రిలో ఏడాది క్రితం నర్సుగా చేరాను. మాదక ద్రవ్యాల వాడకం మనిషిని నిర్వీర్యం చేస్తుందని తెలుసు అలాగే హఠాత్తుగా మానేసినా సమస్యలు వస్తాయని చదువుకున్నాను. అయితే తీవ్రమైన వ్యసన పరులు హఠాత్తుగా మానేస్తే ప్రాణాంతకంగా పరిణమిస్తుందని ప్రత్యక్షంగా తెలిసింది. ఇటీవల ఒక అబ్బాయి డ్రగ్ (గంజాయి) దొరక్క తీవ్రమైన అనారోగ్యానికి గురై మరణించాడు. నెల రోజులో మా ఆసుపత్రిలో ఆరుగురు ఆడ్మిట్ అయ్యారు. అందులో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో పొరుగు రాష్ట్రంలో ఉన్న ప్రముఖ ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఇద్దరు అమ్మాయిలు ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించింది. తరువాత కొందరి ద్వారా సమాచారం సేకరిస్తే అబ్బాయిలలాగే కొందరు అమ్మాయిలు కూడా వ్యసానలకు బానిసలు అవుతున్నారని తెలిసింది. పెద్ద పెద్ద నగరాలతో పాటు మండల కేంద్రాలలో కూడ యువత వ్యసనాల బారిన పడుతున్నారని తెలిసింది. దీనిపై ప్రతికలలో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే మత్తు బానిసలకు చికిత్స చేసి బాగు చేయడం, మత్తుకు దూరమైతే వచ్చే సమస్యలకు చికిత్సా పద్ధతులపై సమాజంలో సరైన అవగాహన లేదనిపిస్తోంది. మత్తు బానిసల్లో తీవ్రమైన శారీరక మానసిక రుగ్మతలు తలెత్తుతాయి అలాగే హఠాత్తుగా మానేసినా పలు సమస్యలు తలెత్తుతాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి అయిన ఈ తరుణంలో ఉన్న మతిని పోగొట్టుకుంటున్న యువతను దారిలో పెట్టడానికి ఏమి చేయాలి. వ్యసనాలు మాన్పించడంలో తల్లితండ్రులు, విద్యా సంస్థలు ప్రభుత్వం ఎలా వ్యవహరించాలి అన్న విషయాలపై కొంత అవగాహన కల్పించగలరు.

- ఒక సోదరి, తిరుపతి.



**జబాబు :** అమ్మా మీకున్న సామాజిక స్పృహకు కృతజ్ఞతలు ఆధునిక యువతలో కొద్ది మంది మత్తుకు బానిసలు అవుతున్న మాట వాస్తవమే. వ్యసనాలు అన్నవి పూర్వం నుంచి ఉన్నాయి. అయితే ఇప్పుడు పెరిగాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మత్తుకు బానిస ఆవడాన్ని కూడ ఒక మానసిక రుగ్మతగానే చూడాలి. వ్యసన పరులలో కొన్ని బలహీనతలు ఉంటాయి. మానసిక శారీరక, సామాజిక సమతుల్యత ఉన్నవారు ఎవరూ మత్తుకు బానిసలుకారు వ్యసనాల వల్ల మనిషి నిర్జీవం కాక తప్పదు. అయితే హఠాత్తుగా మత్తు పదార్థాలు మానేసినా, బలవంతంగా మాన్పించినా ప్రమాదకర పరిణామాలు తప్పవు. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో వ్యసనాలకు స్వస్తి చెప్పాలి. లేదంటే ప్రధానంగా నాడీ సంబంధమైన రుగ్మతలు తలెత్తుతాయి. ఒత్తిడి వైద్యుల పర్యవేక్షణలో వ్యసనాలకు స్వస్తి చెప్పాలి. ఒత్తిడి, ఆందోళన, అసహనం, డిప్రెషన్, కోపం, ఆవేశం లాంటి మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. కొందరిలో మతిస్థిమితం తప్పే అవకాశం ఉంది. అలాగే శరీర ఉష్ణోగ్రత పెరగడం, వాంతులు, విరేచనాలు, వికారం గుండెదడ లాంటి శారీర సమస్యలు తలెత్తుతాయి. అతి కొద్ది మందిలో గుండెపోటుకూడ రావచ్చు. ఏకాగ్రత కోల్పోవడం, మతిమరుపు, నిద్రసమస్యలు సహజంగా ఉంటాయి. కాబట్టి తీవ్రమైన వ్యసనపరులు డి-అడిక్షన్ కేంద్రాలలో చికిత్స పొందుతూ మత్తు పదార్థాల సేవనం మానేయాలి. వాడే పదార్థం, కాల వ్యవధి, పదార్థం మోతాదు, కుటుంబ చరిత్ర శారీరక స్థితిని బట్టి వైద్యులు చికిత్స అందిస్తారు. కాగా తల్లిదండ్రులు యువత మీద ఒక కన్నేసి ఉంచాలి. వారి ప్రవర్తనలో మార్పు కనిపించగానే సరిదిద్దాలి. అవసరం అయితే కౌన్సెలింగ్ చేయించాలి. విద్యాసంస్థలు, ప్రభుత్వం అవగాహన కల్పించాలి. సామాజిక సంస్థలుకూడ ముందుకు రావాలి. ప్రభుత్వం, పోలీసులు మత్తు పదార్థాలు దొరక్కుండా తగిన చర్యలు తీసుకోవాలి. యువత మంచి లక్ష్యాలను ఎంచుకుని వ్యసనాలకు దూరంగా ఉండాలి.

## మూడో ర్యాంక్‌కు స్మృతి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానాన్ని మెరుగు పరచుకుంది. గతంలో ఉన్న దాని కంటే మరో స్థానంపైకి ఎగబాకింది. తాజా ర్యాంకింగ్స్‌లో స్మృతి 738 రేటింగ్ పాయింట్లతో మూడో ర్యాంక్‌కు చేరుకుంది. ఇక మహిళల



టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 648 రేటింగ్ పాయింట్లతో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. అలాగే దీప్తి శర్మ 20వ ర్యాంక్‌లో, జెమీమా 33వ ర్యాంక్‌లో ఉన్నారు. కాగా ఇంగ్లాండ్‌కు చెందిన నటాలీ సివెర్ బ్రంట్ 783 పాయింట్లతో తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది.




## మహిళల టి 20 వరల్డ్ కప్‌లో

# బిగ్ ఛేంజ్

### యుఎఇకి మారిన టోర్నమెంట్

### బంగ్లాకు షాకిచ్చిన క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింస చివరకు క్రికెట్‌ను కూడా ప్రభావితం చేసింది. ఇప్పుడు కీలక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఈవెంట్‌ను సైతం ఈ దేశం నుండి తప్పించారు. మహిళల టీ 20 ప్రంచకప్ అక్టోబరు 3 నుండి బాంగ్లాదేశ్‌లో జరగాల్సి ఉండగా, ఇప్పుడది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఎఈ)లో నిర్వహించనున్నారు. మహిళల టీ 20 వరల్డ్ కప్ అక్టోబరు 3 నుండి అదే నెల 20వ తేదీ వరకూ జరగనుంది. భారత్, ఆతిధ్య బంగ్లాదేశ్‌తో సహా మొత్తం 10 జట్లు ఇందులో పాల్గొంటాయి. కాగా ముందుగా ఈ ప్రపంచ టోర్నమెంట్ బంగ్దాదేశ్‌లో జరగాల్సి ఉండగా, దానికి సంబంధించిన సన్నాహాలు దాదాపు పూర్తయ్యాయి. ఆ తర్వాత అకస్మాత్తుగా జూలై నెలలో రిజర్వేషన్లకు సంబంధించి హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బంగ్లాదేవ్‌లో విద్యార్థి ఉద్యమం ప్రారంభమైంది. అది క్రమంగా హింసాత్మక ప్రదర్శనలుగా మారింది. ఆపై బంగ్లాదేవ్ సైన్యం డిమాండ్‌తో ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం వదలి పారిపోయారు. అప్పటి నుండి బంగ్లాదేశ్ అంతటా హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో ఇంకా బంగ్లాదేశ్‌లో అల్లర్లు కొనసాగుతుండటంతో అప్పటి నుండి అక్కడ జరగాల్సిన టోర్నమెంట్‌పై సంక్షోభ మేఘాలు కమ్ముకున్నాయి. ప్లేయర్ల శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ క్రికెట్ మండలి మహిళల టీ 20 ప్రపంచ కప్ టోర్నీ వేదికను అక్కడ నుండి తరలించే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా ఈ వరల్డ్ కప్ టోర్నీని భారత్‌తో పాటు, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్, శ్రీలంకలో నిర్వహించే అవకాశాలను అన్వేషించింది. జింబాబ్వే కూడా ఈ టోర్నీని తమ దేశంలో నిర్వహించాలని కోరింది. కానీ ఇండియాలో నిర్వహించేందుకు క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుతో (బిసిసిఐ)తో సంప్రదించింది. అయితే అందుకు బిసిసిఐ అంగీకరించ లేదు. వర్షాకాలంతో పాటు, దేశంలో మరిన్ని టోర్నీలు నిర్వహించనునన నేపథ్యంలో మహిళల టీ 20 వర్డ్ కప్‌ను కూడా నిర్వహించడం సాధ్యం కాదని తిరస్కరించింది. దీంతో దీనికి సంబంధించి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వర్చువల్ బోర్డు సమావేశంలో చర్చించారు. దీనిపై బోర్డు సభ్యులందరూ ప్రస్తుత పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌లో ప్రపంచ కప్ నిర్వహించడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. టోర్నమెంట్ హోస్ట్ అయిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా వేదికను మార్చడానికి అంగీకరించింది. దీంతో ఈ మహిళల ప్రపంచ కప్ టోర్నీని యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో నిర్వహించాలని బోర్డు తీర్మానించింది. వేదిక మారినప్పటికీ బాంగ్లాదేశ్ బోర్డు అధికారిక ఆతిథ్య దేశంగా కొనసాగుతుందని స్పష్టమైంది.




## మరో మహా సంగ్రామం

### పారాలింపిక్‌కు కౌంట్‌డౌన్.. భారత్ నుండి 84 మంది అథ్లెట్లు

### 28 నుండి సెప్టెంబరు 8 వరకూ క్రీడలు

**ఢిల్లీ:** పారిస్ విశ్వక్రీడలు ముగిసిన కొద్ది రోజుల్లోనే అదే చోట మరో మహా సంగ్రామం మొదలు కానుంది. ఒలింపిక్స్ జరిగిన చోటునే పారాలింపిక్-2024 క్రీడలు జరగనున్నాయి. దీంతో పారిస్ తొలిసారి సమ్మర్ పారాలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న పారాలింపిక్ క్రీడలకు ఇప్పటికే కౌండౌన్ మొదలైంది. ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభమైన ఈ పారాలింపిక్ పోటీలు సెప్టెంబరు 8వ తేదీన జరిగే క్లోజింగ్ సెర్మనీతో ముగియనున్నాయి. కాగా 2021 టోక్యో పారాలింపిక్స్‌లా కాకుండా ఈ సారి పోటీలను వీక్షించేందుకు ప్రేక్షకులను అనుమతిస్తారు. కరోనా కారణంగా గత పారాలింపిక్స్ జనాలు లేకుండానే సాగాయి. ఈ సారి పారాలింపిక్స్ మొత్తం 22 క్రీడా విభాగల్లో పోటీలు జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 4,400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. భారత్ నుండి ఈ సారి 84 మంది అథ్లెట్లు ఈ పారాలింపిక్స్‌లో భాగస్వాములు కానున్నారు. క్రితం టోక్యోలో జరిగిన పారాలింపిక్స్‌లో భారత్ తరపున 54 మంది మాత్రమే విశ్వక్రీడలకు పంపించింది. ఆ ఎడిషన్‌లో భారత్ 19 పతకాలు సాధించింది. వీటిలో 5 స్వర్ణం, 8 రజతం, 6 కాంస్య పతకాలు సాధించి ఆల్ టైమ్ హై రికార్డు నమోదు చేసింది. ఈ సారి జరిగే పారాలింపిక్స్‌లో గత ఎడిషన్ కంటే ఎక్కువగా కనీసం 25 పతకాలు సాధించాలనే లక్ష్యంతో క్రీడల బరిలోకి భారత్ అథ్లెట్లు దిగుతున్నారు.



### జపాన్ ఓపెన్ టోర్నీ సింగిల్స్‌లో..

## ముగిసిన భారత్ మహిళల తొలి పోరు

### అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ నిరాశే

**ఢిల్లీ:** భవిష్యత్ ఆశా కిరణాలుగా భావిస్తున్న ముగ్గురు భారత్ యువ క్రీడాకారిణులకు జపాన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీ నిరాశను మిగిల్చింది. జపాన్‌లోని యెకోహామా వేదికగా ప్రారంభమైన ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ విభాగంలో బరిలోకి దిగిన ముగ్గురు భారత్ షట్లర్లు మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్, అషిమత చాలిహా తొలి రౌండ్‌ను కూడా దాటలేకపోయారు. అషిమత 16-21, 12-21తో టాప్ సీడ్ చైనీస్ తైపీకి చెందిన తైజుయింగ్‌చేతిలోను, మళవిక 21-23, 19-21తో ఉక్రెయిన్‌కు చెందిన పోలీనా బురోవా చేతిలోను, ఆకర్షి 13-21, 12-21తో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గాయున్ చేతిలో ఓటమి చవి చూశారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్యా వరియత్ 10-21, 18-21తో ఇండోనేషియాకు చెందిన రెహాన్-లీసా కుసుమవతి జోడీ చేతిలో పరాజయం పాలైంది. కాగా పారిస్ ఒలింపిక్స్‌లో పోటీ పడ్డ భారత్ స్టార్స్ పివీ సింధు, లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో ఈ టోర్నీకి దూరంగా ఉన్నారు.




## రేసింగ్‌లోకి అక్కినేని నాగ చైతన్య టీమ్

### హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజి కొనుగోలు

**ఢిల్లీ:** తెలుగు సినీ హీరో అక్కినేని నాగ చైతన్య తనకు అత్యంత ప్రీతిపాత్రమైన రేసింగ్ రంగంలోకి అడుగు పెట్టారు. ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్‌ఎల్)లో పోటీపడే హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడంతో ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్‌ఎఫ్) ఆధ్వర్యంలో జరిగే ఫార్ములా-4లో భాగమయ్యాడు. ఈ సీజనుకు సంబంధించి ఈ నెల 24 నుండి ఇండియన్ రేసింగ్ లీగ్ ప్రారంభం కానుంది.

## క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో గుకేశ్ గేమ్ డ్రా





**ఢిల్లీ:** సింక్‌ఫీల్డ్ కప్ క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌ను భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ డ్రాతో ప్రారంభించాడు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన తొలి రౌండ్ గేమ్‌ను గుకేశ్ 28 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. డింగ్ లిరెన్, గుకేశ్ మధ్య ఈఏడాది నవంబరులో సింగపూర్ వేదికగా ప్రపంచ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరూ తలపడటం విశేషం. ఇక భారత్‌కు చెందిన మరో గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద కూడా తన తొలి గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్‌తో జరిగిన గేమ్‌ను ప్రజ్ఞానంద 36 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. మొత్తం 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్లు అమెరికాకు చెందిన ఫాబియానో కరువానా, ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా ఫిరూజా, అమెరికాకు చెందిన వెస్లీ సో, నెదర్లాండ్స్‌కు చెందిన అనిశ్ గిరి, చైనాకు చెందిన డింగ్ లిరెన్, రష్యాకు చెందిన నెపోమ్‌నిషి, ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి వాచెర్ లెగ్రాఫ్, నొదిర్‌బెక్ మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది.

## వాణిజ్యం

# ఆర్‌బిఐ గవర్నర్లలో శక్తికాంత దాస్ టాప్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎంపికైన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బిఐలో ఆయన నాయకత్వానికి ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్ర స్థానం దక్కింది. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్‌బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024 లో శక్తికాంత దాస్‌కు 'ఏప్లస్' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బిఐ వెల్లడించింది. ఏప్లస్ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంకు గవర్నర్లకు ఇవ్వగా, అందులో దాస్ అగ్ర స్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏప్లస్ రేటింగ్ పొందిన కేంద్రబ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.





## మేడిన్ ఇండియా టూవీలర్ల జోరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** దేశీయంగా తయారైన ద్విచక్ర వాహనాల ఎగుమతులు ఈయేడాది ఏప్రిల్-జులైలో 12.48 లక్షల యూనిట్లు నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇదేకాలంతో పోలిస్తే 14శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. దేశీయంగా అమ్మకాలు తగ్గుతున్న నేపథ్యంలో తయారీ కంపెనీలకు కాస్త ఊరట కలిగించే విషయం. అలాగే టూవీలర్ల తయారీ విషయంలో భారత్ అనుసరిస్తున్న నాణ్యత, భద్రత ప్రమాణాలకు ఈ గణాంకాలు నిదర్శనం. 2024 జులైతో ముగిసిన నాలుగు నెలల్లో మోటార్ సైకిళ్లు 13శాతం వృద్ధితో 10,40,226 యూనిట్లు వివిధ దేశాలకు సరఫరా అయ్యాయి. మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా ఏకంగా 83శాతానికి పెరిగింది. స్కూటర్ల ఎగుమతులు 21శాతం అధికమై 2,06,006 యూనిట్లుగా ఉంది. టూవీలర్స్ ఎగుమతుల్లో బజాజ్ ఆటో, టివిఎస్ మోటార్ కో, హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా, ఇండియా యమహా మోటార్, హీరో మోటో కార్ప్, సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా టాప్ లో కొనసాగుతున్నాయి. ద్విచక్ర వాహనాల ఎగు మతుల్లో బజాజ్ ఆటో అగ్రస్థానంలో నిలిచింది. ఈ కంపెనీ 5శాతం వృద్ధితో ఏప్రిల్-జులైలో 4,97,114 యూనిట్లు నమోదు చేసింది. ఇందులో 4,97,112 యూనిట్లు మోటార్ సైకిళ్లు ఉండడం విశేషం. టివిఎస్ మోటార్స్ అండ్ స్కూటర్స్ 76శాతం దూసుకెళ్లి 1,82,542 యూనిట్లు, ఇండియా యమహా మోటార్ 28శాతం అధికమై 79,082యూనిట్లు, హీరో మోటోకార్ప్ 33శాతం పెరిగి 73,731 యూనిట్లను విదేశాలకు సరఫరా చేశాయి. సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా 30శాతం క్షీణించి 64,103 యూనిట్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ 2శాతం వృద్ధితో 28,278 యూనిట్లు, పియాజియో వెహికిల్స్ 56శాతం దూసుకెళ్లి 9,673యూనిట్ల ఎగుమతులను సాధించాయి. బైక్స్‌లో బజాజ్ ఆటో, టివిఎస్‌మోటార్ కో, హోండా, స్కూటర్స్‌లో హోండా, టివిఎస్ మోటార్, ఇండియా యమహా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.



## ఓరియెంట్ టెక్ ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రముఖ ఐటి సొల్యూషన్స్ సంస్థ ఓరియెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ బుధవారం ప్రారంభమైంది. శుక్రవారం 23వ తేదీ వరకు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. షేరు ధరల శ్రేణిని రూ.195-206గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.215 కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఒలో ఓరియెంట్ టెక్ రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.95 కోట్లు విలువ చేసే 46 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల నుంచి రూ.79.95 కోట్లు మూలధన వ్యయాలు, రూ.10.35 కోట్లు ముంబైలో కార్యాలయాల ప్రాంగణ కొనుగోలు కోసం కేటాయించనున్నట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడుకోనున్నట్లు వెల్లడించింది. ఇన్వెస్టర్లు రూ.14,832తో కనీసం 72 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. యేళ్లుగా ఓరియెంట్ టెక్నాలజీస్ ఐటి ఇన్‌ఫ్రా, ఐటి ఆధారిత సర్వీసులు, క్లౌడ్, డేటా మేనేజ్‌మెంట్ సేవలకు చెందిన ప్రత్యేక విభాగాలకు వివిధ రకాల ఉత్పత్తులు, పరిష్కారాలను అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్‌లోని బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా, ఐటి, ఐటిఇఎస్, ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లోని కంపెనీలు ఓరియెంట్ టెక్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. కోల్ ఇండియా, మజ్‌గావ్ డాక్, జ్యోతిల్యాబ్స్, ఎసిబి, బ్లూచిప్, ట్రేడ్‌బుల్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. భారత్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థకు ముంబై, పుణె, అహ్మదాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల్లో విక్రయ, సేవా కేంద్రాలున్నాయి. సింగపూర్‌లోనూ ఒక శాఖఉంది. 2024 జూన్ 30 నాటికి ఓరియెంట్ టెక్ ఆర్డర్ బుక్ విలువ రూ.101.20 కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కార్యకలాపాల ఆదాయం రూ.602.89 కోట్లుగా నమోదైంది. పన్నుల తర్వాత లాభం వార్షిక ప్రాతిపదికన 38.30 కోట్ల రూపాయలకు నుంచి 41.45 కోట్ల రూపాయలకు పెరిగింది. ఎలారా కేపిటల్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. ఈ కంపెనీ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో నమోదు కానున్నాయి.




## కియా, టెస్లా కార్ల రీకాల్..

**ముంబై, ఆగస్టు 21:** కార్ల తయారీలో పలు లోపాల కారణంగా దక్షిణ కొరియాలో లక్షలకుపైగా కార్లను ప్రముఖ వాహన తయారీ కంపెనీలు కియా, టెస్లా, ఫోర్డ్ మోటార్, జిఎం కంపెనీలు లక్షకుపైగా కార్లను వెనక్కి తీసుకున్నాయి. విడిభాగాలు, సాఫ్ట్‌వేర్ లోపాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఏడు వేర్వేరు మోడళ్లకు సంబంధించి మొత్తం 1,03,543 యూనిట్లను కంపెనీలు వెనక్కి తీసుకున్నాయి. టెస్లా మోడల్ వై కారులో హుడ్ సాఫ్ట్‌వేర్‌లో లోపం, కియా ఫ్రైడ్ కాంపాక్ట్ కార్లలో హైడ్రాలిక్ ఎలక్ట్రిక్ కంట్రోల్ యూనిట్, ఫోర్డ్ లింకన్ ఎంకెఎక్స్ ఎస్‌యువిలో బ్రేక్ బూస్టర్‌లో లోపాలు, జిఎం కాడిల్లాక్ లిరిక్ ఆల్ ఎలక్ట్రిక్ సెడాన్‌లో ఎలక్ట్రానిక్ బ్రేక్ కంట్రోల్ మాడ్యూల్‌లో లోపాలను గుర్తించిన కంపెనీలు వాటిని వెనక్కి పిలిపించాయి. ఆయన వాహనాలను ఉపయోగిస్తున్న వాహనదారులు వెంటనే వెనక్కి తీసుకున్నాయి. ఎయిర్ బ్యాగ్ మాడ్యూల్‌లో తప్పిదాలు, రెండో వరుస సీట్లలో ఎర్రర్ వంటి లోపాలను కూడా వీటిలో గుర్తించారు. అయితే ఇవే లోపాలు ఇండియాలోనూ ఉన్నాయా? లేవా? అన్న దానిపై ఆయా కంపెనీలు స్పష్టత ఇవ్వలేదు.



## డెకాథ్లాన్ రూ.933 కోట్లు పెట్టుబడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఫ్రెంచ్‌కు చెందిన ప్రముఖ స్పోర్ట్స్ రిటైలర్ డెకాథ్లాన్ ఇండియాలో తన కార్యకలాపాలను మరింత విస్తరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు బుధవారం తెలిపింది. రాబోయే కాలంలో దేశంలో దాదాపు రూ.933 కోట్లు పెట్టుబడికి కట్టుబడి ఉన్నామని సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. కంపెనీ తన విస్తరణలో భాగంగా వచ్చే 5 సంవత్సరాలలో 190 స్టోర్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉండాలని యోచిస్తోందని డెకాథ్లాన్ ఇండియా సిఇఒ శంకర్ ఛటర్జీ తెలిపారు. అలాగే వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో తమ వ్యాపారం రెట్టింపు అవుతుందని ఆయన అంచనా వేశారు. దీంతో పాటు కంపెనీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి తన డిజిటల్ ఛానెల్‌ని మెరుగు పరచడానికి కొంత మొత్తాన్ని ఖర్చు చేస్తుంది. డెకాథ్లాన్ సంస్థ ద్వారా అమ్ముడవుతున్న వస్తువులలో 68 శాతం స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే. డెకాథ్లాన్ గ్లోబల్ ఉత్పత్తి శ్రేణిలో 8శాతం భారతదేశ తయారీ నుంచి వస్తున్నవే ఉన్నాయి. 2026 నాటికి డెకాథ్లాన్ ఇండియా దేశీయ తయారీని 85శాతానికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఛటర్జీ చెప్పారు. డెకాథ్లాన్ ప్రతి సంవత్సరం 10-15 కోట్ల స్టోర్‌లను జోడించాలని యోచిస్తోంది. విస్తరణలో భాగంగా ఆన్‌లైన్ అమ్మకాలను వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తుంది. డెకాథ్లాన్ గ్లోబల్ చీఫ్ రిటైల్, కంట్రీస్ ఆఫీసర్ స్టీవ్ డైక్స్ మాట్లాడుతూ, ఉత్పత్తుల అమ్మకాలలో భారత్ కంపెనీకి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇక్కడ అనేక అవకాశాలు ఉన్నాయి. మరింత మంది భారత్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఐదేళ్లలో డెకాథ్లాన్‌కు భారత్ దాని మొదటి ఐదు ప్రపంచ మార్కెట్లలో ఒకటిగా ఉంటుందని ఆయన అంచనా వేశారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు ఏవీ పెద్దగా లేకపోవడంతో సూచీలు స్వల్ప శ్రేణిలో కదలాడాయి. ఆఖర్లో కొన్ని ఎఫ్ఎంసిజి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కారణంగా సూచీలు వరుసగా ఐదోరోజూ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,667 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా 80,626.38-80,952.83 పాయింట్ల లాభనష్టాల మధ్య సూచీ కదలాడింది. చివరికి 102 పాయింట్ల లాభంతో 80,905 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 71 పాయింట్లు పెరిగి 24,770.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.80గా ఉంది. సెన్సెక్స్30 సూచీలో టైటాన్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,543 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.